మాలతీమాధవము

మహాకవి భవభూతి విరచిత సంస్కృతమునుండి

కైలాసవాసి

జనమంచి వేంకటరామయ్య

ఆంధ్రీకరించినది.

ప్రకాశకుడు

జనమంచి రామకృష్ణ

మద్రాసు.

Prescribed as a Text for the B. A. degree Examination of the Madras University 1948, Vide Ft. St. George Gazettee Supplement dated 3rd April 1945 Page 6.

తృతీయ ముద్రణము

1946

వెల

రు 2 8 0.

సర్వస్వామ్యములు
ప్రకాశకునివి

ఈ నాటకమందు వచ్చు పాత్రములు.

పురుషులు

మాధవుడు:—విదర్భరాజు మంత్రియైన దేవరాతుని పుత్త్రుఁడు. మాలతికిఁ బ్రియుఁడు - కథానాయకుఁడు.

మకరందుఁడు:—మాధవునికి బాలమిత్త్రుఁడును సహచరుఁడును; మదయంతికకుఁ బ్రియుఁడు.

కలహంసుఁడు:—మాధవుని సేవకుఁడు, మందారికకుఁ బ్రియుఁడు.

అఘోరఘంటుఁడు:—ఒక కాపాలికుఁడు.

స్త్రీలు

మాలతి:—పద్మావతీశ్వరుని మంత్రియైన భూరివసువు కూఁతురు. మాధవునకు వల్లభురాలు. కథానాయిక.

మదయంతిక:—మకరందునకుఁ బ్రియురాలు - పద్మావతీశ్వరుని వేడుక చెలికాఁడైన నందనుని చెలెలు.

లవంగిక:—మాలతికి దాదికూఁతురు.

కామందకి:—వృద్ధబౌద్ధయోగిని.

బుద్ధరక్షిత, **అవలోకిత**, **సౌదామిని** } కామందకియొక్క శిష్యురా

కపాలకుండల:—అఘోరఘంటుని శిష్యురాలు

మందారిక:—కలహంసుఁ డుంచుకొన్న విహారదాసి.

వీరుగాక పురుషుఁడు, ప్రతీహారి మొదలయినవారు.

***

పీఠిక.

మాలతీమాధవమను నీ ప్రకరణ మిప్పటి కించుమించుగాఁ బండ్రెండు వందల యేండ్లక్రిందటి సంస్కృతభాషలో భవభూతియను మహాకవిచే విరచింపఁబడినది. ఈ కవి జన్మభూమి దక్షిణాపథము (Deccan) నందలి పద్మపురము. ఇతఁడు కాశ్యపస గోత్రుఁడైన యుదుంబర బ్రాహ్మణుఁడు; శుక్ల యజుర్వేది; యితని తాత భట్టగోపాలుఁడు; తండ్రి నీలకంఠుఁడు; తల్లి జతుకర్ణి; జ్ఞాననిధ్యాచార్య యితని గురువు. ఇతనికిఁ గవితాపాండిత్యమునుబట్టి శ్రీకంఠుఁడని బిరుదనామమే కాక తర్కవ్యాకరణమీమాంసా శాస్త్రములయందలి పాండిత్యమునుబట్టి పదవాక్యప్రమాణజ్ఞుఁడని ప్రఖ్యాతియుఁ గలిగెను. ప్రస్తావనయందలి యేడవ పద్యమునుబట్టియు, సాధారణముగానే లోకవిఖ్యాతము లని పండితులచేఁ జదువఁబడు "హా నా దాక్షిణ్యానాం కతిపయపదానాం రచయితా &c., నాస్మాకం శిబికా నైవ కాపి కటకాద్యలంక్రియా సత్క్రియా &c. నానీయంతే మనసి మధుపాః సారబాలైః పుష్పైః &c." ఇత్యాది శ్లోకములనుబట్టియు నీ మహాకవి సోత్కర్షము కలవాఁడని స్ఫురించుచున్నది.

ఈ కవికి జన్మభూమియని పైఁ జెప్పఁబడిన పద్మపుర మిప్పుడు 'బెరారు' లేక 'బీదరు' అని వ్యవహరింపఁబడెడు విదర్భదేశములోనిదై యుండవలెను. అందుకు నిదర్శనముగా నీ కవి యిందలి నవమాంకములోను ఉత్తరరామ చరిత్ర మధ్యమాంకములోను జూపిన తత్పరిసరగిరిసరిదరణ్యాది విషయికమైన ప్రకృతివర్ణనాసామర్థ్య మనన్య సామాన్యముగా నున్నది. అట్టి సామర్థ్య మింతటి మహాకవులకైనను వస్తువులతోడి ప్రత్యక్షపరిచయము వలనఁ గలుగవలసినదే కాని కేవల కల్పనైక సాధ్యము కానేరదు.

ఇంతవఱకు కవియొక్క కులగోత్రాదులను దెలిసికొనుట కతఁడు రచియించిన నాటకములును వానిప్రస్తావనలును నాధారకము లయినవి. కాని యితనికాలమును నిర్ణయించుటకు సాధనాంతరము లపేక్షణీయములై యున్నవి. భోజరాజున కవ్యవహితముగా వెనుకఁ బరిపాలించిన ముంజరాజు కాలములో ననఁగా క్రీ. శ. పదునొకండవ శతాబ్దములోఁ దదాస్థాన కవియగు ధనికునిచే రచింపఁబడిన దశరూపకమను నాటక లక్షణ గ్రంథమందు మాలతీమాధవాదులలోని శ్లోకము లుదాహరింపఁబడుటచేఁ భవభూతి పదునొకండవ శతాబ్దమునకుఁ బూర్వుఁడని స్పష్టపడుచున్నది. ఇంక నే శతాబ్దమున కెంతపూర్వుఁడో యనునంశము విచారింపవలసియున్నది. అందున కాధారము లేకపోలేదు. భవభూతి, క్రీ, శ. ౭౫౦ సంవత్సరమునకు ముందో వెనుకనో పాంచాల (Kanouj) దేశమును బరిపాలించిన యశోవర్మయొక్క యాస్థానకవిగా నుండినట్లు కాశ్మీరదేశ చరిత్రమువల్లఁ దెలియుచున్నది. కాఁబట్టి యితఁడు క్రీ. శ. ఎనిమిదవ శతాబ్దమం దుండుటే సిద్ధాంతము. ఈ కవికాల మదియే యనుటకు ఈ నాటకమే కొంతవఱకు సాక్ష్య మిచ్చుచున్నది. ఇందు రాణివాసస్త్రీలు మహామ్మదీయుల ధూర్తవ్యాపారములవలని భయమునుగాని నిర్బంధమునుగాని యెఱుఁగని వారై తమ యిచ్చవచ్చినచోటుల స్వైరముగా విహరించు వాడుకగల వారుగాఁ జెప్పఁబడినారు. ఆకాలము మహమ్మదీయుల దండయాత్రలతోను హిందువుల పరాభవములతోను నిండిపోయిన 10_11 శతాబ్దముల కంటెఁ బూర్వకాలమే కాకపోయినయెడల భవభూతి యంతఃపుర కాంతలకింత స్వాతంత్ర్యము నే యిచ్చియుండఁడు. ఇందు సూచింపఁబడిన యాచార వ్యవహారాదులుకూడ విదేశీయ సంపర్కమును బొరయనివిగా నున్నవి. మఱియు బౌద్ధపరివ్రాజికలచేత నంతఃపురస్త్రీలకు సంగీతాదికళలు నేర్పించు వాడుకయు కాపాలిక మతములు శక్తికి నరబలులు సమర్పించు నాచారమును యోగాభ్యాస శివలింగపూజా ప్రాచుర్యమును ఇవియన్నియుఁ బూర్వోక్తకాలలక్షణములుగానే యెన్నఁదగియున్నవి.

కథాసంగ్రహము

పూర్వము విదర్భరాజు మంత్రి దేవరాతుఁడును పద్మావతీశ్వరుని మంత్రి భూరివసువును కామందకి యను బౌద్ధయోగినియు నొకే గురువునొద్ద విద్యాభ్యాసము చేయుచున్న కాలమందుఁ బూర్వోక్త మంత్రు లిరువురును చేతఁ జేయివైచుకొని "మనమవశ్యము వియ్యమందవలయును" అని కామందకియుఁ దచ్ఛిష్యురాలు సౌదామినియుఁ జూచుచుండఁగాఁ బ్రమాణము చేసికొనిరి. ఆ వెనుకఁ గొన్నాళ్ళకు దేవరాతుఁడు కుండినపురము (కొండవీటి) నుండి పద్మావతీ పురమునకు నీతిశాస్త్రమును జదివించుకొనుటకుఁ దనకుమారుని మాధవునిఁ దద్బాలమిత్రుఁడైన మకరందునితోఁగూడఁ బంపెను. ఆ కాలమందు మాలతి

ఉ. చూరులయొత్తు మేడపయి ♦ సోరణగండి వసించియుండి యా
చేరువ రాజమార్గమునఁ ♦ జీటికిమాటికిఁ బోవువాని సా
కారతఁ బోలు కామురతి ♦ కైవడి మాధవుఁ జూచిచూచి తాఁ
గోరిక లూరఁ దాపమునఁ ♦ గుంది కృశింపఁగఁ జేయు నంగముల్.

అన్నట్లుగా నుండి యుబుసుపోకకై యాతని యాకృతి లిఖించి చిత్తరువును దన ప్రియసఖియైన లవంగిక కిచ్చెను. అదియును మాధవానుచరుఁడైన కలహంసుని ప్రియురాలగు మందారిక చేతి కిచ్చెను. ఆ మందారికయు నా చిత్రపటమును దనప్రియుఁడు దొంగిలిపోఁగాఁ దిరుగఁ దెచ్చుకొందునని బైలుదేఱి వచ్చి కామోద్యానములో నొక్కదిక్కున మాధవునిం జూచెను. అప్పు డతఁడు నాఁటియుదయమే యందలి కామాలయమునొద్ద సఖీజన సమేతురాలయి కామోత్సవమును నిర్వర్తించుటకై వచ్చియుండిన మాలతినిం జూచి మనసుపడ్డవాఁ డగుటచేతఁ, దా నొకచెట్టునీడను నడుమనడుమను బొగడదండఁ గ్రుచ్చుచున్నట్లుండి మాలతినిం జూచుటయుఁ దన్ను మాలతి సూచుటయుఁ దాఁ గూర్చిన మాలికను మాలతి కింపుగా నుండునని

లవంగిక వచ్చి తన్నడిగి పుచ్చుకొని చనుటయు మొదలుగాఁగల యచ్చటి ముచ్చటలన్నియుఁ బూసగ్రుచ్చిన ట్లవుడుఁ గలహంస మకరందులతో నచ్చిక మచ్చికగాఁ జెప్పుచుఁ బ్రొద్దు పుచ్చుచుండెను. ఈ సమయమున మందారిక వారిం జూచి నమస్కరించి 'నాచిత్రపటమునిమ్మ'ని కలహంసు నడుగఁగా వాఁడును "ఇదిగో పుచ్చుకొమ్మ"ని యామె చేతి కంతకు ముందే మకరందప్రేరణమున మాధవుఁడు లిఖించిన మాలతీరూపము నిచ్చెను. మందారికయుఁ జిత్రపటముతోఁ బాటు దానిభావమునుగూడ గ్రహించి వీడ్కొని యా వస్తువును లవంగిక చేతి కిచ్చెను. అంతట లవంగిక యీ చిత్రపటమును ఆ వకుళమాలికను మాలతి కిచ్చి యింక మాధవాను రాగము విషయమున సంశయింపఁ బనిలేదని యామెతోఁ జెప్పెను. మాలతి యా రెంటినిఁ బ్రాణపదముగా ధరించెను. కాని రాజనిర్బంధముచేఁ దండ్రి తన్ను రాజుగారి వేడుకచెలికాఁడగు నందనునకిచ్చి పెండ్లిచేయుట కియ్యకొన్నాఁడని వినియున్న దగుటచే నామెకు లవంగిక చూపిన యను రాగ చిహ్నములవలనను చెప్పిన యాశ్వాసవచనములవల్లను నూఱట గలుగు టకుమారుగా నారటమే యెక్కువ కాఁజొచ్చెను. తనతండ్రికి నిజముగా నట్టి యుద్దేశము లేదనియు, నతఁడు రాజుగారి ముఖప్రీతికొఱకట్లు సమ్మ తించెననియుఁ, దన్నుఁ గాదని స్వతంత్రించి తనకూఁతురు రహస్యముగా మాధవుని వివాహమాడినఁ దన కేనిందయు లేకుండును గావున నట్టి సంధా నము చేయుమని తన స్నేహితురాలగు కామందకితోఁ జెప్పియుండెననియు, మాలతికిఁ దెలియనే తెలియదు. ఈస్థితిలో నుండఁగా నామెయొద్దకుఁ గామందకి వచ్చి తన వాక్చాతుర్యముచే మాలతికిఁ దండ్రియెడల నసూ యయు, మాధవునియందనురాగమును, నందనునియం దరుచియుఁ, దన యెడలఁ బరమవిశ్వాసమును వృద్ధిచేసెను.

ఇట్లు మాలతినిఁ దనకు వశవర్తినిఁగా దిద్దుకొని కామందకి యొక్క నాఁ డామెను లవంగికాసహితముగాఁ బూలుగోయించు నెపమునఁ

కుసుమాకరోద్యానమునకుఁ దీసికొని వచ్చెను. మాధవుఁడును అంతకు ముందే యామె ప్రేరేపణముచే నక్కడ నొక్కపొదరింట నిగూఢముగ వసించియుండెను గాన కొంత పరస్పరానురాగ ప్రకటనమైన తరువాత వారిరువురును నొండొరులం జూచుకొనఁగలిగిరి.

'నేఁడు మకరందునిఁ బ్రత్యక్షముగాఁ జూతువుగాని రమ్మ'ని బుద్ధరక్షిత తన్నుఁ బురికొల్పఁగా మంచిదని యామెను వెంటఁబెట్టుకొని మదయంతిక పైఁజెప్పిన తోఁటలోనికి వచ్చుచుండఁగాఁ ద్రోవలోఁ బెద్దపులి యొకటి యామెను బట్టుకొనెను. అప్పుడక్కడకే పయనమై వచ్చుచున్న మకరందుఁడా వ్యాఘ్రమును సంహరించి మదయంతికను గాపాడెనుగాని పులిగొట్టిన ముమ్మరపు దెబ్బలకు సొమ్మసిల్లెను. చేరువనున్న మాధవుఁడీ వృత్తాంతమును విని మిత్రుని యవస్థను గని తానుగూడ మూర్ఛఁ జెందెను. అంతట వారిరువురును గ్రమముగా మదయంతికామాలతులు గావించిన యుపచారములచేఁ దెలివి నొందఁగా మాధవుఁడు కామందకి యుపదేశము ననుసరించి తన హృదయమును జీవితమును మాలతికిఁ గృతజ్ఞతాపూర్వకమైన పారితోషికముగా నొసంగెను. ఆ క్షణమునందు నగరమునుండి యొక పురుషుఁడు వచ్చి రాజుగారు స్వయముగానే మాలతిని నందనున కనుగ్రహించి వారన్న సంతోషవార్తను మదయంతికతోఁ జెప్పి యామెను బుద్ధరక్షితా సమేతముగా వెంటఁబెట్టుకొని వెళ్ళెను. పిడుగువంటి యీవార్త చెవినిఁ బడఁగానే మాలతీమాధవు లిరువురును నిశ్చేష్టులయి సకరుణానురాగముగా నొండొరులం జూచుకొని తమ కింతభాగ్యము చెప్పినను కామందకి మాట యెడ నమ్మకములేక నిరాశులయి తమ సహచరులతో నిజనివాసములకు వెడలిపోయిరి.

మంత్రము సిద్ధినొందిన వెనుకఁ గులరూపగుణసమన్వితయగు నొక కన్యకను దేవికి బలియిత్తునని మ్రొక్కుకొని యా నగరి శ్మశానవాటము చేరువను

గరాళశక్తిగుడిలో నఘోరఘంటుఁడను కాపాలికుఁ డొకఁడు మంత్రపురశ్చరణము చేయుచుండెను. ఆ యుద్దేశము ననుసరించి యిప్పు డాతనిశిష్యురాలగుకపాలకుండల, దుఃఖవివశయై మేడమీఁద నిద్రించుచుండిన మాలతి నాకాశమార్గమునఁ దీసికొనివచ్చి తన గురువునకు సమర్పింప నతఁ డామెను బలిపెట్ట సమకట్టెను. కాని యవ్వ దభీష్టసిద్ధికొఱకు శ్మశానవాటములోఁ బిశాచకోటికి మహామాంస మమ్ముచు సన్నిహితుఁడైన మాధవుఁడు 'హా మాధవ!' యను నాఁడుకూయి విని యాలయములోనికిం జని యఘోరఘంటుని సంహరించి వధ్యశిలపై బలివేషధారిణియై యున్న తన ప్రియురాలిం గాపాడి యామెను దిరుగ బంధుజనులయొద్దకుం బంపెను.

ఇదివఱకయిన యేర్పాటు చొప్పున నందనున కిప్పుడు మాలతి నిచ్చి పెండ్లిచేయవలయును గావున సుముహూర్తమునకుముం దామెను గౌరీపూజార్థ మమ్మవారి యాలయమునకుఁ గామందకీ లవంగికాసమేతముగా బంపిరి. వీరు మువ్వురును మంగళవాద్యములతో నూరేగివచ్చి యాలయముం బ్రవేశింపకముందే మాధవుఁ డందు మకరంద సమేతముగాఁ జొచ్చి యొక్కస్తంభముచాటున నిల్చి వారు వచ్చిన వెనుక లవంగికామాలతుల విస్రంభాలాపములను విని యానందించుచుండెను. ఇట్లుండఁగా నప్పుడు మాలతి పువ్వులనక పూజయనక గోలుగోలున నేడ్చుచు లవంగిక కాళ్ళ మీఁదఁ బడి "సఖీ! నేను బ్రదుకఁజాలను. నాకుఁ జావ నవుజ్ఞయిమ్ము"ని యామెను బదింబదిగఁ బ్రార్థించెను. లవంగికయు స్తంభముచాటున నున్న మాధవునికి సైగచేయఁగా నాతఁడు వచ్చి దానిస్థానమునఁ గూర్చుండి దాని మాటలుగానే "చెలీ! నేనెంతజెప్పినను వినకున్నదానవు. ముందు నన్నొక్కసారి కౌఁగిలించుకొని పిమ్మట నీ యిష్టమువచ్చినట్లు చేయుము" అనెను. అనఁగానే యపరిమితానందము నొంది కన్నుల నీరుగ్రమ్ముటచే నతనిని లవంగికఁగా భావించి కౌఁగిలించి యాతనితోఁ దన గోడవయంతయు వెడలఁబోసికొని కడపట "ఇదిగో నిది మాధవస్వామి స్వహస్తములతో నిర్మించి

యిచ్చిన వకుళపుష్పమాలిక. దీనిని నీవు మాలతినివలెనే హృదయమందు ధరింపఁదగది" అని తనకంఠమునుండి తీసి యాతని హృదయమందు వకుళ మాలిక నుంచుచుఁ జప్పునఁ దొలఁగి భయోత్కంపితయై లవంగిక చేసిన మోసముకదా యని సిగ్గుపడి యూరకుండెను. అంతలో నాలయములోపల నుండి కామందకి వచ్చి యామెను బుజ్జగించి బుద్ధిచెప్పి మాధవునిచే నామెకుఁ బాణిగ్రహణము చేయించెను. మఱియు నంతకుముందు దేవతా సన్నిధానమందు మాలతి నలంకరించుటకై రాజుగారిచే బంపఁబడిన వస్త్రాలంకారములతో మకరందునికి మాలతీవేషము వేయించి యాతనిని లవంగికా సహితముగా వెంటఁబెట్టుకొని వెడలి మంత్రిగారి లోఁగిటిలో నందనునకుఁ బెండ్లిచేయించెను. మాలతీమాధవులును కామందకి సెలవుచొప్పున మదయంతికామకరందుల రాకను బ్రతీక్షించుచు నా చేరువ నొక్క యుద్యాన వనములో నవలోకిత సహాయులై యుండిరి.

ఈ యబద్ధపు బెండ్లికైదుదినములు కావలసివచ్చెనో లేక నందన మంత్రి కొకనాఁటి పెండ్లికే మొకమంతయు గాటుక యయ్యెనో మనము నిశ్చయముగాఁ జెప్పఁజాలము కాని వివాహదీక్ష ముగియఁగానే పెండ్లి కూఁతు నత్తవారింటికి గృహప్రవేశము నిమిత్తము దీసికొని వెడలినారని మాత్రము చెప్పఁగలము. ఇది రజస్వలావివాహము గనుకఁ గంకణమోక్షణ మయిన వెనుక వధూవరుల నచ్చటనే యేకశయ్యాగతులం జేసిరి. అప్పుడు కామోద్రేకముచే నందనుఁడు మాలతీ వేషధారియైన మకరందుని కాళ్ళ మీఁదఁబడి యఁమువలనఁ గార్యముగాక బలాత్కారమునకుఁ బూని తిరస్కృతుఁడై తిట్టుచుఁ దిమ్ముచుఁ బడకిల్లు విడిచి యవలికి లేచిపోయెను. అంతటఁ దన మాయపడిసెగారిని మందలింతునని మదయంతిక బుద్ధరక్షితా సహితముగా వాసభవనముం జొచ్చి యచ్చట మంచముమీఁద ముసుఁగిడి నిద్రించుచున్న కృత్రిమ మాలతినిం బ్రబోధింపఁబోయి దాపునఁ గూర్చున్న లవంగికచే నివారితురాలై యామె కోరినవెనుకఁ దానుగూడఁ బానుపుమీఁదఁ

కూర్చుండెను. కూర్చుండి కొంతసేపు మాలతి మంకుతనమును గూర్చియుఁ, గొంతసేపన్నగారి యవివేకమునుగూర్చియు మఱి కొంచెముసేపు మకరందుని యెడఁ దనకుఁ గల యనురాగమునుగూర్చియు ముచ్చటించి యంతట రాత్రి రెండుయామములు కాఁగా "నందనునిఁ గాలుసేతులు పట్టి బ్రతిమాలి తోడుకొనివచ్చెద"నని లేవఁబోయెను. అప్పుడు మకరందుఁడు ముసుఁగులో నుండి కదలి లేచి, తన్నుఁ జూచి భయోత్కంపితురాలయిన మదయంతికను జేతితోఁబట్టుకొని యామెను బుద్ధరక్షితవచనము ననుసరించి భార్యగా స్వీకరించి యప్పుడే మాలతీమాధవులున్న యుద్యానమునుగూర్చి ప్రియురాలితోఁగూడ బైలువెడలెను. కాని త్రోవలో నగరరక్షకులు వీరి నిరోధింపఁగా వెంటనున్న స్త్రీజనమును, అంతఃపురమందే యను సమాచారమును తెలిసికొనుటకై మాధవుఁడు పంపఁగా బయలువెడలి సమయమునకు సన్నిహితుఁడైన కలహంసునితోఁ బంపివేసి తానుమాత్ర మసహాయుఁడై నగర రక్షకులతో యుద్ధము చేయుచుండెను.

ఆక్కడ నుద్యానవనములో మాలతీమాధవు లిరువురును అవలోకితా సహాయులై మదయంతికామకరందుల రాకను బ్రతీక్షించుచున్నారని యీ వఱకే తెలిపియుంటిమిగదా! ఇప్పుడు తత్తఱపాటుతో గలహంసుఁ డాఁడు వాండ్రను వెంటబెట్టుకొని వచ్చుచుండుటను దూరమునుండి చూచి మాలతి యపరిమిత సంతోషముతో "నాథా! మదయంతిక లభించినదిసుఁడీ!" యన్న సంతోషవార్తను మాధవునకు మునుముందు నివేదించెను. అప్పుడు మాధవుఁ డామెను గౌఁగిలించి పారితోషికముగాఁ దన మెడనున్న పొగడ దండను దిరిగి యామె కంఠమున వైచెను. అంతలోఁ గలహంసుఁడు సస్త్రీకముగాఁ బ్రవేశించి యచ్చటి వృత్తాంతమంతయు జెప్పఁగా విని మాధవుఁడు మిత్రునకుఁ దోడ్పడుదునని యాక్షణమే పరుగుపరుగున శత్రుసేనలో వెళ్ళిపడి తమ్ముఁ బోరవచ్చిన పారక్యబలములనెల్ల మకరంద సమేతుఁడై వఱికి నుఱుమాడెను. అప్పుడు రాజుగారు వారి యసహాయశూరత్వమునకు

మిగుల సంతసించి వారిమీఁద గోప ముడిగి నడచిన వృత్తాంతమంతయు నడిగి తెలిసికొని భూరివసునందనుల రావించి "వీరుగో మీ యల్లుడును, కోడలునుఁదియు" నని చెప్పి యొప్పించి కలహము సమాప్తి నొందించెను. అటుపిమ్మట మాధవమకరందులు తమ ప్రియురాండ్రం గలసికొందు మన్న యప్పుడు తమకముతో నుద్యానమునకు వచ్చి యచ్చట మాలతినిఁగాని, యందుఁ దమఁ బ్రియసఖిని వెదకుచుండిన లవంగికామదయంతికలవలన నామె వార్తనుగాని కానక విలపించుచు నామెను బాసి నలువురలోఁ దల యెత్తుకొని తిరుగ నోడి యడవిం బడి పిచ్చివాండ్రవలెఁ దిరుగుచుండి తుదకు బ్రతుకుమీఁది యాస గోసివేసి చావ నుద్యుక్తులై యుండిరి. ఆ సమయమందు సౌదామిని శ్రీశైలమునుండి మాలతి యిచ్చిన పొగడపూల దండ నానవాలుగొని యచ్చటకు వచ్చి యంగమచ్చమును జూపి యామె క్షేమవార్తను దెలిపి వారిం గాపాడెను.

సౌదామిని వచ్చుటెట్లు? పొగడదండ నిచ్చుటెట్లు? మకరందునకు బాసటయగుమని మాధవుఁ డా ప్రకార ముద్యానము వెడలిపోఁగానే మాలతి తనచుట్టు నున్న పరివారము నప్యోపనులమీఁద నక్కడక్కడకుఁ బంపివేసి కలహావసాన మెట్లుండునో యన్న యారాటముచే నేమియుఁ దోఁచక పరధ్యానముతో దగ్గఱనున్న మదయంతికకుఁగూడ నెఱనయి యొంటిగ నుండెను. అప్పు డఘోరఘంటుని జంపినంతటనుండియు మాధవుని కపకారము చేయవలెనని సమయముకొఱ కెదురుచూచుచుండిన కపాలకుండల, యాకాశమార్గమున రివ్వున డేగవలె వచ్చి పయిఁబడి మాలతి నువ్వెత్తుగఁ గొని శ్రీశైలమున కేగెను. కాని దాని దుర్వ్యవసాయము కొనసాఁగక మునుపే యం దదృష్టవశమునఁ గాపాలికవ్రతము ధరించుచుండిన సౌదామిని యను కామందకి శిష్యురాలు దాని నదలించి మాలతిని వదలించి యామె యిచ్చిన వకుళమాలికను దెచ్చి పైఁ జెప్పినతీరుగా మాధవమకరందులను శోచనీయమైన బలవన్మరణమునుండి తప్పించి, యా పయిని మాధ

వునిచే మాలతినిఁ దెప్పించి, యా పిమ్మట నందనునిచే లిఖితపూర్వకముగా మదయంతికా మకరందుల వివాహమున కొప్పించి యెల్లవారికి నపరిమితమైన యానందమును గలిగించెను.

ఈ మాలతీమాధవముయొక్క కథాబీజము బృహత్కథనుండి గైకొనఁబడెననియు, అదియే యీ తీరుగా విస్తరింపఁబడినదనియుఁ గొన్నాళ్ళకుముం దీనాటకమునే తెనిఁగించిన మ. రా. శ్రీ. దాసు శ్రీరాములుగారు తమ పీఠికలో వ్రాయించియున్నారు. ఉత్తరరామచరిత్ర రచియించుటచేఁ గాళిదాసుకంటెను ఎక్కువవాఁడని ఖ్యాతికెక్కిన భవభూతివంటి మహాకవియొక్క కవితాపటిమనుగాని రచనావైదగ్ధ్యమునుగాని నాబోటి యల్పజ్ఞుఁడు విమర్శింపఁ బూనుకొనుట కేవల సాహసకృత్యము. నిశ్చయముగా నాంగ్లీకరింపఁ బూనుకొనుటయంటెను ఎక్కువ సాహసకృత్యము. అయినను ఈ నాటకమును సవిమర్శముగాఁ జదువువారి కింకొక కథాసంవిధానముయొక్క బిగిబిగి మొదటి యెనిమిదంకములవఱకును బహు చమత్కారముగాను, అద్భుతావహముగాను వృద్ధినొందినట్లు కనఁబడి తరువాతి యంకములలోనికిఁ బోవునప్పటికిఁ గొంత సడలినట్లుగాఁ దోఁచకమానదు. అట్లు తోఁచుటకుఁ గల కారణము; కవి యీ రెండంకములలో మాలతీవిరహపీడితులయిన మాధవప్రభృతుల యున్మాదావస్థలను [illegible] ప్రధానముగాను, స్వభావమనోహరముగాను వర్ణింపఁ దలంచుకొన్నవాఁడై వెనుకఁ గరాళశక్తిగుడిలో నఘోరఘంటుని దొంగతనమును బట్టబయలు సేయఁజాలిన కామందకియొక్క దివ్యదృష్టి నిప్పుడు ప్రయత్నపూర్వకముగా మఱుఁగుపఱచి "యెందుఁబోతివే! కూఁతురా? యేమి సేయుదునే? తల్లీ!" యని మాలతినిమిత్తమామె విలపించునట్లు చేసినాఁడు. అట్లుగాక యిప్పుడు కామందకి మునుపటివలెనే తన జ్ఞాననేత్రమును విప్పి కపాలకుండల చేసిన మోసమును జెప్పియుండినయెడల కథాక్రమము మాలతీయొక్క బంధుగులందఱుఁ దత్ప్రతీకారమునకై యుపాయాన్వేషణము సేయుచుఁ

దిరుగులాడుచుండినట్లుగనో యెట్లుగనో మఱియొకవిధముగా మాఱవలసి యుండును. అప్పుడు కథ కొంతపెరుఁగును. ఈ చిక్కునుండి తప్పించుకొనుటకై కవి కామందకికి దివ్యదృష్టినిఁ దొలఁగించినాఁడు. కాని విరోధపరిహారకముగా హేతువును జెప్పి తొలఁగించినచో నది చక్కఁగా నతికి యుండును.

ఇందు ద్వితీయాంకములో నూర్వశీశకుంతలాదుల స్వయంవర వృత్తాంతములు ప్రసంగవశముగాఁ జెప్పఁబడియుండుటచేతను, నవమాంకములో నున్మాదావస్థలోనున్న మాధవుఁడు మాలతికి మేఘునిచే సందేశముఁ బంపినట్లు కల్పింపఁబడియుండుటచేతను ఈకవి తనకుఁ బూర్వుఁడైన కాళిదాసుయొక్క కావ్యనాటకములయం దెక్కువ గౌరవప్రీతులు కలవాఁడని తోఁచుచున్నది. అందుచేతనే కాబోలు నిందొకటి రెండుచోట్ల నించుక భేదముతోఁ గాళిదాసు కల్పనలే కానవచ్చుచున్నవి. *

---

* ౧౦ అంకములోని ౪ పద్యము కుమారసంభవము చతుర్థసర్గములోని

శ్లో॥ గతఏవన తేనివృత్తే ససఖాదీపఇవానిలాహతః ।
అహమస్యదశేవపశ్యమామవిషహ్యవ్యసనప్రధూమితాం ॥

౯ అంకములోని ౩౭ పద్యము విక్రమోర్వశీయము నాల్గవయంకములోని

గీ. "కల్లువాసనగల పాలుగాఁచుచుండఁ,
జేతఁదమలించియందునుచిగురుఁగొమ్మ
సరసముగబోటియందీయఁగరివిభుండు,
మించువేడుకతో నారగించుచుండె."

౧౦ అంకము ౧౪ పద్యము విక్రమోర్వశీయము ప్రథమాంకములోని

గీ. "భీరురాలయసుర - భీతియప్పుడపోయెఁ
ద్రిభువనావనుఁడుగదే బలారి
తెల్లవాఱదమ్మి తీఁగపద్మములట్లు
విప్పుమింకనీదు - వెడఁదకనులు."

ఇత్యాదులు సాదృశ్యములు.

అయినను ఇతని కవిత్వమం దితని యుపమలవంటి యుపమలుకాని ఇతని నాటకములయం దితని విదూషకులవంటి పాత్రములుగాని కానరావు. మఱియు షేక్స్పియరు మహాకవి నాటకములయందువలె నిందు వచ్చు భూమికలలో గుణస్వభావాదులయందుఁ బరస్పరభేదము లంతవిశేషించి కనఁబడవు. కాని హృద్గతములైన భావభేదముల నచ్చునఁ గ్రోడిచినట్లు, వర్ణింప వలసివచ్చినప్పుడితనిం జెప్పి మఱియొక కవినిం జెప్పవలెను. శైలివిచారింతుమేని భవభూతి కవిత్వము మొత్తముమీఁద సమాసప్రాయముగా నుండును. కొన్నిచోట్లఁ బదగుంభన మెక్కువయై యర్థపుష్టి తక్కువ యగుచుండును. మఱికొన్నిచోట్లఁ గేవల పాండిత్యప్రకర్షమును బ్రకటింపఁ జాలియుండును. “ప్రియురాలు మును పెక్కో యిప్పుడు నట్లే కనఁబడుచున్నది. కాని యిప్పటిదర్శనము పారమార్థికము గాకపోవు టొక్కటే విశేషము. దృఢతరమైన పూర్వానుభవమువల్ల నాకాపెరూపు గానిపించుచున్నది. ఆ సంస్కారమున కనవరతముగాఁ గలుగు నుద్బోధమువల్ల ధారావాహికన్యాయముగా విస్తరిల్లినదియు, మాలతీస్మృతివిజాతీయములైన జ్ఞానాంతరములచేఁ దిరస్కరింపఁబడ నిదియు నగుస్మృతిజ్ఞానసంతానము, వృత్తిసారూప్యముచే నా చైతన్యమును దన్మయత్వ మొందునట్లు చేయుచున్నది.” (౫ అం ౨౬ పుట) ఈ వాక్యసంపద మీనాటకకె విప్రలంభశృంగారముగా నుండునా లేక ప్రబోధచంద్రోదయాదితత్త్వ ప్రదర్శక ప్రబంధముల కర్హమయినయుత్తర మీమాంసాశాస్త్రవాదముగా నుండునా యని సంశయము పొడముచున్నది.

మ. రసబాహుళ్యముచేఁ బ్రయోగములు దు ♦ ర్గ్రాహ్యంబులై మీఱు, గా
ఢసుహృద్భావమనోహరంబులును చే ♦ ష్టల్ ప్రౌఢిమం గ్రాలెడుం; గామసూ
త్రసమాయోజితమై యెసంగును రసా ♦ ద్ధత్యంబు, చిత్రంబులై
ప్రాసంగుంగాథలు, వాక్కులం బమితమై ♦ పుణ్యాంబునుం గూడెడున్.

అని ప్రస్తావనయందుఁ గవిచే నిర్దిష్టమైనరీతిగా నిందు వచ్చు నాయకుఁడు ధీరశాంతుఁడు; శృంగారము ప్రధానరసము; అంగాంగిభావముగా

భీభత్సాద్భుతరౌద్రాదులయిన రసాంతరములుకూడ నౌచిత్యమునకు భంగము లేకుండ నివేదింపఁబడినవి; కథాసంవిధానము మిగులఁ జిత్రముగా నుండును; లోకములో నవ్యాజస్నేహ మెట్లుండవలయునో చక్కఁగాఁ బ్రదర్శింపబడినది; మఱియు వివాహమునకుఁ బ్రధానాంగమనురాగమే యని విశదీకరింపఁబడినది. నాయికానాయకు లగ్రవర్ణమువా రగుటచేతఁ బూర్వము రజస్వలావివాహములు సేయుసదాచారము బ్రాహ్మణులలోఁగూడఁ బ్రబలియుండెనని తెలియుచున్నది.

నే నీ నాటకమును సాధ్యమయినంతవఱకు మూలానుసారముగానే తెనిఁగించినాఁడను. ప్రస్తావనమాత్రము మూలమునకుఁ గొంచెము భిన్నముగా నుండును. నేను పండితుఁడను గాకపోవుటచేతను, నాకుఁ బండితసాహాయ్యము లభింపకుండుటచేతను నిందు నా ప్రమాదములును దోషములును విశేషించి యుండవచ్చును. వానినెల్ల దయతో క్షమింపఁ బండితులను బ్రార్థించుచున్నాఁడను. నే నీ మాలతీమాధవమును మొట్టమొదటఁ బన్నెండు సంవత్సరములక్రిందటఁ దెలిఁగింప నారంభించి మొదటి యంకములోఁ గొంచెము రచించి కొన్నికారణములచే నప్పుడంతటితో నిలిపివేసితిని. పిదపఁ నాలుగు సంవత్సరముల క్రిందటఁ దిరిగి యారంభించి నడుమనడుమఁ గలుగుచువచ్చిన యంతరాయములు తొలఁగి యించుక యవకాశము చిక్కినప్పుడెల్లఁ గొంచెము రచించుచుఁ దుదకు దీనిని గతసంవత్సరము 'జూను' నెలలో ముగించితిని. సరసాగ్రగణ్యులగు కొందఱు నా మిత్రులు నా నాటకమును విని యానందించి నాకనేకవిధములఁ బ్రోత్సాహముఁ గలిగించుటచే నిప్పుడు మహాజనుల యాదరణమునుగూడఁ గోరువాఁడనై దీనిని బ్రకటించుచున్నాఁడను.

కడవోలు,	ఇట్లు,
గోదావరీమండలము	సుజనవిధేయుఁడు,
1 — 12 — 1902.	జనమంచి వేంకటరామయ్య.

మాలతీమాధవము

ప్రథమాంకము

చ. సురనదినీరునెత్తమునఁ ♦ జుట్టినపుర్రెలదంష్ట్రనిండఁగం
బ్రబరుచులుమించుటీనఁగల ♦ ఫాలవిలోచనకీలికీలతోఁ
బెరయు,నవేందురేఖము ♦ సంపఁగఁగోమలకేతకీశిఖన్
సరులుగసర్పవల్లులఁబె ♦ నంగుమహేశుజడల్ శుభంబిడున్. ౧.

లయగ్రాహి

ధమ్మునుమహాలినట ♦ నమ్మునకునంటఁగడు,
సమ్మదమునందిపుర ♦ జమ్మునొగయింపన్
నెమ్మివినివచ్చుగుహు ♦ నెమ్మిఁగనితుండవివ,
రమ్మనముడుంచుకఫ ♦ ణమ్ముఫణిదూరన్
జామ్మనికటమ్ములను ♦ దుమ్మెదలుసేయుపెను,
దిమ్మదిసలంతటను ♦ గ్రమ్మకొనఫీట్కా
రమ్ములనిగుడ్చుచును ♦ దుమ్మెడినినాయకుమొ,
గమ్మువిదళింపులుచి ♦ రమ్మిముఁబ్రోచుఁగా. ౨.

(* నాంద్యంతమున సూత్రధారుడు ప్రవేశించుచున్నాడు)

---

* మఱి రెండుశ్లోకములు ప్రక్షిప్తములని తెనిఁగింపఁబడలేదు.

సూత్ర:-చాలు నతివిస్తర మెందుకు? (తూర్పుదిక్కు వంకఁ జూచి) ఇదిగో నుదయించుచునే పొదలి లోకములనెల్లఁ బ్రకాశింపఁ జేయుచున్న యీ బాలభాస్కరు నారాధించెదను. (ప్రణమిల్లి.)

ఉ. ఓజసమస్త తేజసుల ♦ కోజగదాత్మక! భాజనంబవ
వ్యాజకృపారతిన్ సిరుల ♦ పారము గాదయ సేయు మెక్కుదన్
సోజగదీశ! నా యఘము ♦ నెల్లను వేగ హరించి మంగళా
యోజితమంగళంబుగను ♦ సమ్ముడి నిమ్ము భృశమ్ము భద్రముల్ 3.

(తెరవంకఁ జూచి) మారిషా! రంగమంగళములన్నియు లెస్సగా సమకూడినవి. కాళప్రియనాథుని యాత్రాప్రసక్తి * మీఁద నానాదిగంతవాసులగు జనులును వేంచేసియున్నారు. ఏమని యిప్పుడు చప్పుడు సడియు లేక నటులూరకున్నారు? "మీరిప్పుడొక యపూర్వ నాటకప్రయోగముచే మమ్మానందింపఁ జేయవలయును." అని యీ విద్వత్సభవారు నా కాజ్ఞాపించియున్నారు. కాఁబట్టి నిర్దిష్టగుణభూయిష్ఠమగు ప్రబంధ మొకటి ప్రయోగించి వీరిం బూజింతము

నటుడు:-(ప్రవేశించి) బావా! ఆర్యులును, పూజ్యులును, సంపన్నులును నగు భూమిదేవులుదాహరించెడి యాగుణము లవి యెవ్వి?

సూత్ర:—

మ. రసబాహుళ్యము చేఁ బ్రయోగములందు ♦ గ్గ్రాహంబులై మీకెడున్
రసికానందకరంబులై తనరెడున్ ♦ వ్యాపారముల్, కామసూ
త్రసమాయోజితమై యొసంగునుర సౌ ♦ ద్ధత్యంబు, చిత్రంబులై
పొసఁగుం గాథలు, వాక్కులందమితమై ♦ పుణ్యంబునుం గూడెడున్ ౪

నటుడు:-బావా! యే ప్రకరణమందు?

* నాటక మాడునప్పుడు సమయానుసారముగా మార్చుకోవచ్చును.

సూత్ర:-(ఆలోచించి జ్ఞప్తికి వచ్చినట్లు) పూర్వము దక్షిణదేశమునఁ పద్మపురమను నగరమందు యాజ్ఞవల్క్యులును, పఙ్క్తిపావనులును, కాశ్యప సగోత్రులును, అహితాగ్నులును, క్రతుకర్తలును, ధృతవ్రతులును, ఉదుంబర నాములును, బ్రహ్మవేత్తలును నగు కొందఱు బ్రాహ్మణులు వసించుచుందురు.

మ. ఘనశాస్త్రాధ్యయనంబు సేయుదు రెఱుంగం ♦ దత్త్వార్థ, మా
ధనముం జేయుదు రధ్వరాల్ కడఁకని ♦ ష్టాపూర్తము ల్సల్పఁగా
ననఘుల్ దారపరిగ్రహంబును నప ♦ త్యావాప్తికై సేయుదుర్
పావనింపందప మిచ్చసేయుదురు సం ♦ పూర్ణాయువర్వైదికుల్. ౫

అట్టి సద్వంశమందుఁబుట్టిన భటగోపాలుని పౌత్రుఁడును, పవిత్ర శ్రోత్రియగు నీలకంఠుని పుత్రుఁడును, శ్రీకంఠ పదలాంఛనుఁడును, పదవాక్య ప్రమాణజ్ఞుఁడును అగు భవభూతియను మహాకవిచే విరచింపఁబడిన మాలతీ మాధవ మను మహాప్రబంధము ప్రతియొకటి యీనడుమ మాతండ్రిగారి పుస్తక భండారమును దిరుగవైచుచుండఁగా నాకాకస్మికముగా లభించి నది. మొదటినుండియు నాకు నాటకములయం దెక్కువ యభిరుచి యగుటచే దానిం దీని చదివితిని, చదువఁగానే యందలి,

చ. మఱియెవరైనఁ గొందఱవ ♦ మానము నీకృతికిం బొనర్చెదా
రటఁగినవార లేమియున ♦ నిష్యది గాదల వారిఁగూర్చి, యీ
సరణి జనించెనేమొ, యిఁక ♦ జన్మమునొందెదు నేమొయుండదభి
న్నరుచి నొకండు మత్సముఁడ ♦ నంతము లేఁగద దేశకాలముల్. ౬

అను నీ పద్యాభిప్రాయము నిశ్చయముగా నా ప్రబంధమునకుఁ దగినదిగా నున్నదనియే యెంచఁదొడఁగితిని.

నటుఁడు :—ఏమి ప్రాగల్భ్యము! ఈ వైదిక బ్రాహ్మణుఁ డిన్ని చదువు లెక్కడ నేర్చియుండెనో!

సూత్ర :—నీకుఁ గలిగిన సంశయ మతనిచేతనే నివారింపఁబడు చున్నది. గురుస్మరణావసరమున నాతఁడు,

తే.గీ. జ్ఞాననిధియని సార్థక ♦ నామధేయుఁ
డైన కేవల భగవంతుఁ ♦ డరయ నెవని
గురుఁడో యట్టిసద్గురుకొద్ది ♦ గుణముగూడ
గొప్పగాకున్నె పెద్దల ♦ గుణమహిమను? ౭.

నటుఁడు :—బావా! భవభూతి శుద్ధశ్రోత్రియుఁడని చెప్పియున్నాడు. అందుచేత నతఁడు రచించిన నాటకమంతయు వేదముతోను వేదాంతముతోను నిండియుండునేమో?

సూత్ర :—ఓయి వెఱ్ఱివాఁడా! వినుము.

ఆ. వె. వేదపఠనమేల ♦ వేదాంతసాంఖ్యయో
గములునేల నాట ♦ కములు? నర
గౌరవంబువాగు ♦ దారతయునుబ్రౌఢి
తగును బాండితీవి ♦ దగ్ధతలకు. ౮

నటుడు:-అట్లయిన మన మా యపూర్వనాటకమును యథోక్తముగా నభినయింతము.

సూత్ర:- 'యథోక్తముగా' నను చున్నావు. ఆ నాటకము సంస్కృతభాషయందున్నదే?

నటుఁడు:-ఉన్ననేమి? మన కది క్రొత్తభాషగాదు గదా!

సూత్ర:-మనకది క్రొత్తభాషగాదు గాని యీ సభవారికి మాత్రమది ప్రాతభాషయే.

నటుఁడు:-మీ యభిప్రాయ మేమి?

సూత్ర:- ఈ సభవారు నవనాగరికులలోఁ జేరినవారగుటచే వారికిప్పటి నూతనాభిప్రాయములనుబట్టి స్వదేశభాషాభివృద్ధియందే యెక్కువ యాదరము. కాఁబట్టి యిట్టి "దేశభాషలలోనెల్లఁ దెలుఁగులెస్స" యని యుండుటచేఁ దెలుఁగుననే యభినయింతము.

నటుఁడు:- ఆలాగే కానిండు.

సూత్ర:- మనకు రాజమహేంద్రపుర వాస్తవ్యుఁడగు శ్రీజనమంచి వేంకటరామకవి నాతి కఠినమైన మృదుమధురశైలి నా మాలతీమాధవమునే తెలుఁగున వ్రాసి యిచ్చియున్నాడుగదా. దానిని నాటకపాత్రలందఱుఁ గంఠపాఠము చేయనే చేసినారు.

నటుఁడు:- అవును మనమిప్పుడా నాటకమునే ప్రదర్శింతము. అయితే ముందు పాత్రములను రప్పించువిషయమున నేమి యాలోచించినారు?

సూత్ర:- ఆలోచనకేమున్నది? కామందకియను వృద్ధబౌద్ధ యోగిని పాత్రము నేను పఠించినదే. తచ్ఛిష్యురాలగు అవలోకితపాత్రమును నీవు నిర్ణయించితినిగదా? ఇంకఁ బ్రకరణనాయకుఁడును మాలతీవల్లభుఁడును నగు మాధవుని వేషము కలహంసమకరందులు ప్రవేశించునప్పుడు సిద్ధముగానే యుండును.

నటుఁడు:-(తనలో) ఓహో! చిక్కువచ్చినదే కానిమ్ము. (ప్రకాశముగా) బావగారితోఁ జెప్పమఱచినాను. మీరట్లు పాత్రనిర్ణయము చేసి వెళ్లినతోడనే మా యింటి యాబిడ నొప్పులు పడుచుండెనని నా కాకస్మికముగా మాయూరినుండి వర్తమానమురాఁగా నేమియుఁదోఁచక చేత నున్న గ్రంథభాగము చెంతనున్న మాతమ్మునిమీఁదఁ బడవైచి చక్క వెళ్ళితిని. ఇందుకు నన్ను మన్నింపవేఁడుచు, కుశాగ్రబుద్ధియగువాఁడును ఇంతకు ముందే తనపాత్రమును జదివి సిద్ధము చేసికొని యుండునని మనవిచేసికొనుచున్నాను.

సూత్ర:- బాగు బాగు! నేను నీకొప్పగించినది నీవు నీతమ్మునికొప్పగించితివా? మొత్తమువీఁద సామాజికుల కవరియింటనో పెండ్లియున్నట్లున్నది. ఓయి స్వకృత్యమును మఱచినవాఁడా! చూడు! మంత్రిబిడ్డలగు మాలతీమాధవుల పెండ్లినిమిత్తము కామందకీయోగిని యెంత యారాట పడుచున్నదో! చూచి యిఁకనైనను తెలివిదెచ్చుకొనుము.

నటుఁడు:-(ఇటునటుచూచి) ఏది వృద్ధయోగిని? ఏదీ బౌద్ధయోగిని?

సూత్ర:- ఇదిగో కళ్యాణితోఁగూడ నామెను నీ విప్పుడే చూడఁగలవు. రమ్ము పోదము.

(అని నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రస్తావన.

ప్రథమరంగము- కామందకి గృహము.

[తరువాత కాషాయవస్త్రములను ధరించి కామందకియు
అవలోకితయుఁ బ్రవేశించుచున్నారు.]

కామందకి:-వత్సా! అవలోకితా!

అవ:-అమ్మా! యేమి సెలవు?

కామందకి:-కళ్యాణసంతులును, భూరివసుదేవరాతులసంతానమును నగు మాలతీమాధవుల సర్వాభీష్టమైన పాణిగ్రహణ మహోత్సవము జరుగవలసి యున్నది. (ఎడమ కన్నదరుటను సూచించి సహర్షముగా,)

క. నాయంతరంగ మెఱిఁగిన
ట్లోయనఁగ స్ఫురించిమంగ ♦ ళోదర్కంబై
నాయెడమనేత్రమీయెడఁ
బాయనిదాక్షిణ్యమూను ♦ వామంబయ్యున్. ౯.

అవ:-భగవతి కీచిత్తక్షోభ మెంత యెక్కువగా నున్నది! ఆశ్చర్యము! చినిఁగి జీరాడుచున్నపీలికెల గప్పుకొని లెక్కకొక్క కబళమును భుజించుచుఁ బ్రాణధారణము సేయు భగవతిని సైతమిప్పు డమాత్యభూరివసు విట్టి యాయాస కార్యములందు నియోగించుచున్నాడు. అందు సంసారబంధవిముక్తమగు నాత్మ భగవతిచేతను బ్రవేశపెట్టఁబడుచుండుట మఱియు వింతగా నున్నది.

కామందకి:-బిడ్డా! అట్లుగాదే!

ఉ. నాయెడఁగల్గు స్నేహమును ♦ నమ్మకమును బురికొల్పఁగా జామి
యాయనఘుండు వేఁడెనొక ♦ యర్థము నావలనన్ గడింపఁగన్
బాయుదునా దుప్రాణముల ♦ నాతపసంతయు ధారఁబోయుదుం
జేయుదుమిత్రకార్యమెడ ♦ సేయకధన్యతఁ గాంచనోపుదున్. ౧౦

నీవెఱుఁగవు గాఁబోలును. మాకెప్పుడు విద్యాభ్యాసము కొఱకుఁ బరదేశములకుఁ బోయి సహాధ్యయనము సేయుచుండ స్నేహమయ్యెనో యప్పుడే యీ భూరివసుదేవరాతులు సౌదామిని చూచుచుండఁగా జేతఁ జేయి వైచుకొని "మనమవశ్యముగా వియ్యమందవలయును" అని ప్రమాణము చేసికొనిరి. కాఁబట్టి న్యాయశాస్త్రమును జదివించుటకై కొడుకును కుండిన పురమునుండి యీ పద్మావతీపురమునకుఁబంపి విదర్భరాజు మంత్రి శ్రీదేవరాతుఁ డిప్పుడు తెలివైన పనియే చేసినాఁడు.

ఆ. వె. వెనుకఁ జేసియున్న ♦ వియ్యంపుబాసపథంబు
స్మృతికివచ్చెఁబూర్వ ♦ మిత్రునకును;
మఱియు విశ్వవినుత ♦ మహనీయగుణుఁడైన
కొడుకునందుఁ బ్రీతి ♦ గుదురఁగలదు. ౧౧

అవః—అమాత్యుఁడు మాలతిని మాధవునకుఁ దానుగా నియ్యక పోవుట కేమి కారణము? దొంగపెండ్లికొఱకు భగవతి యేమిటికు తొందర పెట్టుచున్నాఁడు?

కామందకి:—

చ. నరపతిచేతనాతనికి ♦ నర్మసఖుండగునంద నుండొగిం
బరిణయపద్ధతిం దనకు ♦ మాలతినీనడిగించుచున్నవాఁ
డరయక మోముముందరనె ♦ యాతనిప్రార్థనద్రోచిపుచ్చినన్
ధరణిపుఁడాగ్రహించు, శుభ ♦ దంబగునట్టియుపాయమిద్దియే. ౧౨

అవః—అమాత్యుఁడు మాధవుని పేరైనను దలపెట్టకుండుట మిగుల వింతగానున్నది. దీనింబట్టి యాదరము లేకపోవుటే స్పష్టమగుచున్నది.

కామందకి:—బిడ్డా! అది యంతయు బాహ్యనటనము సుమీ!

తే. గీ. ఎఱుఁగు నెలఁత ప్రాయమువివేక ♦ హీనమగుట
యెఱుఁగుమాలతీమాధవు ♦ లిద్దఱుం బ
రస్పరానురాగంబులఁ ♦ బ్రబలియుంట
యెఱిఁగియునువారిక న్యైనై ♦ యెఱుఁగఁడిపుడు. ౧౩

మఱియు

తే. గీ. వత్సలనోన్యన్య మనురాగ ♦ బద్ధులనెడి
మాట లోకప్రసిద్ధంబు ♦ మనకుదాన
సేమమయ్యెడుఁ; జివరకా ♦ భూమిపతియు
నందనుండును మోసంబు ♦ నొందువారు. ౧౪

చూడు.

చ. ఘనమగు రామణీయకము ♦ గన్పఱచుంబయి వేషభాషలం;
దణఁచు రహస్యముల్ నలుసు ♦ లంతలుత్తసైము; బూటకంబుమై
జనులనుగాఢఁ బల్కుకొని ♦ స్వార్థములన్ ఘటియించు దేనితో
నెనయక కార్యవేదిపయి ♦ కేమియెఱుంగనివానిఁబోలుచున్. ౧౫

అవ:—మీ సెలవు చొప్పున నేను నెమ్మదిగా నేవియో పనులు కల్పించి మంత్రి భూరివసువుగారి లోఁగిటి ప్రక్క రాజవీథిని మాధవుని త్రిప్పుచునే యున్నాను.

కామందకి:—అవును. మాకు మాలతి దాదికూతురు లవంగిక చెప్పినది.

చ. కురఁగట రాజవీథిఁజనఁ ♦ గ్రొత్తగరూపముదాల్చి పొల్చిన
మ్మరురతివోలె మాధవుని ♦ మాలతితుంగ గవాక్షపీఠయై
యఱిముఱిజూచిచూచి తమి ♦ యగ్గలమాటను దాళలేకదా
మఱిఁగెడియంగకంబులతి ♦ మాత్రముగావనివాడఁజేసెడున్ ౧౬

అవః_నిజమే. ఆమీఁద నామెకుఁ బ్రౌఢుఁజరుగుట కష్టముగా నుండుటచే నొక్కించుక వినోదార్థమామెచే లిఖింపఁబడిన మాధవునిరూపమును లవంగిక యిప్పుడే మందారిక చేతికిచ్చినది.

కామందకి:-(ఆలోచించి) లవంగిక మంచిపని చేసినది. మాధవానుచరుఁడైన కలహంసుఁడా విహారదాసి మందారిక యందుఁదగిలి యున్నాడులే. అందుచేత నాప్రతిచ్ఛందక మీ మార్గమున మెల్లఁగా మాధవుకడకు ముందు కార్యమును దెలిపికొనుచుఁ జేరఁగలదని నాయభిప్రాయము.

అవః-మాధవునకుఁగూడ మదనమహోత్సవమును జూడ వేడుక పుట్టించి యాతని నీ యుదయమే మదనోద్యానమునకుఁ బంపినాను. అక్కడకు మాలతి రాఁగలదు. పిమ్మట నన్యోన్యదర్శనము కాఁగలదని.

కామందకి:-మేలు! బిడ్డ! మేలు! నీవు నీయనువర్తనముచే నా పూర్వశిష్యురాలగు సౌదామినిని దలఁపించుచున్నావు.

అవః-అమ్మా! యిప్పుడా సౌదామిని యాశ్చర్యకరమైన మంత్రసిద్ధిప్రభావమును బొంది శ్రీశైలమునఁ గాపాలిక వ్రతమునడుపుచున్నదిసుమీ!

కామందకి:-ఈ సంగతి నీ కెవరు చెప్పినారు?

అవః-ఈనగరి శ్మశానవాటికయందు కరాళయను చాముండ గలదు.

కామందకి:-అవును. కలదట. ఆదేవత నానావిధములయిన జీవబలుల చేతఁ బ్రీతినొందునని సాహసిక ప్రవాదముకూడఁ గలదు. తరువాత,

అవః-శ్రీశైలమునుండి వచ్చి యిచ్చటి కనతిదూరమున శ్మశానవాటమందు ముండ ధారియగు నఘోరఘంటుఁడను సాధకుఁడొకఁడు వాసముచేయుచుండును. అందులకు మహాప్రభావముగల కపాలకుండలయను నాతని

శిష్యురాలనుదినము సాయంకాలమున వచ్చుచుండును. ఆమెవలన నాకీవార్త.

కామందకి:- సౌదామిని యట్టి మహిమలు గలిగియుండవచ్చును.

అవ:- అవును. మనకిప్పుడా సంగతి అవసరములేదు. మాధవునకు సహచరుఁడును బాలమిత్రుఁడును నగు మకరందుఁడు నందనమంత్రి చెల్లెలైన మదయంతికను పెండ్లియాడఁ గలుగునేని యది మాధవున కభీష్టాంతరముగా నుండును.

కామందకి:- ఆ పనికి నా ప్రియసఖి బుద్ధరక్షితను నియోగించినానే!

అవ:- భగవతి లెస్సయినపని చేసినది.

కామందకి:- లెమ్ము. మాధవునిసమాచారము దెలుసుకొని పిదప మాలతినే చూడఁబోదము. (ఇద్దఱు లేచుచున్నారు.)

కామందకి:- (ఆలోచించి) మాలతియనఁగా నతిగంభీరస్వభావురాలు. “చేయఁదగినదెల్ల యోచించి మీరే చేయుఁడు” ని కృత్యమంతయు మనమీఁదనే వదలివేయును. కాఁబట్టి మన మతినిపుణముగా దౌత్యమును నడుపవలయును. సర్వవిధముల,

చ. కలువవిరిన్ శరత్సమయ ♦ కౌముదియట్లు సుజాతుఁ గాంతునిన్
లలితచరిత్ర మాలతియ ♦ లర్చెదుఁ గావుతఁ గోడెకానితో
ర్కులాదవి యీడునోడునగు ♦ గూర్చిగుణంబు లమర్చినట్టియ
న్నలువవిశిష్ట సృష్టినిపు ♦ ణత్వము రంజకమై ఫలించుతన్. ౧౩.

ఇది విష్కంభము.

ద్వితీయరంగము - ఉద్యానము.

(తరువాత చిత్రఫలకమును చేతఁబట్టుకొని కలహంసుఁడు ప్రవేశించుచున్నాడు.)

కల:- మన్మథుని సర్వస్వము నపహరింపఁజాలిన తనరూపరేఖా విలాసములచే మాలతి గుట్టుమట్టెల్లఁ దెలిసికొన్న మా యజమానుఁడు మాధవు నిప్పుడు నే నెక్కడ జూతును? (ఇటునటునడచి) ఆయాసముగా నున్నది. ఇప్పుడీ యుద్యానమందు ముహూర్త మాత్రము విశ్రమించి మకరంద సమేతుని మాధవునింజూచెదను. (వెనుకకుపోయి మరలుచున్నాడు.)

(తరువాత మకరందుడు ప్రవేశించుచున్నాడు.)

మక:- మాధవుఁడు మదనోద్యానమునకు వెళ్ళినాఁడని యవలోకిత చెప్పినది. నేనును అక్కడకే పోయెదను. (ఇటునటునడచిచూచి) ఓహో! వయస్యుఁడీలాగే వచ్చుచున్నాఁడు. (నిరూపించి) ఇతనికి,

చ. గమనము మందమయ్యె, మఱిఁ ♦ గన్నులచూపునుశూన్యమయ్యె, దే
హము బలహీనమయ్యె, నిడు ♦ పయ్యెనుశ్వాసమి దేమి? యౌనులో
కములను బచ్చవిల్తునధి ♦ కారముసెల్లు, వయస్సుదావికా
రములుఘటించుఁ దాల్మిమధు ♦ రప్రియభావములన్ నశించెడున్. ౧౫

(తరువాత నట్టి మాధవుఁడు ప్రవేశించుచున్నాడు.)

మాధ:-

చ. ఇది సమయంబు గాదనక, ♦ యెబ్బెటికంబనుకోక, సిగ్గుఁబో
విదలిచి, తాల్మిఁ జంపుకొని ♦ వెట్టిదనంబున నాదుడెందమా
వదనజితేందు బింబను వి ♦ భావన సేయుచు మాటిమాటికిం,
గదలెదు వెన్కకిప్పుడతి ♦ కష్టపుయత్నముమీఁద నెట్టిటో. ౧౬.

ఏమి యాశ్చర్యము!

చ. నిలుకడ గల్గె నామదికి ♦ నిర్వ్యాజపాటున; నవ్యభావముల్
మలఁగెఁ; సుధాబ్ధిఁ దేలెనఁ ♦ మాంద్యమునుఁ జనియించె నిర్వృతిన్
తెలిసిన సుక్షమందపుడు; ♦ వెండియు నిప్పుడు వేఁడి వేఁడని
ప్పలుఁగాఁ గలింపఁబడ్డదన ♦ భూరికి తేరన్యాన కగ్గు నుయ్యెదున్.

మక:-(చేరవచ్చి) మిత్రుడా! మాధవా! యీలాగీలాగు సూర్యుఁడు నెత్తిమీఁదనున్నట్లుగా నెండగాయుచున్నాడు కాఁబట్టి యీ యుద్యానమున ముహూర్తమాత్రము విశ్రమింతము. (ఇద్దఱునిటునటు నడుచుచున్నారు.)

కల:-(సమీపింపవచ్చుచు) చెలికానితోఁ గూడి యీ బాలోద్యానమును మాధవుఁ డెట్లుగా నలంకరించుచున్నాఁడు! మదనవేదనచే ఖేదమొందుచున్న మాలతికిఁ గన్నులపండువగు నీతని ప్రతిచ్ఛందకము నిప్పు డీతనికిఁ జూపుదునా? పోనీ యిప్పుడు విశ్రామసౌఖ్య మనుభవింపనిమ్ము. (వెనుకకు మరలుచున్నాడు.)

మక:-వికసించిన పుష్పకేసరముల చల్లని పరిమళవాసనలచే నుద్యానమును బరిమళింపఁజేయుచున్న యీ సంపఁగిచెట్టు నీడనే విశ్రమింతము. [ఇద్దఱు నట్లు చేయుచున్నారు.] వయస్యా! మాధవా! కామోద్యానమునందు నాగరికసుందరులచేఁ బ్రవర్తింపబడిన మహోత్సవమును జూచివచ్చిన నీవు నాకన్నులకు వేఱుఁగా దోచుచున్నావు. మన్మథబాణములకు గుఱియగుచుండుట లేదుగదా? [నవ్వి] వెలిదామరవలె సుందరమగు నీ ముఖము నేల వంచుకొనియెదవు?

పంచచామరము

తమస్సమావృతంబులైన ♦ తత్ప్రాణికోట్లకున్
సమస్తముల్ సృజించినట్టి ♦ స్రష్ట కిందుమౌళికిన్

సముం డెవండో యట్టిచిత్త ♦ జన్మశక్తి సుప్రసి
ద్ధమాంగదయ్యె లజ్జఁబూని ♦ దాచనేల నీకథన్. ౨౧.

మాధ:- వయస్యా! యేలచెప్పను? విను అవలోకిత చెప్పినమీఁద వేడుక పుట్టి కామోద్యానమునకుఁ బోతిని. పోయి యందందుఁ దిరుగాడుటచే మిగుల డస్సినవాఁడనై మనోహరమైన యాయాలయప్రాంగణభూమికిఁ జక్కని యలంకారమగుచుఁ గమ్మని యామోదవాసనల కాసపడి దొమ్మిగ ముసరి దిమ్ముసేయు తుమ్మెదలపిండుచేఁ గలఁగనొందిన కెంగలచాలు దన్నలంకరింప నింపుగులుకు నొకలేఁత పొగడచెట్టు పాదుచెంగటను గూరుచుంటిని. తరువాత వికసించి కాలవశమునఁ జెట్టునుండి నేలజలజల రాలిన పూలను సంగ్రహించి నేర్పుమీఱ నొకమాలికనుగూర్ప మొదలుపెట్టితిని. తదనంతరము గర్భాలయమునుండి మన్మథుని సంచారిణీభావముగల జగద్విజయవైజయంతికలాగున వెలువడి చక్కఁగ సమర్పింపఁబడిన బాలనైపథ్యము తనకన్యకాత్వమును వెల్లడించుచుండ నెవ్వరో కాని యతిగంభీరస్వభావురాలగు నొకచిన్నది తిన్నగ నేనున్నచోటికే పరిజనులతో వచ్చినది.

చ. చెలియది రామణీయకపు ♦ సేవధిపై నధిదేవతాప్రథం
బొలుచుననో! చక్కఁదన ♦ పుంజిగితేటల యిక్కయో! జా
బిలికళలుఁ మృణాళములు ♦ వెన్నెలలో నగు నిర్వికారణం
బు లుబిదస్పృష్టి కింకవిధి ♦ పూవిలుకాఁడె నిజంబు నెచ్చెలీ. ౨౨.

తరువాత పూలుగోయుట యందలి యభిలాషచేఁ బ్రేమాస్పదలగు సఖీజనులు వెంటనుండి ప్రార్థింపగా నా చిన్నది నేనున్న పొగడచెట్టుదగ్గఱకే వచ్చినది. బహుదినములనుండి యే పుణ్యాత్మునియందో వలపు నిలిపి యున్నదని దాని మన్మథవ్యథావికారములచేఁ దెలిసికొంటిని. ఏమంటేని,

చ. వలిగి తమ్మిదూఁడువలె ♦ నాతియొడల్ పసివాఁడె, నెచ్చెలుల్
లలిఁ బలిమాలికో నెటులో ♦ లాలనమై నుపచారముల్గొనున్

దళిత వినూతనద్విగద ♦ దంతమనోజ్ఞ కపోలపాళియుం
గలువల రేకునిర్మలిన ♦ కాంతిరమంబురమించి యుండెడిమన్. ౨౩

ఆమె నన్నుఁ జూచినదిమొదలు నా కన్నుల కమృతవర్తికయై యమిత మైన యానందమును గల్పించి లోహధాతువును సూదంటుఱాయియు వలెనే నా హృదయము నాకర్షించినది. ఇన్నందుకు?

చ. సుగుణము దుర్గమంబగునె ♦ శోధన సేయక యింతియందొగిం
దగులుకొనె న్మనంబు పరి ♦ తాపభరంబున కగ్గమాటకే;
యగణిత శక్తియుక్తమగు ♦ నంచితపూర్వఫలోదయంబుచే
నగును శుభాశుభంబులవి ♦ ప్రాణులకెల్లను బ్రాయికంబుగన్. ౨౪

మం:—స్నేహము నిమిత్తముల ననుసరించియుండు ననుట విరుద్ధము
మువిూ.

చ. కొండొక గూఢహేతువునఁ ♦ గూడుఁబదార్థము లొండొకంటితో
నుండవు బాహ్యహేతువుల ♦ నూనుచుఁగూరుము, లెట్టులున్నమా
ర్తాండుఁడు దోచినంతనెలి ♦ దామర మొగ్గ వికాసమొందదుగా
వెండిశశింగనంగరఁగి ♦ నీరయిపోయెడుఁజంద్రకాంతిమున్. ౨౫

తరువాత, తరువాత.

మాధ:-తరువాత వక్కడ,

[illegible] కనుబొమలం గదల్చిమును ♦ గాంచినవారును బోలెజాణలా
వరిత సఖీజనంబు "లల ♦ వాఁడెనుమీ యిటనున్నవాఁడ" టం
చనుగతి నన్నుజూచిమతి ♦ యట్టె సుధామధురస్మితంబులిం
పొనరఁగఁ జూచుకొఁదొడగి ♦ రొండొరులం గనుగంటి చూపులన్.

మక:-(తనలో) ఎట్లానవాలు పట్టిరి?

మాధ:-పిమ్మటఁ గంకణావళులు ఘల్లు ఘల్లుమన లయానుసారముగా హస్తపద్మముల నప్పళించి చప్పటులు చఱచుచు బెదరిపాఱు రాయంచల తెఱంగున నడుగులిడునప్పు డందంపు గిలుకుటందెయల సంగతులు గ్రందుకొని గణగణ మ్రోగు గంటల యొడ్డాణములతో వాసిలాడ నా చెలికత్తెలో య్యారములుమీఱ గిలుక్కున మరలి "యేమి భాగ్యమమ్మ! యే అమ్మగారికొరకో అయ్యాగా రొక్కరిక్కడనే యున్నారు" అనియాచిన్నదానితోఁ బలుకుచు నావంకఁదమ చూపుడు వ్రేళ్ళతోఁ జూపించిరి.

మక:-ఇది నిశ్చయముగాఁ బ్రథమానురాగమునకు నిదర్శనము.

కల:-(సమీపింప వచ్చుచు) వీరిప్పుడు మనోహరముగా నొక స్త్రీ కథ చెప్పుకొనుచున్నారు.

మాధ:-

మ. వెలికింబంపుచు ధైర్యసంపద, విజృం ♦ భింపింపుచున్ విభ్రమం
బులు, గాటంబగు సాత్త్వికంపువికృతిం ♦ బుట్టించుచున్, వాక్కులం
దెలుపన్ రాక, విచిత్రమై పరఁగి, యిం ♦ తింబూనె నయ్యంతలో
పలనాచార్యక మేదియో మదన సం ♦ బంధంబుగా బల్విడిన్. ౨౭

అటుపిమ్మట,

చ. కలయఁగఁ జూచునప్పుడు వి ♦ కాసముదాలిచి, వింతగొల్పుటన్
నిలుకడఁ బొల్చి, గాగరస ♦ నిర్భరతంగని, భ్రూవిలాసముల్
గలిగితనర్చి, మూఁతగొని ♦ క్రమ్మఱిసూచిన జంకివెక్కసన్
మలఁగిచెలంగు చూపులకు ♦ మాటికినన్ గుఱిఁజేసి వెండియున్. ౨౮

ఉ. అల్లనవ్రాలి, సిగ్గుగొని ♦ నట్టులు వెక్కసుఁ దగ్గి, భావమున్
వెల్లడిసేయుచుం, జెలిమి ♦ నించుచు, నిశ్చలతం జెలంగుచున్

మెల్లనఁ దారి, విస్మయము ♦ మీఱఁగ రెప్పల విప్పనొంది, కం
గల్లు కటాక్ష వీక్షణలఁ ♦ జేడియ దిక్కులకే యున్న సోమనం
స్థలహారిఁ జేఁ, దూఁట్లు గాచి ♦ యుంచెను, దీర్చెన, పెల్లగించెనున్.

నేను నా స్నేహానుమును బ్రకటించుచుండిన యా సర్వాంగసుందరి సన్నిధానము కారణముగా లోఁబడినవాఁడ నైనను గుట్టు చెడకుండుటకై మొదలు పుట్టిన పొగడదండ నెట్టకో త్తుపముట్టించితిని. అంతటఁ గంచుకి జనంబులు ఛత్త్రములుదాల్చి మొత్తములుగట్టి వెంబడింప నా చంద్రవదన యాఁ చేనుఁగు నెక్కి నగరమార్గమలంకరించెను.

చ. చనుచు ననుంగనుంగొనను ♦ సాకె కుమార్త్మద వెట్టునప్పుడా
ననమపవృత్తిప్పంతెనలి ♦ నప్రతి మన్మహీ యుంపఁగాఁగడుం
దనరి విశాలలోచన సు ♦ ధా విషదిగ్ధకటాక్షమొందు గ్ర
న్ననఁ బరఁగించె గాటముగ ♦ నాటుచు నాహృదిడుస్సిహాలఁగన్. 30

అది మొదలుకొని,

ఉ. ఇంతని యెన్నరాదు, మఱి ♦ యిట్టిదటంచు వంచింపరాదు, గా
దింతకు నెన్నఁడేననుభ ♦ వించినదైనఁ, జెడన్వివేక మ
త్యంత విమోహదుర్విషయు ♦ మాచు వికారమదేదియో యిటుల్
స్వాంతము నెంతయుంజడిమ ♦ కగ్గముచేసి తపింపఁ జేసెడున్ 31
మఱియు,

చ. స్ఫురణము లేద యొట్టెదుటఁ ♦ బొల్చెడివస్తువునందునుం, గడుం
బరిచితమైనదే స్మృతివి ♦ పర్యయమై యొకలాగుఁదోఁచెడున్
మఱిమఱిఁ బండువెన్నెలను ♦ మంచుఁగొలంకున ముంచియెత్తినం
దఱుఁగదు తాపమేమియు, మ ♦ నంబుఁ జలించి పరిభ్రమించెడున్.

కల:-(తనలో) ఇతని హృదయమును దూరగొన్నది నిశ్చయముగా మాలతియే కావలయును.

మక:-(తనలో) ఓహో! సుతిమించి రాగమునఁ బడుచున్నది. ఇప్పుడు చెలికాని నేమని సంబాళింతును?

చ. మదనుఁడు నిన్ను సాహాక్షర ♦ మున్నెనఁజేయక యుండుఁగాక! నిన్
గదియవుగాక కల్మషవి ♦ కారము! అందిటు లెత్తి వేఁడెదో
వాదన్యులైనా యమునుఁ ల ♦ మోహమున్నిన్నను జాగరూకుఁడై
వదలక కాముఁడుంగ నవ ♦ వంబయి యూరక మికనూళతోన్. 33.

(ప్రకాశముగా) వయస్యా! యామె యన్వయనామధేయముల నెరుంగుదువా?

మాధ:-మిత్రుఁడా! వినుము. అట్లాచిన్నది చెంగున గున్నపై నెక్కినప్పుడే గుంపుగూడిన యామె చెలికత్తెలలోనుండి యొక్క వారవనిత వెనుకఁ దగ్గి పూలుగోయు నెపంబునఁ గ్రమక్రమంబుగా నన్ను డాయవచ్చి సిగను బూలదండ సవరించుకొనువంకతో నాకుఁ జేతులు మోడ్చి "మహాభాగ! సుశిక్షితమయిన గుణములుగలదగుటచే నీకూర్పు మిగుల రమణీయముగానున్నది. ఈ మన్మథబాణముల వ్యాపారము చిత్రమై క్రొత్తగా నుండుటచే నిందు మాభర్తృదారికకుఁగూడ వేడుకగా నున్నది. రసికులయినవారనేర్పు లెప్పుడును మెప్పొందవలయునే కాని వ్యర్థములై యుండఁగూడదు. కలకంఠకంఠులకుఁ గంఠాభరణమై శోభింపఁదగిన మణిహారము చిలుకకొయ్యను వ్రేలియుండఁదగునా? కాబట్టి యీ పొగడదండ యామె పొగడదండ యనఁదగియుండును," అని నన్నుఁగూర్చి పలికెను.

మక:-ఓహో! యేమి జాణతనము!

మాధ:-తరువాత నేనడిగినమీఁద నా వారకాంత యాచిన్నది మంత్రి భూరివసువుగారి కొమార్తెయనియు, పేరు మాలతియనియు, తా

నామెకుఁ బ్రేమాస్పదురాలైన లవంగికయను ధాత్రేయి (దాదికూఁతుర) ననియుఁ జెప్పినది.

కల:- (సంతోషముతో) మాలతియేనా? అటులయిన నిదిమాకందఱకుఁ గావలసినదే. భగవంతుఁడైన కామదేవుని సంకల్పముల కదృష్టముగూడఁ దోడుపడుచున్నది.

మక:- (తనలో) ఆమాత్యభూరివసుపుకొమార్తె యగుటచేతనే మిక్కిలి మాననీయురాలని వప్పుట కామె యనుమానములైన యితరగుణములను తక్కువపఱచుటయు. ఇంతేగాక భగవతియైన యీ కామందకి "మాలతి! మాలతి" యని చెప్పకొని యెంతసంతోషించుచుండును! ఆమెను నందనున కిచ్చి పెండ్లిచేయవలసినదని రాజడుగుచున్నట్లు కింవదంతియు గలదు. (ప్రకాశముగా) తరువాత,

మాధ:- ఆమె నన్ను బ్రతిమాలి మీఁద చేతియున్న పొగడమాలికను బుచ్చుకొమ్మని యామెకిచ్చితిని. గ్రుచ్చునప్పుడు ధ్యానముచేయు మాలతిముఖముమీఁదనే యుండుటచే నడ్డదిడ్డముగా రచియింపఁబడ్డ యీ వకుళమాలిక నేదో యొక యపరూపవస్తువని వలెనేచూచి మహాప్రసాదమని పుచ్చుకొని యా వారసుందరి, వేడుక చూచి గుంపులుగూడి మరలిపోయెడి పురజనుల సందడిలో నదృశ్యురాలు కాఁగా నే నిక్కడకు వచ్చితిని.

మక:- వయస్యా! మాధవా! నీవుచెప్పిన వృత్తాంతమును బట్టి యీ మాలతి తనవలపెల్ల నీమీఁదనే నిలిపినట్లు స్పష్టమగుచున్నది. ప్రాగనురాగ సూచకముగాఁ గపోలతలము వెల్లఁబాఱుటయు నీ నిమిత్తమే. నిన్నెక్కడ జూచినదో కాని చూచినది. కులశీల గుణగణోపేతలగు తాదృగ్భాగ్యవతులకుమనస్సొకచోటను దృష్టివేఱొకచోటను దగిలియుండవు. ఇంతేగాక,

ఉ. తొయ్యలి నీపయిన్వలపు ♦ తొత్తెనెనిల్పినదాని చిన్నెలా
నొయ్యనఁదత్సఖీజనము ♦ లొండొరులుమ్ములఁజూచుకొంచొగిన్

"అయ్యయొకండెవండో యొక ♦ యమ్మకునై యిటనున్నవాఁడ" టం
చయ్యల నాగనాడుటయు ♦

మాధ:- ఇంకొకటి?

మక:- ♦ అల్లలవంగిక వౌఘలోక్తులం. ౩౮.

కల:-(చేరవచ్చి) ఇదియొకటిగూడ [చిత్రపటమును జూపుచున్నాడు.]

మాధ:—మక—[చూచుచున్నారు.]

మక:-ఇది మాధవునిరూపమే! యెవరువ్రాసినారు?

కల:-ఎవరు వీనిహృదయమును దొంగిలించినారో.

మక:-మాలతియేనా?

కల:-మరేమి?

మాధ:-చెలికాఁడా! మకరందా! నీవు చేసినయూహ యిప్పుడు సరిగానే యున్నది.

మక:-నీకిది యెట్లు లభించినది?

కల:-లవంగిక మందారికచేతి కిచ్చినది. మందారిక నాచేతికిచ్చినది.

మక:-మాధవుని రూపమును లిఖించుటయందు మాలతి యుద్దేశ మేమైయుండినట్టు నీతో మందారిక చెప్పినదో చెప్పుము.

కల:-ఉత్కంఠావినోదనమని.

మక:-మిత్రుడా! యింక నూరటనొందుము.

ఉ. వెన్నెలమాడ్కిఁజూడ్కికిని ♦ వేడ్కయొనర్చెడు నీకుఁగాంతయుం
బున్నముసేసి పుట్టితివి ♦ ముద్దియకీప్సిత బంధబంధువై
కన్నియతోడి సంగమము ♦ గల్గుటకోసఖ! యింకసంశయం
బున్నదె? యవ్విధిస్మరులె ♦ యొద్దికమైఁ గృషిసేయుచుండఁగా ౩౯.

నిన్నిట్లు మరులుకొలిపి వికారముల పాలుచేసిన యా సుందరాంగి రూప మిందు వ్రాయుదము. చూతము.

మాధ:-మిత్రునికోరిక యెట్లో యట్లే [కలహంసునితో] కలహంసా! ఉపకరణములను దెమ్ము.

కల:-[ఇచ్చుచున్నాడు.]

మాధ:—(వ్రాయుచు) మిత్రుఁడా! మకరందా!

చ. వెడలెడి బాష్పపూరమది ♦ వీక్షణపంక్తి ననుక్షణంబుఁగ
ప్పెడుఁ, బడఁతిన్ మన్నిలుప ♦ వేగనొడల్ జడిమంబుగొంచు వ్రా
న్వడియెడు, వ్రాయఁబూనుకొనఁ ♦ బాణియుఁ బోనచెమర్చియుంతయున్
వడఁకెడియంగుళుల్ గలిగి ♦ వర్తిలుచుండె నఁకేమి సేయుదున్. ౩౭

అయినను పట్టిపట్టి వ్రాయుచున్నాను. (అని యెట్టకేలకు వ్రాసి చూపుచున్నాఁడు.)

మక:—(చిత్రమును బరిశీలించి) బాగున్నది. నీ యనురాగమునకుఁ దగినట్లు లిఖించితివి. (సంతోషముతో) ఇదిగో పద్యమునుగూడ వ్రాసితిని.

“చ. ప్రకృతి మనోహరంబులగు ♦ రాజకళాది సమస్త వస్తువుల్
సుకరగతిన్ మదన్యులను ♦ జొక్కఁగఁ జేసినఁ జేయునేమొ? యీ
వికచపయోజ లోచనను ♦ బ్రీతిమెయింగనఁగంటి, జన్మసా
ర్థకముఁగ నాకదే ఘనత ♦ రంబగు నుత్సవమా జగంబునన్.” ౩౮
(అని చదువుచున్నాఁడు.)

మందా:—(ప్రవేశించి) కలహంసా! కలహంసా! దొంగా! దొంగా! అడుగుజాడనుబట్టి పట్టుకొంటిని. (మాధవ మకరందులనుజూచి సిగ్గుతో) ఆ మహానుభావులుగూడ నిక్కడనే యున్నారు. (సమీపించి) దండములండి!

ఉభయులు:—మందారికా! పనిమీఁద వచ్చితివి. రమ్ము. కూర్చుండుము.

మందా:—(కూర్చుండి) కలహంసు నడిగి చిత్రఫలకమును దీసికొని పోదమని వచ్చినాను.

కల:—ఇదిగో పుచ్చుకొనుము.

మందా:—ఎవరు ఎందుకొఱకు ఇందు మాలతిని లిఖించినారు?

కల:—మాలతి నెవఁడని ఎందుకొఱకు లిఖించినదో?

మందా:—(సహర్షముగా) అదృష్టవశమున బ్రహ్మదేవుఁడు చేసినకు ఫలము తరుణమందే కలుగుచున్నది.

మక:—సఖీ! మందారికా! యీ వస్తువువిషయమున, ఈ నీ ప్రియుఁడు చెప్పిన దట్టిదేకదా?

మందా:—మహాభాగా! అట్టిదే.

మక:—ఇంకొకటి, మాధవుని మాలతి ముందెక్కడఁ జూచినది?

మందా:—మేడమీఁది కిటికీలోఁ గూరుచుండి చూచినదని లవంగిక చెప్పినది.

మక:—సరే! నే ననుకొన్నట్టే. మేము మంత్రిగారి వీధినిఁ బెక్కుమాఱులు పోవుచుందుములే!

మందా:—మహాభాగ! అనుజ్ఞ యైనయెడల కామదేవునియొక్క యీ విలసితమంతయు నిప్పుడు వెళ్ళి ప్రియసఖియైన లవంగికకుఁ జెప్పుచున్నాను.

మక:—ఇంతకన్న సమయములేదు. పోయి నీవుచెప్పవచ్చును.

మందా:—(చిత్రపటమును బుచ్చుకొని నిష్క్రమించుచున్నది).

మక:—వయస్యా! మధ్యాహ్నము కావచ్చినది. రమ్ము ఇంటికే పోదము. (ఇద్దఱును లేచి యిటునటు నడచుచున్నారు.)

మాధ:—ఇట్లాడు,

చ. సరసిరుహాక్షికన్నులకు ♦ సల్పుచుఁగూడ మేలంగురొక్కపుం
దెలివలు నేర్పువిరాజిల్లు దమ ♦ నిద్ధపుఁజెక్కులఁ గుంకుమంబుతో
సూరుపుగ దిద్దికొన్నయాల ♦ ప్రొద్దుటిపత్రవిచిత్రవైఖరుల్
గరఁగెడునంచు చింతచెదను ♦ గ్రమ్మ వెసందిగ జాఱుచెమ్మటన్. ౩౯

మఱియు,

ఉ. కుందలతావితానవ ♦ కోమలసూనముల సీమలందుని
ష్యందమరంద బిందువుల ♦ సాంద్రసుగంధము లందికొన్న యో
మందసమీర! యూనతెస ♦ మంజసగాత్రిని నాతిచంచలా
క్షిందగఁ గౌఁగిలించుచుసు స్పృ ♦ శింపుమి నాయఖిలాంగకంబులన్.

మక:—(తనలో)

తే. గీ. మారుడఁ నివార్యుఁడైసుమ ♦ మాన దేహు
నెట్లు బాధించుచున్నాఁడో ♦ కృపదొఱంగి;
తొలుత నేత్రదోషవివర్త ♦ కలితమగుచుఁ
గలభమును దీవ్ర *కూటపా ♦ కంబువోలె. ౪౦

కాఁబట్టి మా కిప్పట్టున భగవతి కామందకియే శరణము.

మాధ:—(తనలో)

తే. గీ. విచ్చు పొందామరవనీడు ♦ వచ్చు ముద్దు
మొగము నావంకఁ ద్రిప్పిన ♦ మదవమిన్న
కానఁబడెడు నాకు విరక్తి ♦ మానయగుచుఁ
నీవ, లావల, లో, వెలి ♦ నెల్లయెడల. ౪౧

---

* గజజ్వర విశేషము.

(ప్రకాశముగా) వయస్యా! నా కిప్పుడు,

చ. జ్వా మదిరేక్షణయో విరహుఁ ♦ బాసి [illegible] వేఁచి [illegible] దమున్
స్మ[illegible]ణము దగ్గియుం[illegible] ♦ [illegible]హావ[illegible]బున నిం[illegible]యుంబులుం
గరమభిలాషఁ జెందిమఱిఁ ♦ [illegible]గను[illegible]చుచున్న నాహృదం
తరము జ్వలించెదున్ మఱి[illegible] ♦ దన్మయతన్ భజియించుచుండెదున్.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

ప్రథమాంకము సంపూర్ణము.

—o—

మాలతీమాధవము

ద్వితీయాంకము

ప్రథమరంగము—మాలతీగృహము.

(తరువాత నిద్దఱు చేటికలు ప్రవేశించుచున్నారు.)

ప్రథ:—సఖీ! సంగీతశాలదగ్గఱ నవలోకితతోఁగూడి భగవతి కామందకి యేమో యాలోచించుచున్నది!

ద్వితీ:—చెలీ! మాధవుని వేడుక చెలికాఁడైన మకరందుని వలన మదనోద్యానమందు నడచిన గూఢవృత్తాంతమును దెలిసికొన్నదై యిప్పుడు భగవతి యమ్మాయిగారినిఁ జూచు కోరికతో నామె యేమి చేయుచున్నదో చూచిరమ్మని యవలోకితను బంపినది. అంతలో నేనామె కెదురుపడి "అమ్మాయిగారు లవంగికతో నేకాంతమున్నార"ని చెప్పితిని.

ప్రథ:—పొగడపూవులు గోసితెత్తునని లవంగిక మదనోద్యానములో వెనుకఁబడ్డదే! తిరిగి వచ్చినదా?

ద్వితీ:—రాకేమి! అమ్మాయిగారామె వచ్చుచుండుటను దూరమునుండి చూచి యెదురేగి చేయిపట్టుకొని పరిజనులెవ్వరును లేని తనమేడమీఁది ప్రక్కగదిలోనికిఁ దోడుకొనిపోయినది.

ప్రథ:—సరే చెప్పెడిదేమి? ఆ మహానుభావుని వృత్తాంతమడిగి తెలిసికొని వినోదించుచున్నది.

ద్వితీ:—(నిట్టూర్పుపుచ్చి) ఆమె యూఱటనొందుట యెక్కడిది? తోఁటలో మాధవుని నావిధముగాఁ జూచియున్నపిదప నామె యనురాగ

మునకు మేరయేయుండదు. పయిగా భర్తృదారికను నందనున కిమ్మని మహారాజుగారు కోరఁగా ఆయనతో మంత్రిగారీ యుదయమే యిట్లు మనవి చేసినారు.

ప్రథ:—ఎట్లు?

ద్వితీ:—దమపిల్లదానివిషయములోఁ దమచిత్తమని. అందుచేత నీ మాధవానురాగము మాలతి కామరణాంతము హృదయశల్యమై పీడించునని భావించుచున్నాను.

ప్రథ:—ఈ విషయమున భగవతి తనమాహాత్మ్యము నించుక ప్రకటన చేయకుండునా?

ద్వితీ:—ఓసి యెందుకే యీ మాటలు? రావే పోదము.

(ఇద్దఱు నిష్క్రమించుచున్నారు.)

—O—

(ప్రవేశకము)

(తరువాత మాలతియు, లవంగికయు నుపవిష్టలై ప్రవేశించుచున్నారు.)

మాల:—సఖీ! తరువాత, తరువాత.

లవం:-తరువాత నా మహానుభావుఁడీ వకుళమాలిక నిచ్చినాఁడు. (ఇచ్చుచున్నది.)

మాల:-(మాలికఁ బుచ్చుకొని సంతోషముతోఁజూచి) చెలీ! యీ కూర్పుగుదుదిగుడుగా నున్నదే.

లవం:-అట్లుండుట నీదే యపరాధము.

మాల:-అదెట్లు?

లవం:-ఆ శ్యామలాంగుని కట్లు హస్తవికలత్వము గలిగించినవా రెవరని?

మాల:-చెలీ! లవంగికా! నీ వెప్పుడు నిటువంటి యూరడింపుమాటలే చెప్పుచుందువుగదే?

లవం:-చెలీ! నే నేమంటిని? మలయానిలమునకుఁ జలించు తెలిదమ్మి రేకులవలెఁ గెంపు మీఱినవియు, నిన్నుఁ జూచుటచేఁ గలిగిన యాకాంక్ష వికారమును గప్పిపుచ్చు కోరికతో సగము కూర్చి నిలిపిన పొగడదండపై సప్రయత్నముగా దృష్టి నిలిపినప్పుడు విప్పునొందినవియు, నగు కన్నులతో నిన్నతఁడు వెల్లివిరిసిన యాశ్చర్యరసముచే నిశ్చలములై నిడుపలైన లోచన ప్రాంతముల నరికట్టినట్లొప్పు భ్రూలతికలవికాసముచే మన్మథబాణసంరంభమును దెలియఁజేయుచుఁ గడునాదరముగాఁ జూచుచుండ నతనిని నీవే చూచితివిగాదా?

మాల:(లవంగికను గౌఁగిలించుకొని) చెలీ! యెంతనున్నవారిని చిటికెలో భ్రమింపఁజేసెడి యీ విలాసము లాతనికి సహజములే యేమో! అట్లు గాకున్నఁ బ్రియసఖి యూహించినట్లే.

లవం:-(నవ్వి యసూయ నొందినదానివలె) అప్పుడు నీవును నీకు నీవే అంగులేకుండనే యాటాడినావు.

మాల:-(సిగ్గుపడి నవ్వి) తరువాత. తరువాత.

లవం:-తరువాత జాతరఁ జూచి యిండ్లకు మరలెడి పౌరజనుల సందడిలో వాఁ డదృశ్యుఁడు కాఁగా నేను మందారికయింటికి వచ్చితిని. ప్రొద్దుట దాని చేతికి చిత్రఫలక మిచ్చితినికదే!

మాల:-ఎందుకో అను?

లవం:-మాధవుని యనుచరుఁడైన కలహంసుఁడు దానియందుఁ దగిలియున్నాఁడు. కాఁబట్టి యతని కామె చూపించఁగలదని. అంతట మందారిక నా కొక ప్రియము చెప్పినది.

మాల:-(తనలో ఆనందముతో) కలహంసుఁడును తన యజమానునకా ప్రతిచ్ఛందకమును చూపఁగలఁడు. (ప్రకాశముగా) చెలీ! యేఁటి ప్రియము చెప్పినదంటివి?

లవం:-ఇదిగో నీకు సంతాపము కలిగించి తాను సంతాపమునొందుచు దుర్లభములైన కోరికల కవకాశమిచ్చి సహింప నలవికాని యలజడిచే సలసల మఱుఁగుచున్న తన హృదయమున కొక్కించుక సేపూఱట గలిగించుకొనుటకై యతఁడు లిఖించిన నీ ప్రతిచ్ఛందకము. (చిత్తరువును జూపుచున్నది.)

మాల:—(సంతోషముతో నూర్పుపుచ్చి, తదవుచూచి) అయ్యో! యిప్పుడు సైతము నాహృదయమున కూఱట గలుగకున్నది. ఈ యూఱట నిజమైనదని నమ్మవచ్చునా? ఇదిగో నిక్కడనేమో వ్రాయఁబడియున్నది. (అని "ప్రకృతిమనోహరంబులగు" అను పద్యమును జదివి యానందముతో) మహాభాగ! నీ వాఙ్మాధుర్యము నీకే తగును. ఇంక నీ దర్శన మప్పటికి మనోహరమైనను దీర్ఘమైన దుస్సహసంతాపమును గలిగించుటచే తుదకు దారుణమైనదిగా నుండును. నిన్నుఁ జూడని స్త్రీలును చూచి మమతనొందని స్త్రీలును ధన్యాంద్రుగదా!

లవం:-చెలీ! యీప్రకారముగానైనను నీకూఱటగలుగదా?

మాల:-చెలీ! యేప్రకారముగ?

లవం:-ఎవనినిమిత్తమై తొడిమె పట్టువిడిచిన యశోకపల్లవమువంటి హృదయమును, వాడిపోయిన విరజాజిపూవువంటి సుకుమారమైన శరీరమును ధరించిన నీవును మన్మథునిచేఁ గృశియింపఁజేయఁ బడుచున్నావో, అతఁడును భగవంతుఁడైన కుసుమాయుధునివలన సంతాపముయొక్క దుస్సహత్వ మిట్లుండునని తెలిసికొనుచున్నాఁడు.

ద్వితీయాంకము

మాల:- చెలీ! ఆ మహానుభావుఁ డీ బాధ లేవియు లేక సుఖముగ నుండుఁగాక! ఇఁక నా కూటమి గలయుట యసంభవము. (అని కంటఁ దడివెట్టి)

ఉత్సాహ.

వింతలేక విసరుపోలె ♦ విరియుఁ బాఱితీవ్రమై
కెరలి ధూమరహితమైన ♦ కీలిఁబోలి మండుచున్
జ్వరముపోలె సదయువసులఁ ♦ బరమధించు నీవ్యథం
దమె తొలంచినన్నుఁ బ్రోవఁ ♦ దల్లియేని దండ్రియేన్. ౧

లవం:- చెలీ! అది యట్టిది. స్నేహసమాగమములు ప్రత్యక్షమందు సౌఖ్యదాయకములును పరోక్షమందు దుఃఖదుస్సహములును నై యుండును. ఒక్కమాటిట్లు మేడమీఁది సోరణగండినుండి వానిం జూచినంతమాత్రముననే నీవు నిండుచందురు పండువెన్నెల నిప్పులగుండమై యుండెనే! నీ శరీరావస్థ చూడఁగా క్రూరుఁడైన యా కామదేవుని బారికిఁ దప్పి బ్రతికి బైటఁబడుదువో లేదో యని సంశయింపవలసివచ్చెనే! ఇంకను నేఁటి వాని సవిశేషదర్శనముచే నీవు సంతాపము దురంతముగా నుండునని నేను చెప్పవలయునా? కాఁబట్టి ప్రియసఖీ! దుర్లభవిషయమైన మనోరథము నీడేర్చుకొనుటయే శ్లాఘనీయము. ప్రపంచమందలి ప్రాణికోటికెల్లను అట్టి మనోరథము తుల్యగుణానురాగమైన వల్లభసమాగమమని మేము తలంచుచున్నాము.

మాల:- ఓసీ! మాఁటి కెట్టులైనను బ్రతికినఁ జాలునని ప్రేమకొలఁది నిట్లు తెగువను బోధించుచున్నావు. నా జోలికిరాకు పొమ్ము. (అని కంటఁ దడివెట్టి) నిన్ననవలసిన పనియేమి? నేనే హృదయమునుండి సారెసారెకుఁ బాఱు నంకించు ధైర్యము నెట్టెటో బలవంతముగాఁ జిక్కఁబట్టి తుదకు గుట్టుచెడి సిగ్గువిడిచినదాననైనాను. కాఁబట్టి ప్రియసఖీ!

కవిరాజ విరాజితము.

గగనమునం బ్రతిరాత్రియుఁ జందురుఁడు ♦ ఖండకళంగొని వెల్గఁగ ని
మ్మెగసి మరుండుడు హింసఁగ నిమ్మఁక ♦ మృత్యువు దక్కమసేమియగున్
సుగుణుఁడు దండ్రియుఁ బావని తల్లియు ♦ శుద్ధకులంబును బుట్టుకలై
తగియెడు నాకిఁక జీవితము న్మఱి ♦ తండును గాఁ బోకయుంచుకయున్. ౨

లవం:-(తనలో) ఇప్పు డేమిబుద్ధి?

ప్రతీహారి:-(ప్రవేశించి) ఇదిగో మహానుభావురాలు కామందకి.

ఉభయులు:-ఏమి భగవతియా?

ప్రతీ:-అమ్మాయిగారిని జూడఁగోరి వచ్చినారు.

ఉభ:-అటులయిన నాలస్య మెందుకు?

ప్రతీ:-(నిష్క్రమించుచున్నది.)

మాల:-(చిత్రపటమును దాఁచుచున్నది.)

లవం:-(తనలో) సమయమునకు వచ్చినది.

(అప్పుడు కామందకియు అవలోకితయుఁ బ్రవేశించుచున్నారు.)

కామం:-మేలు! మిత్రుఁడా! మేలు! భూరివసూ! "తమపిల్లదాని విషయములోఁ దమచితమని యుభయలోకములకు విరుద్ధము గాకుండు నట్లుగాఁ బ్రత్యుత్తరమిచ్చితివి. ఇంతేగాక యిప్పటి మదనోద్యాన వృత్తాంతమును బట్టి దైవముకూడ ననుకూలుఁడుగా నున్నట్లు యోచించుచున్నాను. వకుళావళీ చిత్రఫలకముల యిచ్చి పుచ్చుకోళ్లును అత్యద్భుతమైన యొక యుల్లాసమును గలిగించుచునే యున్నవి. అవును వివాహతంత్రమందుఁ బ్రధానశోభనము పరస్పరానురాగమే. ఈ యర్థమున నంగిరసుఁడుగూడ నిట్లు చెప్పుచున్నాఁడు. "యస్యాంమనశ్చక్షుషోర్నిబంధస్తస్యామృద్ధిః" అని.

అవ:-ఇదిగో మాలతి.

కామం:-(చూచి)

చ. పలుచన(బా సె సంగములు ♦ పైపై లూడ్చిన సుంటికం బపుం
జోగిమీ సె, నొంటికళ ♦ నిండు చంద్రుని మూర్తివోలె న
త్యులనుచరించుచు ♦ సురాగ ♦ భూరి గాహావి
వ్యాకులయా నీకపాం ♦ పమా ♦ క్షీణ మోదముల్. ౩

మఱియు,

చ. ... మదివ్యా ... ♦ ... ప్యామము ... నీ
... వమనోహా ... ప్రా ♦ మా ... వైశ న
... యి ♦ ... త్రు ... నాశ్రిటునస
ము డెం ... కారము శోభ బెం ... ౪

నిశ్చయముగా నీమె యొక్క ము మనసకు ప్రాప్త ప్రియసమాగమము ననుభవించుచున్నది. ఏమనగా,

చ. ప్రిదినసీకర ం, దమి ♦ ... డీమోపి ..., దో ... పాదమున్,
గదిగానుస్వేదము ం, దని ♦ ... ంటి ... పులంస
... డి ... మా ... పా ... జను ♦ ... త్తి ... డిపాటు, ... లం
జట్టబడ ... చు నీగి ... ♦ పాలు మూర్ఛయు జేసెన్యామున్. ౫

ఆ ... శ ... ము ... మెయుంపు ... చరించుచున్నవి. (సమీపించుచున్నది.)

లవం:-(మాలతిని చేతితో(దట్టుచున్నది.)

మాల:-భగవతికి వందనము చేయుచున్నాను.

కామం:-భాగ్యజన్మ మెత్తినఫలమును బడయుదువుగాక!

లవం:-ఇదిగో పవిత్రాసనము. (అందఱు(గూర్చున్నారు.)

మాల:-భగవతికిఁ గుశలమా?

కామం:-(నిట్టూర్పువుచ్చి) కుశలముగానే యున్నది.

లవం:-(తనలో) కపటనాటకము యొక్క ప్రస్తావన యారంభమై నది. (ప్రకాశముగా) భగవతి కిప్పుడు బాష్పభారముచే డగ్గుత్తికపడిన కంఠములోఁ దగులుకొని మాట యొక్కటైనఁగాని పైకి రాకయున్నది. ఇంత యుద్వేగమునకుఁ గారణమేమై యుండును!

కామం:-చీఁకుబొంతకుఁ దగని యీ పరిచయమే.

లవం:-అది యెట్లు?

కామం:-ఓసి నీవును దెలియకున్నదా!

క. మదనుని విజయాస్త్రంబీ
సుదతిశరీరంబు సహజ ♦ సుభ విలాసా
స్పదము గుణహీనవరసం
ప్రదానమున వెరతుగుణము ♦ ఫలమగునంచున్.

మాల:-(వెలవెలపోవుట నభినయించుచున్నది.)

లవం:-ఇది నాకుఁ దెలియును. రాజనిర్బంధముచే మాలతిని నందనున కీయ నిశ్చయించినాఁడని జనులందఱు భూరివసువుగారి నీసడించుచున్నారు.

మాల:-(తనలో) నాతండ్రి నన్ను రాజున కెట్లు బలియిచ్చు చున్నాఁడో!

కామం:-ఆశ్చర్యము!

చ. సరియని దీనికింగుణవి ♦ చారము సేయక పూనుకొన్నవాఁ
డరయఁగ వక్రనీతినిపు ♦ ణాత్ములకున్నె యపత్యమోహముల్?
మఱియుచుఁ గూఁతునిచ్చికడు ♦ ముద్దుగఁబెండిలిఁజేసిపూజ్యుఁడౌ
నరపతి నర్మమిత్రుఁడగు ♦ నందనుసఖ్యముఁ గోరఁబోలెడున్.

మాల:-(తనలో) తండ్రిగారికి రాజారాధనమే ముఖ్యముగాని మాలతి గాదు.

లవం: _ భగవతి సెలవిచ్చినట్లే. అలాగే కానియెడల యౌవనము జాఱినవాఁడును, కురూపుఁడును నైన యీ వరుని విషయమున నమాత్యుఁడేల శంక సేయఁడు?

మాల: - [తనలో] అయ్యో! మందభాగ్యురాలను. నా కనర్థము చేరువై వజ్రపాతమువలెఁ బడ మొత్తుచున్నది.

లవం: - కాఁబట్టి తల్లీ! భగవతి! యనుగ్రహించి మా ప్రియసఖి నీజీవన్మరణమునుండి రక్షింపుము! నీకుమాత్ర మీమె కూఁతురుగాదా!

కామం: _ ఓ సుశీలురాలా! యిందు భగవతి యేమిచేయఁగలదు? సాధారణముగా కన్యకలకు తండ్రియు, దైవమునుగదా రక్షకులు! దుష్యంతుని విశ్వామిత్ర పుత్రికయగు శకుంతలయు, పురూరవుని నూర్వశియను నచ్చరయుఁ గోరి పెండ్లాడిరని పురాణవేత్తలు చెప్పుదురు. వాసవదత్త తండ్రి తన్ను సంజయున కీయ నిశ్చయింపఁగా తాను స్వయముగా నుదయన మహారాజును వరించినట్లున్నది. కాని అవియెల్ల సాహసప్రాయములగుటచే నుపదేశింపఁబడఁదగినవి కావు. సమస్తవిధముల,

చ. ఇనునకుఁ దాఁబ్రియుండును సు ♦ హృత్తును మంత్రియునై వరించున
దనునకుఁ గార్యమెంచినిజ ♦ నందనినిచ్చి కరంబుస్వస్థతం
గనియెదుఁగాక మాత్యుఁడికఁ ♦ గాంచిననెగ్గు జనించురాహుతో
సెనసిన చెంద్రరేఖవలె ♦ నీసతియాతని చెట్టఁబట్టెడున్. ౮.

మాల: - [తనలో] హా! తండ్రీ! నీవుగూడ నిది నాకుఁ గూడదనక కేవలము భోగతృష్ణకు లోనయినాఁడవు.

అవ: - భగవతి వచ్చి చాలసేపయినది. మాధవుఁ డస్వస్థచిత్తుఁడుగా నున్నాఁడు.

కామం: - ఇదిగో వెళ్లుదము. అమ్మాయీ పోయివత్తుమా?

లవం :- [జనాంతికముగా] చెలీ! మాలతీ! యిప్పుడా మహానుభావుని కులశీలాదులను భగవతి నడిగి తెలిసికొందము.

మాల: - నాకును కుతూహలముగానే యున్నది.

లవం: - [ప్రకాశముగా] ఇట్లు భగవతియొక్క వాత్సల్యమునకుఁ బాత్రుడగుచున్న యీ మాధవుఁడనువాఁ డెవఁడు ?

కామం: - చెప్పవలసినది చాలఁగానున్నది. ఇప్పు డాగాథ యెందుకు ?

లవం: - అయినను భగవతి చెప్పి యనుగ్రహించునుగాక !

కామం: - అటయిన వినుము. పురుషశ్రేష్ఠులకెల్లఁ జూడామణియై దేవరాతుఁడని విదర్భరాజు మంత్రియొకఁ డుండును. అతఁడును మీ తండ్రియు సహాధ్యాయులగుటవలన సకలలోకమాననీయ పవిత్రచరిత్రుఁడగు నా మహానుభావుని మీ తండ్రియే యెఱుఁగును.

మఱియు,

మాలిని.

వ్యతికరితసమస్తా ♦ శాంత శుభ్రోరుకీర్తుల్
వితతసుకృతిలీలా ♦ విక్రమస్థానభూతుల్
నుతమహిమసమేతుల్ ♦ భూరిలక్ష్మీనికేతుల్
క్షితితలమునఁదాదృ ♦ క్ఛ్రీయుతుల్ పుట్టుటెట్టుల్. ౯

మాల: - [సంతోషముతో] చెలీ ! యిప్పుడు భగవతి పేర్కొనిన వారినే తాఁబోలును తండ్రిగా రెప్పుడును స్మరించుకొనుచుందురు !

లవం: - చెలీ ! భగవతితోఁగూడి వా రిద్దఱు నొక గురువునొద్ద విద్యాభ్యాసము చేసిరని పెద్దలు చెప్పుదురు.

కామం: -

ఆ. గీ. ఉదయగిరినిఁబోలె ♦ నుదయించె నతనికి
స్ఫురితగుణవిలాస ♦ సుందరుండు
వరకళాన్వితుండు ♦ ప్రాణిలోచనమహో
త్సవకరుండు బాల ♦ చంద్రుఁ డొకఁడు. ౧౦

లవం: - [పెడమొగముగా] మాధవుఁ డతఁడే కాఁబోలును.

కామం: -

బాలుం డయ్యును నిల్లు వెల్వడి కళా ♦ భ్యాసంబుకై యిప్పుడీ
ప్రోలిం జేరి వసించు భాసురశర ♦ త్పూర్ణేందు బింబాననుం
బాలిం జూచెడి లోలలోచనల యా ♦ స్వాదంపు వాల్చూపులన్
మేలౌ కల్వలసోగ్గగండ్లెసఁగనా ♦ మించుంబురంబయ్యెడన్. ౧౧.

ఇప్పు డాతఁడు తన బాలమిత్రుఁడైన మకరందునితోఁగూడి నీతి శాస్త్రము నభ్యసించుచున్నాఁడు. అతఁడే మాధవుఁడు.

మాల: - [ఆనందముతో జనాంతికముగా] చెలీ! లవంగికా! వింటివా యీ భాగ్యశాలి యెంత గొప్పకులమందుఁ బుట్టినాఁడో?

లవం: - [జనాంతికముగా] మహాసముద్రమును విడిచి కల్పవృక్ష మెందుండి పుట్టఁగలుగును?

కామం: - ఓహో! యెంత ప్రొద్దుపోయినది. ఇప్పుడు,

చ. ననవిలుకాని పోరులన ♦ నంగిపెనంగి శ్రమంబు పైకొనన్
గనులరమోడ్చు చక్రమిథు ♦ నంబులు కంపిలి యప్డె మేల్కొనన్
ఘనతరహార్మ్యగర్భముల ♦ గాఢముగాఁ బ్రతినాదమిచ్చునీ
యనిభృత సాంధ్యశంఖగవ ♦ మాకసమంతటఁ బర్వుచుండెడున్. ౧౨.

మాల: - [పెడమొగముగా] నా తండ్రి నన్ను రాజునకెట్లు బలి యిచ్చుచున్నాఁడో! తండ్రిగారికి కూఁతు రేమైపోయిన నేమి? రాజారాధనమే ముఖ్యముకాని. హా! తండ్రీ! నీవును నిది నాకుఁ గూడదనక కేవలము భోగతృష్ణకు లోనయినాఁడవు. [ఆనందముతో] ఆ మహానుభావుఁ డెంత గొప్ప కులమందుఁ బుట్టినాఁడు! ప్రియసఖి చక్కఁగాఁ జెప్పినది. అవును మహాసముద్రమును విడిచి కల్పవృక్ష మెందుండి కలుగును? కానిమ్ము. వాని నింకొకసారి చూడవలయును.

లవం: - దేవీ! యీ సాలుగిండ్ల భవంతిలోనుండి పోదము.

కామం: - [పెదమొగముగా] అవలోకితా! యిప్పుడు తటస్థముగా నుండియే మాలతి విషయమున నిసృష్టార్థదూత్యమును జక్కఁగా నడిపి తద్భారమును జాలవఱకుఁ జాలకన చేయఁగలిగితిని. ఏమంటేని,

ఉ. ఎంచితి నెగ్గునందనున ♦ కించుక దండ్రిని నమ్రరామిరూ
పించితిఁ బూర్వగాథలను ♦ బేర్కొని తెల్పితి గార్యపద్ధతిన్
మంచిగ మాటవెంబడిని ♦ మాధవువంశము విద్యయుం బ్రశం
సించితి, నింకనాకునవ ♦ శిష్టముదీనిని జేరఁదీయుటే. ౧౩.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

ద్వితీయాంకము సంపూర్ణము.

—౦—

మాలతీమాధవము

తృతీయాంకము

ప్రథమ రంగము - కామందకి గృహము.

[తరువాత బుద్ధరక్షిత ప్రవేశించుచున్నది.]

బుధ: - అవలోకితా! భగవతి యెక్కడనున్నదో యెఱుఁగుదువా?

అవ: - [ప్రవేశించి] బుధరక్షితా! యెఱుఁగవాయేమి? పిండ పారణవేళను మించఁబెట్టి మాలతి ననునయించుటకు భగవతి వెళ్ళి యెంత సేపో అయినది.

బుధ: - మఱి నీవెక్కడనుండి వచ్చుచున్నావు?

అవ: - నేను భగవతి పంపఁగా మాధవునికడకుఁ బోయి యతనితో "నీవిప్పుడు శంకరపురము చేరువ కుసుమాకరోద్యానమునకుఁబోయి యందొక్క రక్తాశోకవృక్షముక్రింది పూపొదరింట వసించియుండు"మని చెప్పివచ్చితిని. అతఁడును అక్కడకు వెళ్లినాఁడు.

బుధ: - అవలోకితా! యెందుకని యక్కడకు మాధవుఁడు పంపఁబడినది?

అవ: - నేఁడు కృష్ణ చతుర్దశియని తల్లితోఁగూడ మాలతి శంకర పురమునకుఁ బోఁగలదు. పిమ్మట భగవతి మాలతినిఁ బిల్చి బిడ్డా! నీచేతులతో నీవే దేవతారాధనమునకుఁ బూవులుగోసినయెడల సౌభాగ్యము వర్ధిల్లునుజుమీయని చెప్పి యామెను లవంగికా సహితముగా నా యుద్యాన వనమునకే తీసుకొని రాఁగలదు. అక్కఁడ నన్యోన్య దర్శనము కాఁగలదు. మఱి నీ వెక్కడకు?

బుద్ధ: - శంకరపురమునకుఁ బోవుచు మన ప్రియసఖి మదయంతిక నన్నుఁగూడఁ దనవెంట రమ్మన్నది. అందుచేత నొకసారి భగవతికిఁ బాదాభివందన మాచరించి మఱి యక్కడకుఁ బోదమనివచ్చినాను.

అవ: - భగవతి నిన్నే పనియందు నియోగించినది? అక్కడి సమాచారమేమి?

బుద్ధ: - నేనును భగవతియాజ్ఞ ననుసరించి యయ్యైకథలలోఁ బెట్టి మకరందుఁ డిట్టివాఁ డట్టివాఁడని నమ్మకము పుట్టునట్లుగాఁ జెప్పి యాతని మీఁదం బ్రియసఖియైన మదయంతికకుఁ బరోక్షానురాగ మెక్కువయగు నట్లు చేసితిని. ఇప్పుడామె యాతనిదర్శనము నభిలషించుచున్నది.

అవ: - మేలు! బుద్ధరక్షితా! మేలు!

బుద్ధ: - రమ్ము పోదము.

(అని నిష్క్రమించుచున్నారు.)

ఇది ప్రవేశకము.

—౦—

ద్వితీయరంగము - కుసుమాకరోద్యానము.

కామం: - [ప్రవేశించి]

క. మునుపే వినయమునఁ దుద
యును గలదిప్పుడు మెలపున ♦ నొకకొన్నాళ్ళన్
మనసిచ్చి చెలులతోఁ బలెఁ
జనవునఁ నాతో మెలంగు ♦ సరణి గరపితిన్. ౧

ఇప్పుడు మాలతి,

ఉ. చింతిలునన్నుఁ జూచి, మఱి ♦ చెంతవసింపఁగ లంకదేఱెడున్,
మంతనమాడుఁ గాన్క లిడు ♦ మన్ననసేయును లేవఁజూచుచో
గంతునలేచి యడ్డపడి ♦ కంఠము బిగ్గగఁ గౌగిలించుకొం
చెంతయు నొట్టుఁబెట్టుకొని యిప్పుడె రమ్మని మ్రొక్కివేడెడున్. ౨

దీనియంతకును గారణము తాఁగోరుననల్ల నేఁజేయుదుననన్న నిబ్బరమైన యాశయే.

క. అన్యాపదేశవాక్య
పన్యస్త శకుంతలాది ♦ బహుపూర్వకథా
విన్యాసముచే నాతోఁ డపయిఁ
గన్యామణి యొరఁగివినుచుఁ ♦ గాంచుఁ బరాకున్. 3

కాఁబట్టి యిప్పుడు ముందుకార్యమంతయు మాధవ సమక్షమందే నడపెదను. [తెరవంకఁజూచి] అమ్మాయీ! యీలాగీలాగు.

[తరువాత మాలతియు లవంగికయుఁ బ్రవేశించుచున్నారు]

మాల:- [తనలో] నాతండ్రి నన్ను రాజున కిట్లు బలియిచ్చుచున్నాఁడు! తండ్రిగారికిఁ గూఁతు రేమైపోయిననేమి రాజారాధనమే ముఖ్యముగాని!. [కంటం దడిపెట్టి] హా! తండ్రీ! నీవును నిది నాకుఁ గూడదనక కేవలము భోగతృష్ణకు లోనయినాఁడవు. [ఆనందముతో] ఆ మహానుభావుఁ డెంత గొప్పకులమందుఁ బుట్టినాఁడు! మహాసముద్రమును విడిచి కల్పవృక్ష మెక్కడఁ బుట్టఁగలుగును? అని ప్రియసఖి చెప్పిన మాట చక్కఁగానున్నది. వాని నింకొకసారి చూచెదనుగాక!

లవం:- చెలీ! యిదిగో! తీయమామిడులపైఁ గమ్మనితేనె సోనలచే మెత్తగనానిన పూవుగుత్తులను గోరికమీఱ నారగించుచు నడుమనడుమఁ గేరనాయు కోయిలల కోలాహలముల కలికి జుమ్మని యెక్కుమ్మడిగ నా తుమ్మెలనుండి ముమ్మరముగ రేఁగి మూఁగి కెలఁచి పలుచు మొకరితుమ్మెదల సమ్మర్ధముచే స్ఫుటదళాగ్రములైన సంపెఁగపూవుల తావులకుం దావలమైనదియు, కుదురగు గొప్ప పిఱుఁదుల వ్రేఁగుచే నించుక మెల్లఁగ నూరు భారముచే నడుగులు తొట్రుపడి నడచునప్పుడు పాదమెడు చెమటబొట్ల

నెడు నమ్మతబిందువులచే నందమయిన నీమోము చందురునకుఁ జల్లని మంచి గంధమయినదియు, నగు నీ కుసుమాకరోద్యానమారుతము నిన్నుఁ గవుఁగిటఁ జేర్చుచున్నట్లున్నది. కాఁబట్టి యిందుఁ గొంచెము విహరింతము. [ఇటు నటు నడచి ప్రవేశించుచున్నారు.]

[తరువాత మాధవుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మాధ: - ఓహో! భగవతి యెదురైనదే! యిప్పుడు నాకు,

ఆ. గీ. పాలఁతికన్న మున్నుఁ ♦ పొడసూప భగవతి,
యుల్లమూర్పు పుచ్చి ♦ చల్లనయ్యె
మిడికియెండ వేఁడి ♦ మికి వృష్టికినిముందు
మెఱుపుఁ జూడ నెమ్మి ♦ దొరకుఁబోలె. ౪

అదృష్టవశమున లవంగికాసహితురాలయి మాలతియునున్నది.

తే. గీ. జాతిగల చంద్రకాంతంబు ♦ చేతఁ బర్వ
తంబునుంబోలె నాదు ♦ మనంబుకలువ
కంటిమోము చందురుకుఱం ♦ గటనుజాలు
వాఱెడు జడిమగొంచును ♦ సారెకార. ౫.

ఇప్పుడు మాలతియందము చెప్పగిప్పరాదు.

క. నలిగిన చంపకమాలిక
చెలువున వసివాడినవసి ♦ చెలియవయవముల్
వెలిగించెడు మరుమంటలు
కలిగించెడు మదికిఁజొక్కు ♦ గనఁగలఫలమున్. ౬

మాల: - చెలీ! యీగుజ్జు పొదరింటఁ బూలుగోయుదము.

మాధ:—

క, చెలిపలుకులు క్రొత్తగవిని
పులకలు మొలకెత్తనిపుడు ♦ పూని వహింతుం

దోలి మొగులు చాలుఁ గ్రొంజు
క్కలకలరుచు మొగ్గదోడుగ ♦ కడిమి బెరంగుగ్. ౭

లవం: - చెలీ ! అట్లు చేయుదము. [పూలు గోయుట నభినయించుచున్నారు.]

మాధ: - భగవతియొక్క యాచార్యక మత్యద్భుతముగా నున్నది గదా !

మాల: - చెలీ ! రమ్ము. మఱొక్కచోటఁ గోయుదము.

కామం: - [మాలతినిఁ గౌగిలించుకొని] చాలునమ్మా చాలుఁ అలసినావె

చ. పడఁతిరో ! నీకుఁ బల్కుతఁడఁ ♦ బాటొదవించెదు, నంగమంగమం
బెడు, మఱి మోముజాబిలిఘ ♦ టించెదుఁ జెమ్మటబొట్టుల, బ్రెమూ
సెదుఁ, గనుదోయి, నిట్టులిఁకఁ ♦ జెప్పెడిదేమి కుమారి ! నీయెడం
దొడఁగి ప్రియావలోకనము ♦ తోసరిగాఁ బరిఖేదమొప్పెడుగ్. ౮

మాల: - [సిగ్గునభినయించుచున్నది.]
లవం: - భగవతి శోభనము సెలవిచ్చినది.
మాధ: - పరియాచకము చక్కఁగానున్నది.

కామం: - ఒక్కమాట చెప్పవలెనని యున్నది. కూర్చుండుఁడు [అందఱుఁ గూర్చున్నారు.]

కామం: - [మాలతి గడ్డము బట్టి] కళ్యాణీ యీ చిత్రము వినుము.
మాల: - అవహితురాలనై యున్నాను.

కామం: - నీవలెనే నా ప్రేమకుఁ బాత్రమై మాధవుఁడను చిన్నవాఁడొకఁడు కలఁడని మున్నొకసారి ప్రసంగవశమునఁ జెప్పియుంటివి గదా !

లవం: - అవును జ్ఞాపకమున్నది.

కామం: - అతఁడు కామోద్యానయాత్రను జూచినదే మొదలు మిగుల వగలఁబొగులుచు నొడల సెగ పొగలెగయఁ బరవశుఁడైనట్లున్నవాఁడు. ఏమంటే,

చ. కలువల ఱేఁడునుంజెలిమి ♦ కాఁడునుగూర్పఁగఁజాలు వేడుకల్
దలఁపఁడు, లోనివెగ్గలపుఁ ♦ దాపముఁదాలిమిదూలి వెల్లడిం
జలిపెడుఁ, దొంటిప్రేంకణపుఁ ♦ జామనిచాయ మెఱుంగుమైపసల్
వెలవెలఁబాఱిచిక్కియును ♦ వీడఁడు వెండిమనోహరుండగుక్. ౯

లవం: - అవును, మాధవుఁడస్వస్థ శరీరుఁడుగా నున్నాఁడని యప్పుడవలోకిత భగవతినిఁ ద్వరపెట్టినది.

కామం: - వీని మన్మథ వికారమునకు హేతువు మాలతియే యని యిప్పుడు విన్నాను. నా నిశ్చయముగూడ నట్టిదే. ఏమంటేని,

ఆ. గీ. ఈముఖేందుఁజూడ ♦ నీమనోహరుమనం
బట్టె స్తిమితమును మ ♦ హాశయంబు
నగుపయోధిజలము ♦ పగిదినుత్కళికాత
రళతఁబొందె మిగులఁ ♦ గలఁత నొందె! ౧౦

మాధ: - ఓహో ! యేమి యుపన్యాసశుద్ధి ! నాకు గొప్పతనముఁ దెచ్చిపెట్ట నెట్లు యత్నించుచున్నది! ఇందాశ్చర్య మేమున్నది ?

ఉ. విస్తృత శాస్త్రసంగతిని ♦ వీడనిపట్టు, నిసర్గబోధమ
భ్యస్తగుణ ప్రకర్షమగు ♦ వాణియునుం, బ్రతిభానవత్వముక్
నిస్తులిత ప్రగల్భతయు, ♦ నిర్ణయకాల వివేచనంబునాఁ
బ్రస్తుతికెక్కు నీగుణము ♦ లన్ ఫలియించు నభీష్టకార్యముల్. ౧౧

కామం: - ఏమనఁగా జీవితాశ వదలుకొని యతఁడు చేయఁ బూనుకొని దుష్కరములే లేవు.

ఉ. కోయనికూయు కోయిలలు ♦ గూడినమొగ్గల గుజ్జుమామిడిం
బోయికనుంగొనుం, బొగడ ♦ పూవుల తావుల నాలిగాలికిం
గాయము నొప్పగించు, మెయిఁ ♦ గప్పినతామరపాకు దుప్పటిం
బాయక చావదానమును ♦ భ్రాంతిని నంటెడుఁ జంద్రుపాదముల్. ౧౩

మాల. - ఆయనీ యిట్టులతి దుష్కరమును జేయుచున్నాఁడు.

శ్యామం: - ఇట్లు ప్రకృతి సుకుమారుఁడైన యీ కుమారుఁడు తాము నెన్నఁడేఱుంగని బాములకు లోనయి నీకొఱకు మరణము సైతము సరకు సేయక ఘోరముగాఁ దపించుచున్నాఁడు.

మాల: - [జనాంతికముగా] సఖీ! నానిమిత్తముగా మర్త్యలోకాలంకారభూతుఁడైన యీ మహానుభావున కేమి మూఁడఁగలదోయని శంకచేఁ బిశాచముపట్టిన ట్లేమియుఁ దెలియకున్నాను.

మాధ: - నాయదృష్టము బాగున్నది. భగవతి నాయందు జాలి పుట్టించినది.

లవం: - భగవతి యిట్లు సెలవిచ్చుచున్నదిగనుక నేను మనవిచేయుచున్నాను. మాభర్తృదారికయుఁ దమలోఁ గటిచేరువ రాజమార్గముఖంబును క్షణమాత్ర మలంకరించుచుఁ బోవుచుండెడి యక్కుమారునిఁ బెక్కుమాఱులు చూచినదయి సూర్యరశ్మి సోఁకిన తామరదూండ్లవలెఁ జెలువుగులుకు నవయవంబుల శోభచేఁ దెలియఁబడు మన్మథవ్యథావ్యసనములచే సొగసుమీఱినదియుఁ బరిజనులకు మనస్తాపము గలిగించుచున్నది. ఆటపాటలన్నఁ దలకంటగించుకొనుచున్నది. వసివాడిన చెక్కుటద్దముపైఁ జేయి దీయక ప్రొద్దులు వెళ్ళఁబుచ్చుచున్నది. వికసించిన తామరపూవుల తేనె సోనలచే జానుమీఱి యించుక రేకులెత్తిన కుందమాకందముల మకరంద బిందువుల మోచికొని వీచు పెరఁటితోఁటల చల్లగాలుల కుడికిపోవుచున్నది. తన మహోత్సవాభ్యుదయమును స్వయముగాఁ జూడఁగోరి కామ

దేవుఁడే మూర్తీభవించెనన్నట్లు కామకాననాలంకారభూతుఁడై కన్పట్టిన యమ్మాధవుం దానును తన్నమ్మాధవుండును నిట్టిరువురు నొండొరులం దనివి దీఱఁ జూచుకొనిరి. అప్పుడీమె యౌవనారంభమున కాతని వివిధ విభ్రమ రాగానుబంధమే వెలఁబెట్టఁబడెను. ఒండొరుల చూపు లెదురుకొని జంకి వెనుకఁ దగ్గినపుడు వారికిం బొడమిన చిత్తోద్రేకమును, మించిన తమకమును, అతిశయించిన భయమును, మేనుల ప్రమానుపాతమును, అవయవంబుల నిశ్చేష్టతయుఁ, గ్రమ్మిన చెమ్మటలును మొలకలెత్తిన పులకసమితియు, బెంపారు నుత్కంపమును జూచి సఖీజను లానందమొందిరి. అది మొదలు సహింప శక్యము గాని యొక క్రొత్త యాయాసాతిశయముచే మిగుల దారుణమైన దశాపరిణామము ననుభవించుచున్నదై నిండుచందురుపొడుపు నించుక సేపు సైపలేని లేఁదమ్మిదీఁగవలె పసివాడి పోవుచున్నది. క్షణమాత్రము సంకల్ప నిర్మితమైన వల్లభ సమాగమము ననుభవించుచుఁ గాబోలును తడిసి ముద్దయ్యెనట్లు చెమటలతో నిండిపోవుచుండును. ఏమనఁగా తులకించు కెమ్మోవియుఁ, తళతళలాడు ముత్తెములవంటి పలువరుసయు, తెఱపిలేని పులకాంకురంబులచేఁ దఱచగు కపోలతలంబున జొటజొటమని జల్లి విరియు నానందబాష్పములును, ఎడతెగక పొడముచెమటబొట్లచేఁ జెన్నుమీఱు చిన్నిక్రొన్నెలవంటి నెన్నుదురును, తొలుత నించుక మెలిగొని నిలువరించి యంత మెల్ల మెల్లనఁదారి యామీఁదఁ దిరుగుడువడినట్లు నునుపయిజాతి మూఁతవడెడు వల్లని కన్నుఁగలువలును గల యీమె మోము దామరవైఖరినూడఁ బ్రోడలగు చెలిమికత్తెలచిత్తముల యందీమె కిప్పుడు కౌమారావస్థ యేమోయని సంశయము పొడముచున్నది. మఱియు దుర్వారమైన చంద్రకిరణ ప్రసారముచేఁ గరఁగి నీరగు చంద్రకాంతహారమునుదాల్చి విశేషముగాఁ గర్పూర రసము నించిన చల్లని మంచి గంధపుజడులచే జివజివమను లేఁత యరటాఁకుపై మేనుచేర్చి, తత్తరపాటుతోఁ గదిసి చెలిమికత్తె లడుగు లొత్తుచు

నీటఁదడిపిన తామరాకు వీవనలందెచ్చి వీచుచున్నను రాత్రులు కంటిమీఁద రెప్పవాల్పకయే వెళ్ళఁబుచ్చుచున్నది. ఒకవేళ పట్టకపట్టక నిదురపట్టెనో అడుగులకుఁ బట్టించిన లత్తుకరసము చెమటకాలువలచేఁ గరఁగిపాఱ, దడదడలాడు వలుదపెందొడసందునుండి బెడబెడమని పోఁక ముడిజాఱ గదిరిన యదిరిపాటుచే హృదయఁబునుండి పదింబదిగ వెడలు వేఁడినిట్టూర్పుగాడ్పుల క్రనేకప్రకారంబుల విజృంభించి నిట్టవోడిచిన చన్నుమిట్టలపై వడఁకాడు బాహులతికలం జుట్టఁబెట్టియట్టె మెలఁకువయగుడు పట్టెసజ్జపైఁ జాపు నిగిడించి యున్నరని మోహవశంబునఁ గన్నులు మూసికొనును. అప్పుడు తత్తఱపడి చెలికత్తె లొనరించు నుపచారములకుఁ దెలివినొంది వారికిం దనకును తనదట్టంపు నిట్టూర్పుచే జీవితాశ మరలించుచున్నది. మాకేమి సేయుటకును బాలుపోకున్నది. ముందు మమ్మునే చంపివేయుమని యా క్రూరదైవము నెంత నిందించినను వాని కుటిలత్వమునకుఁ దిరుగులేకున్నది. అమ్మా! భగవతీ! చూడు. లావణ్యభూయిష్ఠములును సుకుమారములును నగు నీ పువుఁబోఁడి యవయవములను మన్మథుఁ డింకను ఎంతకాలము నవయఁజేయవలసినది? మగలపయిఁ బొలయలుకఁజెందిన కేరళాంగనల రాగ పల్లవిత కపోలంబులపోలికఁ గోమలోద్వేల విమలంబులగు లేతవెన్నెలలచేఁ దఱుమంబడి విరియఁబాఱు కాఱు చీకట్లుగల యొక్క యీ రజనీముఖములేకాదు, పాలేఱులతీఱున ధళధళమను తెలివెన్నెలలచేఁ బులుగడిగినట్లు చెలువుమీఱు నభోభాగములును కమ్మని పరిమళమ్ముల కిమ్ములగు పాటలీమకుళమ్ములఁ బాటించి గుత్తములగు నెత్తావులఁ గుత్తుకబంటిగ వత్తించుకొని బలిసి దెసలఁ గలఁచుఁబొలయు మలయానిలంబులచేఁ జలువమీఱు దశదిశాముఖంబులును గల యీ రజనీ పరిణామములుగూడఁ బ్రియసఖికి నెక్కువ యపకారమే చేయుచున్నవి.

కామం: - బిడ్డా! లవంగికా!

ఆ. గీ. అతనివిషయమైన ♦ దగు నేని యనురాగ
మతిగుణజ్ఞురాలి ♦ యందముగద
యిందుకయిమదంబుఁ ♦ జెందెను డెందంబు
వగలఁబగులుదీన ♦ వస్సఁజూచి. ౧౩

మాధ: - భగవతికిప్పు డింత యుద్యోగము యుక్తమే.

కామం: - ఓహో ! యెంతప్రమాదము !

మ. మును పే దీనియొడన్ నిసర్గలలితం ♦ బున్ సౌకుమార్యైకభా
జనమున్; దానికిఁ దోడు మన్మథుని దౌ ♦ ర్జన్యంబు; నామీఁదఁ జం
దన భూమీధరమందనిర్గత జగ ♦ త్ప్రాణోచ్ఛలచ్ఛూతపు
ష్పనితాంతంబు వసంతముం దళిసభా ♦ స్వచ్చంద్రికాకాంతమై. ౧౪

లవం: - అమ్మా ! మఱొక్కటి చిత్తగింపుము. ఇదిగో మాధవుని రూపము వ్రాయఁబడియున్న చిత్రఫలకము. [మాలతి పైఁట కొంగు తొలఁగించి] ఇదియును అతఁడు కూర్చియిచ్చినదని యీమెచేఁ బ్రాణపదముగా ధరియింపఁబడుచున్న పొగడదండ. [వకుళమాలికను జూపుచున్నది.]

మాధ: - [సాభిలాషముగా]

చ. అలవియె దెల్ప నాకు సకి ♦ యా! వకుళావళి! నీదుభాగ్యముం!
బలుకఁగఁ బాతి నిద్దమయి ♦ బాగగు క్రొంబిసదండకాండముం
దలఁపఁగఁ జేయుపాండిమకుఁ ♦ దావలమౌ చెలిగబ్బిగుబ్బలం
గులికెదు టెక్కియంబుగతిఁ ♦ గోమలికంఠయుఁ గూర్చుదానవై. ౧౫

[తెరలోఁ గలకలము]

ఓహో! శంకరపురవాసులైన కాపులారా! ఇదిగో మంచిపడుచు కాఱులో మన్నదగుటచే సహింప నలవికాని క్రోధరోషములచే బలాత్కారముగా ముక్కపంజరమును ముక్కలుసేసి, తలుపు దొలఁచుకొని, కాలికంటఁగట్టిన యినుపగొలుసు ద్రెంచుకొని, పెచ్చువెఱిగి, విచ్చలవిడి సంచరించుచుఁ,

కైకినిక్కించిన చక్కని తన సోగతోఁక వికృతాకారమైన యొక జయ పతాకవలె నాచరించుచుండఁ, దేరిచూడరాని భీకరాకారముతో మరము వెడలి, యప్పుడే యుప్పతిల్లిన తమకంబుతోఁ జిక్కుప్రాణుల మేనులు చప్పరించి, గుట్టలు పడిన యవయవంబులలోని గట్టిముదుసులను కొండ గుహఁబోలు వెడఁదనోరఁ బెంపుమీఱుబుంపపుంగోఱలఁబట్టి కటకటమని పిండిపిండిగ నమలుచు, వెఱపుగొలుపు వెట్టియాటగఁ జెళ్ళునఁగొట్టుజెట్టి దంపు దెబ్బకుఁ జెల్లుగఁ జేఁజిక్కు నరతురంగముల నెత్తురు కండలు నోటి నిండఁ గ్రుక్కుకొని, వెక్కసంబగుడు నక్కిరిబిక్కిరిగ గుబ్బుగబ్బుమని వెడలఁ గ్రక్కుచు, నడుమ నడుమ గోండ్రుగోండ్రుమని యుప్పరంబెగయ నార్చుచుఁ, గొందఱ మడియించి, కొందఱఁ బొడిసేసి, కొందఱ వెఱపించి పరువులెత్తించి, కొందఱ సందుగొందులదూరించి, కఱసగోళ్ళ వచ్చిన జంతు గాత్రావయవంబులనుండి తొరుగు పచ్చినెత్తురులచేఁ ద్రోవయెల్ల నదును గట్టించి, యిట్టుదుష్టశార్దూలమొకటి రెండవ యమునివలె విహరించు చున్నది. కాఁబట్టి చేతనయినమట్టు కెవరి ప్రాణమును వారు కాపాడుకొనుఁడు.

బుద్ధ:—[తత్తఱపాటుతోఁ బ్రవేశించి] రక్షింపుఁడు! రక్షింపుఁడు! ఇదిగో నందనమంత్రి చెల్లెలు మన ప్రియసఖియైన మదయంతికను పెద్ద పులి పట్టుకొన్నది. పరిజనులు కొందఱు చచ్చి కొందఱు పాఱిపోయిరి.

మాల:-చెలీ! లవంగికా! అయ్యో యెంత ప్రమాదమే!

మాధ:-బుద్ధరక్షితా! యెక్కడ నున్నది?

మాల:-[సంతోషముతోను భయముతోను] అమ్మయ్యో! ఈయన యిక్కడనే యున్నారు!

మాధ:-[తనలో]

సీ. అహహా! సౌభాగ్యమే ♦ మనివచింపఁగవచ్చు?

ంబుగఁదన ♦ కబ్బినట్టి

నాదుదర్శనమున ♦ మోదమందుచునాలి
యాయతంబుగఁగన్ను ♦ దోయిపఱపి
తిలకించుచోనన్నుఁ ♦ దెలిదమ్మిపూదండఁ
గలయంగఁబిగియించి ♦ కట్టినట్లు
సారసంపూర్ణము ♦ క్షీరపూరమునందు
మించుగాఁదానమా ♦ డించినట్లు

తే. గీ. కొంకుకొసరించుకయులేక ♦ పంకజాక్షి
యేకరాశిగఁదాఁగబ ♦ ళించినట్టు
లమృతమేఘంపుజడివాన ♦ నవిరళముగ
ముంచినట్లుననయ్యెఁబో ♦ యెంచిచూడ. ౧౬

బుద్ధః:-అయ్యా! యిదిగో నీతోఁటకువెలుపలి వీధిమొగముననున్నది.
మాధ:-[సాటోపముగా] ఇదిగో సిద్ధముగానున్నాను.
మాల:-చెలీ! లవంగికా! సంశయము బాధించుచున్నదే!
మాధ:-[భీభత్సపడినట్లుగా] ఆహాహా!

క. తగులుకొని తెగిధరంబ్రో
వుగఁబ్రేవులు, బోరగిలిన ♦ పునుకలతునుకల్,
దిగఁబడునెత్తుటి రొంపియు
నగపడిపులిచన్నమార్గ ♦ మతిదారుణమా. ౧౭

అన్నా! యెంత ప్రమాదము!

ఉ. అక్కట! దూరమైతిమల ♦ వ్యాఘ్రముకన్నెకుదాపుగాఁగతుల్

అందఱు:-హా! చెలీ! మదయంతికా!

కామం:-మాధ:-[సహర్షముగాను సాభిప్రాయముగాను.]
చిక్కఁకరయెవ్వఁడో మృతుని ♦ చేతికటారినిఁగొండుదాసెఁదా
నెక్కడనుండియోవడిమె ♦ యిన్మకరందుఁడెవచ్చినిల్చెగా

ఇతరులు:- మేలు! మహానుభావా! మేలు!

కామం:-మాధ:-

మిక్కిలిగాయమొందిపుడ • మింబడఁగూల్చెనుదుష్టసత్వముఁ గా.

కామం:-[సాభిప్రాయముగా] అయ్యో! నాయనా! బెబ్బులిగొట్టిన గోళ్ళదెబ్బలచే మేనెల్ల రక్తప్రవాహముకాఁగా, నేలఁబాడుకొల్పిన చేతి ఖడ్గము నూఁతగొని, బెదరిబెదరి చూచుచు మదయంతిక దన్నాదుకొని యుండ, మకరందుఁ డెట్లు సొమ్మసిలినాఁడో!

ఇతరులు:-అన్నన్నా! గట్టి దెబ్బలు దిని యీమహానుభావుఁడు వాడి పోయిన తోఁటకూర కాడయైనాఁడు!

మాధ:-అయ్యో! తల్లీ! పడిపోయినాఁడు! రక్షింపుము! నన్ను రక్షింపుము!

కామం:-నాయనా! యెందుకీభయము? రమ్ము. పోయిచూతము.

[అందఱు నిష్క్రమించుచున్నారు.]

తృతీయాంకము—సంపూర్ణము.

మాలతీమాధవము

చతుర్థాంకము

ప్రథమరంగము - కుసుమాకరోద్యానమే.

[తరువాత మూర్ఛనొంది మదయంతికా మాలతుల చేతులమీఁద మకరంద మాధవులును తత్తఱపాటుతోఁ గామందకీ బుద్ధరక్షితా లవంగికలును బ్రవేశించుచున్నారు.]

మద:- దేవీ! అనుగ్రహించి మదయంతిక నిమిత్తము ప్రాణసంశయదశ నొందిన యీ యాపద్బాంధవుని రక్షింపుము. ఈమహాభాగుని రక్షింపుము.

ఇతరులు:- అయ్యో! యిప్పుడిక్కడ నేమున్నదని తీసికొనిరాము?

కామం:- మీరిద్దఱు నీకమండలూదకమును మీఁదఁజల్లి పైఁటచెఱఁగులతో విసరుండు.

మాలత్యాదులు.- [అట్లుచేయుచున్నారు.]

మక:- [తెప్పిరిల్లిచూచి] చెలికాఁడా! యేమి యీభయము? నేను సుఖముగానే యున్నాను.

మద:- అమ్మయ్యా! యిప్పుడు మకరంద పూర్ణచంద్రుఁడు మేలుకొన్నాఁడు!

మాల:- (మాధవుని నుదుటిమీఁద హస్తముంచి) మహాభాగ! అదృష్టము బాగున్నది. ఇదిగో వినుండి. ఆ మహానుభావుఁడు తెలివి నొందినాఁడు.

మాధ:-[తెప్పిరిలి] చెలికాఁడా! యెంత సాహసము చేసితివి! రమ్ము! రమ్ము! [కౌఁగిలించుకొనుచున్నాఁడు.]

కామం:-[ఇద్దఱ శిరస్సులు మూర్కొని] ఇప్పుడు నాబిడ్డలు బ్రతికి బైటఁ బడ్డారు.

ఇతరులు:-మాకందఱకు పరమసంతోషముగా నున్నది.

[అందఱు హర్షము నభినయించుచున్నారు.]

బుద్ధ:-[జనాంతికముగా] చెలీ! అతఁడే యితఁడు.

మద:-చెలీ! యీయన మాధవుఁడనియు, ఈయన నీవు చెప్పినవారే యనియుఁ దెలిసికొన్నాను.

బుద్ధ:-నేను చెప్పినదానిలో నబద్ధము లేదుగదా?

మద:-మాబోంట్లయందు మీవంటివారికిఁ బక్షపాతములుండవుగా! [మాధవునింజూచి] మాలతి మహానుభావుడైన యీ సుందరాంగునిఁ గామించినదని వాడుక [అని మకరందునే సాభిలాషముగాఁ జూచుచున్నది.]

కామం:-[తనలో] మదయంతికామకరందులకు దైవికముగా లభించిన యిప్పటి యీ దర్శనము మిగుల రమణీయమైనది. [ప్రకాశముగా] అబ్బాయీ! మకరందా! యీసమయమందు మదయంతికను గాపాడుటకై భగవంతుఁడు నిన్నెక్కడనుండి తీసికొనివచ్చినాఁడు?

మక:-ఇప్పుడు నేను నగరములో నొక్కవార్త విని మాధవుని కందు వలనఁ జిత్తక్షోభ మెక్కువగునేమో యను శంకతో నవలోకిత చెప్పిన కుసుమాకరోద్యాన వృత్తాంతముమీఁద నతిత్వరితముగా బయలుదేఱివచ్చుచుఁ ద్రోవలో నెవ్వరో యుత్తమవంశ సంభూతురాలిలాగున్నదని బెబ్బులిచేతఁ జిక్కిన యీకన్యకను సమీపించితిని.

మాల:-మాధ:-[తమలో విమర్శించుకొనుచున్నారు.]

కామం:-[తనలో] సంగతికేమున్నది? బహుశః మాలతిని నందనున కిచ్చుట స్థిరపడియుండవచ్చును. [ప్రకాశముగా] వత్సా! మాధవా! అదృష్టవశమున మాలతివల్ల వర్ధిల్లినావు. మాలతి కేమైనఁ బ్రీతిపూర్వకముగా నిచ్చుట కిదే తగుసమయము.

మాధ:-దేవీ! యీ మాలతి,

చ. చెనఁటి మృగంబు గాయమును ♦ జేయఁగ నాపదనున్న ప్రాణమి
త్రునిఁబొడగాంచి సొమ్మసిలి ♦ తూలిననన్ గృపఁబూని జాతసం
జ్ఞునిఁగఁ బొనర్చెఁ గానఁగడుఁ ♦ గోరికనేనిది పూర్ణపాత్రవృ
త్తి నిహ్హృదయంబు జీవితము ♦ దీని యధీనము చేసివైచెదన్. ౧

లవం:-మా ప్రియసఖి కోరఁదగిన యనుగ్రహ మిదే.

మద:-[తనలో] ఈమహానుభావుఁడు తన మనోభిప్రాయము నెట్లు వెల్లడిసేయవలెనో చక్కఁగా నెఱుఁగును.

మాల:-[తనలో] ఏమి సెపుమా మకరందుఁడు విన్న యాయుద్వేగ కారణవార్త?

పురుషుఁడు:-[ప్రవేశించి] అమ్మాయీ! మదయంతీ! "యిప్పుడు రాజుగారు స్వయముగా మన యింటికి దయచేసి భూరివసువుమీఁది విశ్వాసముచేతను మనయందలి యనుగ్రహముచేతను తామే మాలతి నిచ్చినారు. కాఁబట్టి యీ యనుగ్రహమునుగూర్చి చెప్పుకొని సంతసింతము రమ్ము," అని మీయన్న నందనమంత్రి యాజ్ఞాపించుచున్నాఁడు.

మక:-వయస్యా! యిదియే నేను విన్నవార్త.

మాల:-మాధ:-[వెలవెలపోవుట నభినయించుచున్నారు.]

మద:-[సంతోషముతో మాలతినిఁ గౌఁగిలించుకొని] చెలీ! మాలతీ! మనమిద్దఱ మొక్కయూరిలోఁబుట్టి యిసుకలో నాడుకొన్న యాడు

మొదలు సావాసకత్తెలమై యక్కసెల్లెండ్రవలెనున్నాము. ఇప్పుడు మా గృహమున కలంకారమయినావు.

కామం:-వత్సా! మదయంతికా! మీయన్నగారు మాలతినిఁ బెండ్లియాడఁ గలుగునని యుప్పొంగి పోవుచున్నావు!

మద.-ఇదియంతయుఁ దమ యాశీర్వచన మహిమ. చెలీ! లవంగికా! మిమ్ములను బొందుటచే మాకోరిక లీడేరినవి.

లవం:-చెలీ! మేమును ఇట్లనుకోఁదగ్గదే.

మద:-చెలీ! బుద్ధరక్షితా! రావే పోదము, మహోత్సవమునుజూచి సంతసింతము. [లేచుచున్నారు.]

లవం:-[జనాంతికముగా] దేవీ! చూడు! చూడు మీ మదయంతికా మకరందుల చూపు లేతీరుగాఁ గలసికొనుచున్నవో! అంతరంగముల నిముడఁజాలక పైకి వెల్లివిరిసిన యద్భుతానందములచే సుందరములయి గుట్టు సడల కుండుటకు నిబ్బరంబులయి కడలఁ బ్రసరించినప్పుడు మనోహరంబులయి బలితంపు విరినల్లగలువ పూఁజాయలకు నెలవులయి నలుగడల నలముకొనుచున్నవి. నాకుఁజూడ వీరిప్పుడు మనస్సంగము ననుభవించుచున్నారని తోఁచుచున్నది.

కామ:-[నవ్వి]

సీ. ఓరగనొకయింత ♦ తారకల్ నిగుడంగ
వక్రమైకొలికిలో ♦ పలముడింగి
యలఁతిగాబొమకత్తి ♦ వలఁతిగావలపెల్లఁ
దెలుపుచో స్తిమితమై ♦ లలితమగుచు
రెప్పలల్లార్చుచుం ♦ దప్పకీక్షించుచో
నంతరానందర ♦ సానుభూతి
మసృణమై యీరీతిఁ ♦ బ్రసరించితదపూర్
నాకేకరంబన ♦ నమరునట్టి

తే. గీ. వీరలపరస్పరాలోక ♦ విలసనంబు
చెప్పకయచెప్పెడునుగోర్కె ♦ లుప్పతిల్ల
బుద్ధికల్పితసంభోగ ♦ భూరిసౌఖ్య
మగ్నులయివీరలిప్పుడు ♦ మలయుచుంట. ౨

పుర:-అమ్మాయీ! మదయంతికా! ఇటు! ఇటు!

మద:-[పెడమొగముగా] చెలీ! బుద్ధరక్షితా! నాకుఁ బ్రాణమిచ్చిన యీ పుండరీకలోచనుని మరలఁజూచుట గలుగునా?

బుద్ధ:-దైవమనుకూలించినయెడల. [అని నిష్క్రమించుచున్నది.]

మాధ:-[పెడమొగముగా]

సీ. తడవులఁబట్టిడెం ♦ దమునసూల్కొనిసాఁగి
మృదుబిసినీసూత్ర ♦ భిదురమగుచు
నకట! యాశాతంతు ♦ వదినేఁడుతెగుఁగాక
యురుతరాధివ్యాధు ♦ లూరయుఁగాక
శంకసేయకచిత్త ♦ చాంచల్యభావంబు
చేరినాకడసెవ ♦ సించుఁగాక
తనచేయుజతనంబు ♦ కొనసాగుటకువిధి
స్వస్థచిత్తతయింకఁ ♦ బడయుఁగాక

తే. గీ. పడినపాటెల్లఁబండయి ♦ పరిణమింప
నించువిలుకాఁడుఁగడుసంత ♦ సించుఁగాక
యోర్చుకొనియింతకాలంబు ♦ నుగ్గఁబట్టి
మేననిల్పినప్రాణముల్ ♦ మిడుకుఁగాక. ౩

చ. తొడఁగి సమానురాగిణియు ♦ దుర్లభురాలును నైన దీనినే
ప్పుడివరియించునాకువిధి ♦ వక్రతమైనిటులొంటయుక్తమే;

నుడివడి దానవార్తచెవి ♦ సోఁకినయంతనవెల్లనైనయ
ప్పుడఁతి ప్రభాతచంద్రనిభ ♦ వక్త్రముమాత్రమునన్ దహించెదున్.

కామం: - [తనలో] ఈ బిడ్డ లిరువురును మనసులి బెంగఁబెట్టుకొని యిట్టులుండఁగా నేను చూడలేను. ఆశ నిరాశయైనప్పుడు బ్రదుకు భరముగానుండును. [ప్రకాశముగా] వత్సా! ఆయుష్మంతుఁడా! మాధవా! యొక్కమ్మాటడుగుచున్నాను! చెప్పుము! భూరివసువెప్పుడైనను నీకుఁబిలిచి పిల్లనీయవచ్చునని యనుకొంటివా?

మాధ: - [సిగ్గుతో] లేదు. లేదు.

కామం: - లేదుగద! యిప్పుడు భూరివసువు జరిగించిన విరుద్ధమేమున్నది?

మక: - మాలతి నీవలకే యొకరి కిచ్చినాఁడఁటగాదా?

కామం: - ఆసంగతి నాకుఁ దెలియును. నందనునకు మాలతి నీయవలసినదని రాజు దన్నడుగఁగా భూరివసువాయనతోఁ దమ పిల్లదాని విషయములోఁ దమ యిష్టమని చెప్పినాఁడు. ఇది యందఱు నెఱిఁగినదే కదా?

మాధ: - అవును విన్నాము.

కామం: - రాజు స్వయముగానే మాలతి నిచ్చివేసినాఁడని యిప్పుడే గద పురుషుఁడు వచ్చి చెప్పినాఁడు! కాఁబట్టి నాయనా! చూడు! మానవ వ్యవహారములకు మాటలవల్లనే కట్టుఁబాటు. మాటలవల్లనే జనులకు పుణ్యమును పాపమును. భూరివసువు చెప్పినది కల్లమాట యగుటకు సంశయములేదుగదా? మాలతి యేమైనను మహారాజు కూఁతురా? పోనీ లోకములో నెక్కడనైనను ఒక యయ్యగన్న కూఁతురు పెండ్లివిషయములో రాజు జోక్యము కలుగఁజేసికొన్నట్టు విన్నామా? శాస్త్రమునందుఁ గన్నామా? కాఁబట్టి యిది శాస్త్రమునకును ఆచారమునకును కేవల విరుద్ధముగా నున్నది. పోనీ నేను పేక్షింతునని యూహింతువా? చూడు,

శా. మీపైఁ గూరిమి యగ్గలంబగుటచే ♦ మీకెప్పుడేయొగ్గు దా
నాపాదిల్లునటంచు భీతిలుదునో ♦ యాయొగ్గొకింతేనియుఁ
మీపైఁగిట్టని మీదుశత్రులకునుఁ ♦ లేకుండెడుంగాక యిం
కేపాట్లంబడియేని ప్రాణమిడియే ♦ నేమిమ్ముఁ గూర్తుంజూఁడీ. ౫.

మక: - భగవతి సెలవిచ్చినది చక్కఁగా యుక్తి యుక్తముగా నున్నది. మఱియు,

మ. కృపనో ప్రేమనో నీదుబిడ్డలగు వీ ♦ రింగూర్చి సంసారసం
గపరిత్యక్తము నీదుచిత్తముకరం ♦ గంజొచ్చెనట్లౌట నెం
తో పరివ్రాజసంప్రదాయవిహితా ♦ నుష్ఠానవిఘ్నంబుగా
నిపుడొప్పెఁ భవదీయయత్నమిఁక దే ♦ వీ! దైవమెట్లుండునో. ౬.

[తెరలో]

దేవీ! కామందకీ! మాలతిని వెంటఁబెట్టుకొని శీఘ్రముగా రావలయు నని దేవిగారు విన్నవించుచున్నారు.

కామం: - అమ్మాయీ! లేఅమ్మా! లే. [అందఱులేచి యిటునటు నడచుచున్నారు.]

మాలతి: — మాధ: — [సకరుణానురాగముగాఁ జూచుకొను చున్నారు.]

మాధ: - [పెడమొగముగా] ఛీ! మాలతితోఁగూడి మాధవుఁ డనుభవింపఁదగిన సంసారసుఖ మింతటిదేకదా! ఔరా! ఔరా! యేమిచిత్రము!

చ. తొలుదొలుతన్ హితుండుబలెఁ ♦ దోఁచియనన్యరసాభియుక్తమ
త్యలఘుసుఖప్రదాయకము ♦ నౌననుకూలతఁజూపి యప్పుడే
మలఁగుచు వేఱుత్రోవను ♦ మాఱిచిదారుణవృత్తి నైజదు
ర్విలసితమేర్పడన్ విధిగ ♦ రిష్ఠునో వ్యధపాలు సేసెడున్. ౭.

మాల: - [పెడమొగముగా] ఓ మహానుభావా ! ఓల్లోచనానంద కర సుందరమూర్తి ! నిన్నుఁ జూచుట కిదే కడసారి.

లవం: - అన్నా! అమాత్యుఁడు మా ప్రియసఖికి జీవితసంశయము దెచ్చిపెట్టినాఁడు గదా !

మాల: - [పెడమొగముగా] ఇప్పుడు జీవితాశయొక్క ఫలము పండి ముగ్గినది. కరుణావిహీను డైన మాతండ్రిగారికిఁ గాపాలికత్వము సిద్ధించినది. దైవముయొక్క దారుణసంకల్పముకూడ నీడేరినది. నే నెవ్వరి నిందింతును ? దిక్కుమాలిన నాకెవ్వరు దిక్కు ?

లవం: - చెలీ! యిటు! ఇటు! [ఇటునటు నడచుచున్నారు.]

మాధ. - [తనలో] మాధవునిమీఁది సహజ వాత్సల్యముచేతను, అయ్యో ! వీఁడేమయిపోవునో యను భయముచేతను భగవతి యిట్లూఱడించుచున్నదే కాని వేఱుగాదు. [ఉద్వేగముతో] నే నెక్కడ ? జన్మ సాఫల్యమును బొందు టెక్కడ ? ఇప్పుడు నే నేమి చేయుదును ? [ఆలోచించి] మహామాంస విక్రయము దప్ప వేఱుపాయము గానరాకున్నది. [ప్రకాశముగా] వయస్యా ! మకరందా ! మదయంతిక నిమిత్తము తహతహగా నున్నదా యేమి ?

మక: _ ఉండ కేమి ?

చ. ప్రిదిలినపైఁటకొంగుసవ ♦ రింపకయే సరసప్రహారునన్
బెదరినపిల్లలేడివలె ♦ బెగ్గలినూచి సుధారసాప్లుతిం
బొదలినభంగిఁ జల్లఁదన ♦ మున్ ఘటియించునిజాంగకంబులన్
మదవతి కౌఁగిలించెనది ♦ మాటికి నాటి మదింగలంచెడున్. ౮.

మాధ: - అది మన బుద్ధరక్షితకుఁ బ్రియసఖికదా ? దుర్లభురాలు గాఁగూడదే ! మఱియు

ఉ. క్రూరమృగంబుఁ జంపి యును ♦ ఉల్ నిలఁ బెట్టిననిన్నుఁ గాఁగిటం
జేరిచియుండి చేతోకనిఁ ♦ జేరఁగనిచ్చునె నాతిచిత్తమున్ ?
సారసనేత్రచూపుల పి ♦ సాళముసీపయిఁ గల్గుకూరిమిన్
[illegible]రకు వెల్లడించి సర ♦ సస్తిమితంబయి యొప్పుచుండదే ?

కమలలెమ్ము ! పారాసింధుసంగములో స్నానముచేసి పట్టణములోనికిఁ బోదము. [లేచి యిటునటు నడచుచున్నారు] ఇదే యా మహానదుల సంగము. ఆహా !

మ. వలిపెంపుం దడిచీరలత్తుకొనఁ బై ♦ పైఁ బోఁచునిమ్నోన్నతం
బులతోఁ, బైఁడిపసంటులందొరయుసాం ♦ పుల్ నింపు పెంపారుగు
బ్బలపై మాఁటిన కేలుఁదామరలతోఁ, ♦ భామామణుల్ స్నాతలై
నిలువం జెల్లినకీవులొప్పసఁగెడుం ♦ దీరప్రదేశంబునన్. ౧౦.

[అని యందఱు నిష్క్రమించుచున్నారు]

చతుర్థాంకము — సంపూర్ణము.

మాలతీమాధవము

పంచమాంకము

ప్రథమరంగము—కరాళశక్తి గుడిచేరువ శ్మశానము

[తరువాత నాకాశమార్గమున భీషణోజ్జ్వల వేషముతో
కపాలకుండల ప్రవేశించుచున్నది.]

కపాల:—

మ. అరయన్ షోడశనాడికావలయమ ♦ ధ్యస్థాత్మయెవ్వాండు, సు
స్థిరయోగీశ్వరహృన్నివేశితలస ♦ త్తేజస్స్వరూపంబెవం,
దురుసిద్ధిప్రదుఁడెవ్వఁ, డెవ్వనిని రో ♦ యున్ నెమ్మదిన్ సాధకో
త్కామా! శక్తిసమేతభూతపతికిం ♦ గావింతు నే నంజలిన్. ౧

సీ. ప్రతిదినంబునుజపా ♦ ప్రక్రమవేళష
డంగచక్రన్యాస ♦ మాచరించి
హృత్పద్మమధ్యమం ♦ దిమ్ముగా నెలకొల్పి
శివుఁబరమాత్మువీ ♦ క్షించు నేను
స్వభ్యస్తలయయోగ ♦ నగుటచే
నాడికా మార్గానుదయక్ర ♦ మంబెఱింగి
దేహసంబంధభా ♦ తికలేశములనెల్ల
మెలపునవెలిపుచ్చి ♦ మింటికెగసి

తే. గీ. గంటుఁగుంటును లేనియ ♦ క్షీణజవము
కలిమి నెదురైనమబ్బులఁ ♦ దొలఁగఁద్రోసి
కొనుచునిట్లుకరాళాయ ♦ తనముపొంత
వ్రాలఁగల్గితిభగవతి ♦ భవ్యకృపను.

మఱియు,

ఉ. ఆకసమందుమించిన ర ♦ యంబున నేఁబయనంబు సేయుచో
వ్రేఁకపుఁబున్క పేరులవి ♦ వెన్కకుముందుకునూగులాడియ
ఘ్రాఁకలఁ బెట్ట మ్రోఁతలిడు ♦ నాచిఱుగంటల శ్రావ్యనాదమ
స్తోకసముద్భటత్వమును ♦ సొంపుగ నాకు లభింపఁజేసెడున్. ౩.

శా. జాలందోగపు గ్రంథిబంధము జటా ♦ జాలంబు దూఁగాడఁ, సం
స్కారక్వాణ సుదీర్ఘమై పటుగతిన్ ♦ ఖట్వాంగ పుఁగంటవే
మాఱున్ మ్రోసెఁ, గపాలరంధ్రములలో ♦ మాన్మ్రోయుచుం గింకిణీ
వారంబున్ మెఱయించు వాయువునకున్ ♦ పైపైధ్వజం బాడెడున్. ౪.

[ఇటునటునడచిచూచి] ఇదిగో ప్రాంతవేఁపచమురులో వెల్లుల్లి పాయలు వేఁచినట్లు గుమగుమలాడు ప్రేతధూమములు మిన్ను ముట్టుటచేఁ జెప్ప నక్కఱ లేకయే తెలియఁబడుచున్న యీ శ్మశానవాటము చేరువను గరాళశక్తిగుడి, ఇందు మంత్రపురశ్చరణము చేసిన మా యఘోరఘంట గురువులయాజ్ఞచొప్పున నేఁడు కొంచెము విశేషముగాఁ బూజాసంభారములు సమకూర్పవలసియున్నది. "వత్సా! కపాలకుండలా! యీ కరాళ భగవతికి స్త్రీరత్న మొకటి సమర్పించుకొందునని ముందు నేను మ్రొక్కుకొని యున్నాను. అందకొకటి యీనగరమందే సుప్రసిద్ధముగా నున్నది. తీసికొని రమ్ము." అని నాగురువుగారు సెలవిచ్చినారు. [సంతోషముతోఁ జూచి] ఎవఁడు చెపుమా? అతి గంభీరసుందరాకారముతోఁ బైకి మలఁచిన జుట్టుముడియు వీఁడును చేతఁ గత్తిఁ బట్టుకొని యీవల్లకాటిలోనికే వచ్చుచున్నాఁడు!

మహాస్రగ్ధర.

ప్రకృతి స్నిగ్ధోత్పలోద్య ♦ త్ప్రభల మెఱసియుం
పాండురాగంబు వాఁడై ♦ ప్రకట శ్రీమంతుఁడై గ్రా

వదనుఁడయి లస ♦ త్పాదవిన్యాసుఁడై వీఁ
డకటా! చూపట్టెడున్ సా ♦ హసము మెఱయ ర
క్తార్ద్రమౌ వామపాణిం ♦ బ్రకటంబౌచున్ మహామాం
సశకలముహరిం ♦ పన్నిజంబౌ వినీతిన్. ౫౦

(నిరూపించి) ఇతఁడా! కామందకి స్నేహితుని కొడుకు, మాధవుఁడు. మహామాంస విక్రయ మారంభించినాఁడు. వీనిజోలి మన కేల? ముందు పనిచూచుకోవలెనుగాని. ఇదిగో పడమటను ప్రొద్దు గ్రుంక వచ్చుచున్నది. అవును,

లయగ్రాహి.

అల్లదె తమాలనుమ ♦ వల్లరులొ నాఁగవిల ♦ సిల్లుచును జీఁకటులు
మెల్లగ వియత్తటము ♦ లల్లుకొని ప్రాఁకెన్
బెల్లుబికి క్రొత్తగను వెల్లిగొనునీళులను ♦ ద్రెల్లి పడెనాఁ బుడమి
యెల్లలవి చూచుటకుఁ ♦ గల్లలయి తోఁచెన్
సుళ్ళుగొనువాయువుల ♦ ఝల్లిదపు వేగమున ♦ నెల్లెడలకుం జెదరి
తెల్లమగు క్రొంబొగల ♦ మొల్లపు రుచిన్ శో
భిల్లునిజనీలిమను ♦ గొల్లగ వనాళిపయిఁ ♦ జల్లిమును ముందుగనె
పెల్లడరఁజేసెఁదమి ♦ సల్లలిత రీతిన్. ౫౧

[అని నిష్క్రమించుచున్నది.]

ఇది విష్కంభము.

[తరువాత నట్టిరూపముగల మాధవుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మాధ: — [శోకతో]

మ. ఏవిబాహ్యేంద్రియ వృత్తినిర్వృతమయం ♦ బై డెందమానందమొం
ది విలీనంబొనరించుఁ గోర్కె మెయిబు ♦ ద్ధిందల్చ కొన్నంతనే,

యవిరుల్లసన్నవఁగూర్చికావలయుఁ బ్రే ♦ మార్ద్రింబులై గాఢరా
గవశంబై ప్రణయానురంజితములై ♦ కళ్యాణి చేష్టాగతుల్. ౭.

మఱియు,

చ. విడువక నాదు పేరుగ ల ♦ భించిన కేసర పుష్పమాలికం
దొడవుగఁ దాల్చిఁ బొల్పసఁగు ♦ తోరపుఁజన్నులఁ గ్రుచ్చియంతలో
నుడుగక కంఠమూలమున ♦ గోరగనో మిడి కౌఁగిలించున,
మ్మృదుతనుతోడనంగములు ♦ మాఱుచుకొంటది యెన్నడబ్బునో! ౮.

పోనీ, అంతదూర మెందుకు? ఇప్పుడింతమట్టుకే కోరుకొందము.

మ. పొదలుం దేనిఁగనుంగొనన్ హృదిసుఖం ♦ బుల్ కప్పలుందప్పులై
యెదికోర్కుల్ నిగిడించుఁ గన్నులకుఁ దా ♦ నింపై; కడుంబొల్చు నే
యిదిబాలేందు కళోచ్చయోపచితసా ♦ రాంశ ప్రభూతంబునా
వదవీక్షింతు ననంగదేవ నిలయం ♦ బౌమోముని, కొక్కమార్. ౯.

ప్రియురాలు మును పెట్లో యిప్పుడు నట్లే కనఁబడుచున్నది. కాని యిప్పటి దర్శనము పారమార్థికము గాకపోవు టొక్కటే విశేషము* ఏమంటేని,

చ. తెలఁదుకలీనమాణిక్యఁబ్రతి ♦ బింబితభంగి, లిఖింపఁబడ్డటుల్
మలఁచినరీతిఁ దాపటచు ♦ మర్చినమాదిరి, వజ్రలేపసం
కలితవిధాన, నాంతరని ♦ ఖాతగతిం, గుసుమాస్త్రనైదుతూ
పులదిగ్రుచ్చఁగాఁబడిన ♦ పోలికఁ, జింతలపేరితంతులం
గలయబిగించికట్టఁబడు ♦ కైవడిమామదిఁ బాయకుండెడిన్. ౧౦.

[తెరలోఁ గలకలము.]

మాధ:- [విని] ఓహో? పిశాచపుమూఁక లిటునటు దిరుగుచుండఁగా నీశ్మశాన మెంత భయంకరముగా నున్నది. ఇందు,

---

* ఇచ్చట రెండు మూడు పద్యములు కేవలము వేదాంతపుంజముగా నుండుటచేఁ దెనిఁగింపఁ బడలేదు.

మ. కలయంగ్రమ్మి భయంకరంబయినయీ ♦ గాఢాంధకారచ్ఛటా
పలయుం బైతముసావరింప సొదలో ♦ జ్వాల్యంబు మై వెల్గు; సం
కులకేలీకలనామహాకిలకిలా ♦ కోలాహలారావముల్
సెలఁ రేఁగంగటపూనాదులగడై ♦ సేయుఙ్ సమాక్రోశమున్. ౧౧.

కాఁబట్టి బిగ్గఱగాఁ గేకలువైచెదను. ఓహో! శ్మశానవాట మండలి పిశాచములారా!

ఆ. వె. సుతియుఁదలుగలేదు ♦ సూడదోసము లేదు
పూరుషాంగకములఁ ♦ బుట్టెనిదిగొ
విక్రయింపఁబడెడు ♦ వెసమహామాంసంబు
వచ్చిపుచ్చుకొనుఁడు ♦ పుచ్చుకొనుఁడు. ౧౨.

[తెరలో మరలఁ గలకలము.]

మాధ: — ఇదిగో నేను పిలువఁగానే పిలపిలమని పెద్ద కలకలధ్వనులతోఁ బిశాచము లన్నియు భయంకరముగా గడ్డబడ్డలు చేసికొని వచ్చుచున్నట్లున్నవి. ఏమి యాశ్చర్యము!

శా. ఆకాశంబుననిట్టటుంబఱచుచు ♦ న్యాదృశ్యదీర్ఘ ప్రభు
ప్రాకారంబులకొర్విదయ్యములయా ♦ స్యంబుల్ తలిర్చుందటి
త్స్రాకల్యస్ఫుటకేశలోచనములై ♦ దంష్ట్రాకరాళంబులై
యాకర్ణాంతవిదీర్ణసృక్వవికట ♦ వ్యాదానదీప్తాగ్నులై. ౧౩

మఱియు,

సీ. అసమైనొకమాటె ♦ యందిమ్రింగఁగలేక
వెక్కసంబయిజాఱ ♦ విడిచినట్టి
మాంసఖండములతో ♦ మలసిచుట్టునుమూఁగి
యఱుచులోఁజేఁర్చనో ♦ ళ్ళడఁచిపైచి

యెమ్ములగూఁడులై ♦ యెండిసొక్కినమేని
పయినల్లదోలూడి ♦ పఱచకుండ
విఱివిగాసన్నంపు ♦ నరములఁబెనవెట్టి
కట్టిఃజీర్ణకం ♦ కాళతతుల

తే. గీ. నిట్టతాడులపోలిక ♦ నిడుదలైన
జంఘికాఘంబుగదలింప ♦ సరయవృత్తి
ప్రోలఁగన్పట్టెడునిదే త్రి ♦ భువనభీతి
హేతుభూతంబుపూతనా ♦ జాతమిపుడు. ౧౪

[అంతటఁజూచి నవ్వి] ఓహో! పిశాచములవైఖరి!

ఉ. చీకినకుష్కదేహములఁ ♦ జేకొనిమేకొనుసోఁకుమూఁకకున్
భీకరవక్త్రగర్తముల ♦ వ్రేలెడితోరపుబారునాలుకల్
దాఁకినవేఁడిప్రోడులయి ♦ లావతిప్రాఁబడినిల్చుగందపున్
మ్రాఁకులతోఁ బ్బిలంజెలఁగి ♦ ప్రాఁకెడిసర్పచయంబుఁబోలెడున్. ౧౫.

[ఇటునటు నడచిచూచి] అబ్బా! ఆమీఁద మఱియు భీభత్సముగా నున్నది.

మహాస్రగ్ధర.

తోలుదోల్తన్మీఁదితోలుం ♦ దొలఁచిపిదపను ♦ స్థూలపృష్ఠస్ఫిగంసం
బులదుర్గంధామిషంబుల్ ♦ పొసఁగమెసఁగియా ♦ పోవకంతన్నరంబుల్
బలుప్రేవుల్లోచనంబుల్ ♦ నమలియటుపయిన్ ♦ వట్టికంకాళమందా
మ్ములసందుల్ పండ్లతోడం ♦ బొదివిపలలమున్ ♦ భూతమొందారగించున్.

ఇదిచూడఁగా వట్టికఱవుగొంటు పిశాచమువలె నున్నది. ఇదిగో నీవైపున

ఉ. కాలిచెమర్పునెమ్ములఁగఁ ♦ గ్రాఁగిస్రవించుమెదళ్లుగా, శిఖి
జ్వాలలఁగాలుచుండెడిశ ♦ వంబులఁగాదులనుండిలాగియా

కాలియమూఁకబిట్టుడికి ◆ కండలు జాతినకీళ్ళనుండి జం
ఘాలిఁ దమల్చిఁ గ్రోలుఁగడు ◆ పారఁగ సారపు మజ్జధారలన్. ౧౩

[నవ్వి] ఓహో! యీ ప్రదోషసమయమందుఁ బిశాచము లెంతసంతోషముగా నున్నవి!

సీ. తోరంపుఁ బ్రేవుల ◆ బారులే మంగళా
చారకల్పితములౌ ◆ తోరములుఁగ
మృతసువాసినుల ల ◆ లితపాణిరక్తోత్ప
లములె కర్ణావతం ◆ సములుగాఁగ
గుదులుఁ గ్రుచ్చినయట్టి ◆ గుండెకాయల పేర్లు
తలఁ దాల్చు వెలిదమ్మి ◆ దండలుగను
పెంపారు నెత్తుటి ◆ రొంపియే మేనులఁ
బోలుపొందు కుంకుమ ◆ పూఁతగాఁగ

తే. గీ. మజ్జధారాసవంబున ◆ మందగతినిఁ
బుసుకకోరలనిండంగఁ ◆ బోసికొనుచు
మగలతోడఁ బిశాచంపు ◆ మగువలెనసి
క్రోలుచున్నారు కోర్కులు ◆ గుదిగొనంగ. ౧౪

[ఇటునటు నడచి మరల "సుటియఁ దఱుగలేదు" అను పద్యమును జదివి] ఏమి చెప్పుమా! తమ్ముఁ జూచువారికిఁ దమ భీషణాకారములచే భీతిగొలుప వలసిన యీ పిశాచములు బెదరి పికాపికలగుచున్నవి. నిస్సత్త్వములైనవి కావుగదా! [నిర్వేదముతో] ఇఃకడకు రుద్రభూమియంతయుఁ దిరిగి పొలిమేరదగ్గరకు వచ్చినాను. ఇదిగో నెదుట

మ. కటుకుంజాంతరటద్దివాంధపటుఘూ ◆ త్కారంబుఁ గ్రందచ్ఛివో
ద్భటఘాత్కారముఁ దోరమౌచునుడుట ◆ ప్రాగ్భారమొప్పున్ శివం

కటకంకాళకపాలరుద్ధతటసం ♦ ఘట్టప్రవాహోదిత
స్ఫుటనిర్ఘోషణభీషణంబగుకట ♦ క్షోణీనదింజూడనా. ౧౯

[తెరలో]

హా! తండ్రీ! నీవు దయమాలి రాజునకుఁ బ్రీతిగా బలి యియ్యఁ దలఁచు కొన్న యీ జనున కిప్పుడు విపత్తు సంభవించుచున్నది.

మాధ:—[సాకూతముగా నాకర్ణించి]

ఉ. సన్నపుఁగుత్తుకన్ బెదరి ♦ శారికయార్చిన ట్టులో మముక్
విన్నదివోలె నింపొసఁగి ♦ పీలి చలింపఁగఁజేసె గుండియల్
గ్రన్ననమానుపాటొదవి ♦ కాలును జేయిఁగదు నాడకుండెఁ దా
నెన్నఁగ నీనినాదమిపు ♦ డేమిటఁబుట్టెనో యెందుఁగల్గెనో. ౨౦

ఆ. వె. ఇది కరాళదివ్య ♦ సదనంబునుండి వె
ల్వడినయార్తరవము ♦ పగిదిఁదోఁచు
నెంచిచూడఁగనది ♦ యిట్టిపాపంబుల
కెల్లఁ బుడమిఁ బుట్టి ♦ నిల్లుగాదె? ౨౧

కానిమ్ము. కనుఁగొనియెదను. [అని యిటునటు నడచుచున్నాఁడు.]

[తరువాత దేవతార్చనఁజేయుచుఁ గపాలకుండలయు నఘోరఘంటుఁడును, కృతవధ్యవేషయై మాలతియుఁ బ్రవేశించుచున్నారు.]

మాల:—హా! తండ్రీ! దయమాలి నీవు రాజునకు బలియీయఁ దలఁచుకొన్న నీ కూఁతురు విపత్తు నొందుచున్నది! హా! తల్లీ! అలంఘనీయమైన దైవదుర్యోగముచే నీ విప్పుడు నానిమిత్తము బెంగఁబెట్టుకొని చావవలసిన దానవగుచున్నావు! హా! నాకుఁ బెండ్లిచేసి నేను సుఖపడుచుండఁగాఁ జూచి సుఖపడవలెనని కనిపెట్టుకొనియున్న భగవతీ! కామందకీ! మాలతి తోడిదే నాకు బ్రతుకని నన్నుఁ బ్రేమించినందు కందువలని ఫలము చిరకాలదుఃఖమని తెలిసికోఁదలసినదానవైతివి! హా! ప్రియసఖీ! లవంగికా! యింతటినుండి నన్ను నీవు కలలోనే చూడవలసిన దానవుగదే!

మాధ:—హా! యింకను సందేహ మెందుకు? జీవించియుండఁగానే యీ మెను సంభావించెదను. [తొందరగా నడచుచున్నాఁడు.]

ద్వితీయరంగము—కరాళశక్తిగర్భాలయము.

కాపాలికులు:—దేవిచాముండే భగవతినమస్తే!

మ. సముదాటోపనిసుంభసంభ్రమనమత్ ♦ క్ష్మాగోళనిష్పీడనో
ద్భ్రమత్కూర్మపృష్ఠాస్థిఘులీశకంపవిగళ ♦ ద్బ్రహ్మాండఖండస్థితి
క్రమపాతాళవిశాలగల్లవివర ♦ ప్రక్షిప్తసప్తాబ్ధికే
నమరణ్ణ ప్రెంక్కదహ్యాప్తభర్గపరిష ♦ ద్వ్యక్తంబునీక్రీడనణ్ణ.

శ్రీమన్మహోత్తుంగ సర్వాంగ సంవేగవిక్షిప్త సంవ్యానసారంగ చర్మాంచలోదార చంచన్నఖాఘాతభిన్నేందునిష్యంద మానామృతస్రావ జీవత్కపాలావళీముక్త చండాట్టహాసత్రసద్భూరిభూత స్తుతిప్రక్రమంబై, లసన్నృత్తక్రమంబై, మహాభీలకాలోరగాభోగభోగాంగదగ్రంథి నిష్పీడనోత్ఫుల్ల ఫుల్లత్ఫణాపీఠనిర్యద్విషజ్యోతిరుజ్జృంభణోడ్డామరవ్యస్తవిస్తారిదోష్షండపర్యాసితక్ష్మాధరంబై, నిబద్ధాదరంబై, జ్వలత్కాలికీలాకలాపావళీ పింగళాలోక మాలాకరాళోత్తమాంగ భ్రమిప్రస్తుతాలాత చక్రక్రియాస్యూతదిగ్జాతమై, కల్మషాపేతమైతుంగఖట్వాంగశృంగధ్వజోద్ధూతిపిక్షిప్తనక్షత్రసందోహమై, వీతసందేహమై, స్ఫీతసమ్మోదభాస్వత్తనోత్తాళభేతాళతాళస్ఫుటత్కర్ణసంభ్రాంత గౌరీఘనాశ్లేషహృష్యన్మనస్త్ర్యంబకానందమై, యందమై యొప్పు నీతాండవం బెప్పుడుం దేవి! వేవేగమే మాకరిష్టంబులంబాపి యిష్టంబులం జేఁపిప్రాపై మముంబ్రోవఁగా నోపుదేవి! దేవితుభ్యంనమో! దేవితుభ్యం నమః, (అని యభినయించుచున్నారు.)

మాధ: - (చూచి) హా! హా! యెంతప్రమాదమెంత ప్రమాదము!

ఉ. అకటా! * యంతటిదొడ్డమంత్రికిని బి ♦ డ్డైపుట్టి * పాషండఘా
తుకచండాలురచేతభీతమృగియుం ♦ దోఁడేళ్ళకుంబోలెఁ జి
క్కికడున్ మృత్యువునోటవ్రేలెఁ; విధి నై ♦ ర్ఘృణ్యంబు నేమందు ? అ
త్తుకకాల్దమ్ముల రక్తమాల్యవసనా ♦ దుల్ కొనసొప్పారఁగా. ౨౩

కపాల:—

తే. గీ. చెలువ! నీయిష్టదైవముం ♦ దలఁచుకొనుమి
నిన్నుఁ గాపాడఁ నిష్టుఁడు ఇదిగో నిపోవ ♦ నున్నవాఁడు

మాల:-హా! దేవ! మహాభాగ! మాధవ! నేను పరలోకమందున్నను మీరు నన్ను మఱవఁదగ్గదికాదు. చచ్చియు నేను మిమ్ము మఱచిపోను.

కపాల: - పాప మీచిన్నది మాధవానురక్తురాలు!

అఘోర: - (కత్తియెత్తి)

దేవి! భగవతి! మంత్రిని ♦ ద్ధికయిముందు
మ్రొక్కుకొన్నట్టిమ్రొక్కుదే ♦ పొందవమ్మ.

మాధ: - (తటుకునదాసి ముంజేతితోఁ గత్తిఁబదఁగొట్టి) అరే! దురాత్మా! కాపాలికాధమా తొలఁగు! చూడు! చచ్చితివి!

మాల: - (తటుకునఁజూచి) మహాభాగ! రక్షింపుము. రక్షింపుము (మాధవునిఁ గాఁగిలించుకొనుచున్నది.)

మాధ: - కళ్యాణీ! భయపడకు! భయపడకు!

మ. ఎదనీవేమనుకొందువో యనుచు నో ♦ క్కింతేనిశంకింపకా
పదవేళన్ వలపుగ్గడించి పలవిం ♦ పంజొచ్చు నీ చెల్మికాఁ
డదుటన్వర్తిలఁగంటు కోమలి! చెలి! యిం ♦ దేయీదురాత్మున్వధిం
చిదురంతంబగు ఘోరపాపఫలముం ♦ జేసేతఁగుడ్పించెదన్. ౨౪

---

* “భూరివసుప్రమాతి యిది పా పారంభ” అని పాఠాంతరము.

అఘోర: - అరే! యీ పాపాత్ముఁడెవ్వఁడు? మాకు విఘ్నము చేసినాఁడు.

కపాల: - స్వామీ! యితఁడే దీనికిఁ బ్రియుఁడు. కామందకి స్నేహితునికొడుకు. మహామాంస మమ్ముచున్న మాధవుఁడు.

మాధ: - (కన్నులొలుక) కల్యాణీ! యీయవస్థ యెట్లు?

మాల: - (కొంతసేపటికి నిట్టూర్పుపుచ్చి) మహానుభావా! మేడ మీఁది ప్రక్కగదిలోఁ బండుకొన్నాను. ఇక్కడ మేలుకొన్నాను. ఇంతకు మించి నాకేమియుఁ దెలియదు. మఱిమీ రెక్కడ నుండి?

మాధ: - (సిగ్గుతో)

కం. నినుఁబెండ్లియాడిధన్యతఁ
గనుకోరికవెకలినగుచుఁ ♦ గడఁగినృమాంసం
బును విక్రయింపఁ బ్రేతభు
వినిదిరుగుచువచ్చినాఁడ ♦ వినినీయేడ్పుల్. [illegible]

మాల: - (పెడమొగముగా) అన్నా! యీయన నానిమిత్తమోల మానగొనక యెట్లు దిరుగుచున్నారు!

మాధ: - అహా! యిదేగదా కాకతాళీయమందురు!

సీ. ప్రబలుఁడౌ రాహుచేఁ ♦ గబళింపఁబడనున్న
యుడురాజకళఁబోలి ♦ యున్నదానిఁ
బ్రేయసీమణినిద్దై ♦ వికముగాఁజూచియీ
పాపిఖడ్గమువాతఁ ♦ బడకయుండఁ
గాచియుండినవాఁడఁ ♦ గరుణచేహృదయంబు
కరఁగినీరయి, భీతిఁ ♦ గలఁగఁబాఱి
విస్మయంబునఁజేసి ♦ విక్షోభమునుబొంది
దీపితంబయిచాలఁ ♦ గోపమునను

తే. గీ. ప్రాణతుల్యను దీనిగా ♦ పాడుకొనఁగఁ
గలిగెఁ గందుకుమదముచేఁ ♦ దెలివిఁ బొంది
యిట్లు చెప్పశక్యముగాక ♦ దేమొ యిపుడు
వరుసవర్తించెదును భిన్న ♦ భావగతుల. ౨౭

అఘోర:— అరే! బ్రాహ్మణడింభ!

మ. పులిమూచూచిన పెంటికైయదలుచుం ♦ బోల్పేదు సారంగముం
దలఁపింపందగు నిన్నుఁ గంటిబలిస ♦ ద్మంబందు హింసారుచిం
దొలుతస్నేదు శిరంబు ఖడ్గహతిచేఁ ♦ ద్రుంగించి యీదేవికిన్
బలిగావింతుఁ గబంధరంధ్రరుధిర ♦ ప్రాగ్భారముల్ గాఱఁగన్. ౨౮

మాధ:- అరే! దురాత్మ! పాషండచండాలా!

మ. జగమెల్లం బెనుచీఁకటిల్లును. సం ♦ సారంబసారంబుగా,
మొగిఁ గందర్పునదర్పుఁగాఁ, ద్రిభువనం ♦ బుజ్జీర్ణకేళీవనం
బుగ, బంధువ్రజమున్మనోరుజముగా, ♦ భూమీజనంబుంగడున్
విగతాక్షిద్వితయప్రయోజనముఁగా ♦ వింపం బ్రయత్నించితే. ౨౯

మఱియు నోరిపాపా!

చ. సకియలు నవ్వుటాలకును ♦ జారుశిరీషమృదుప్రసూనకం
దుకములఁ గొంచు వేయుటకు ♦ తూలివసం గనుఁగందు మేనిపై
నొకటపదార్థమెయడిద ♦ ముంచిననీకు నకాలకాలదం
డకమయి నేఁడిదే పడెదు ♦ నా భుజదండమునీశిరంబుపై. 30

అఘోర:- అరే! దురాత్మ! కొట్టురా! ఏదీకొట్టు. వీడేఁనా యంత తీసిపోయెడివాఁడు?

మాల:- నాథా! యీమాతాకుఁ దలిదారుణమైన సాహసము చేయును. మీరు నాయందనుగ్రహించి యనర్థహేతువైన యీ కలహము నుండి వెనుకఁ దగ్గుఁడు. నన్ను రక్షింపుఁడు.

కపాల: — స్వామీ! యేమఱక యీ దురాత్ముని(గడతేర్పు(డు.

మాధ: - (మాలతితో) ఓసి పిఱికిదానా!

తే. గీ. పాపి యిదె వీఁడు హతుఁడయ్యె ♦ భయము విడువు
యేనుఁగులఁ జంపి కుంభములఁ ♦ బాణికులిశ
మునను జీల్చు సింగమునకుఁ ♦ బుట్టునే ప్ర
మాద మెందైన హరిణీసం ♦ హరణమందు.

అఘో: - (కపాలకుండలతో) ఓ భీరురాలా!

క. కరికుంభకూటపాటన
పరిణతకరకులిశహరికి ♦ బాలహరిణసం
హరణమున నొక ప్రమాదము
పొరయునె? యిదె పాపిపాలిసెఁ ♦ బో విడు భయముఁ గా.

(తెరలోఁ గలకలము.)

అందఱు—(ఆలకించుచున్నారు.)

ఓహో! మాలతిని వెదకుచున్న జనులారా! ఇదిగో మంత్రిభూరివసువు నోదార్చుచు నృపతిహితమైన తన దివ్యదృష్టిచేఁ దెలిసికొన్నదై కరాళశక్తిగుడి చుట్టివేయుఁడని భగవతి కామందకి యాజ్ఞాపించుచున్నది.

ఆ. వె. ఇట్టిదారుణముల ♦ నెవఁడోపుఁ జేయఁగ
నిఁక నఘోరఘంటుఁ ♦ డొకఁడు దక్క?
యెంచిచూడ దీనిఁ ♦ గొంచుఁ బోవుటయు దే
వికి నిబలికిఁ గాని ♦ వేఱు గాదు.

కపాల: - స్వామీ! మనలను చుట్టు ముట్టడించినారు!

అఘోర: - ఇప్పుడు విశేషించి పౌరుషము చూపవలసినసమయము.

మాల: - హా! తండ్రీ! హా! భగవతీ!

మాధ:- కానిమ్ము. దీనిని బంధుజనులయొద్ద విడిచివచ్చి వారి యెదుటనే వీనిని వధించెదను. (మాలతి నావలకుఁ బంపి వచ్చుచున్నాఁడు.)

మాధ:- అఘోర——(ఒండొరుల నుద్దేశించి) అరే! పాప!

చ. పెటపెటరావముల్ సెలఁగఁ ♦ బిండియగుండఁగఁ జేసియెమ్ముకల్
త్రుటిఁ ద్రుటితంబుగానలికి ♦ ఘోరములైననరంబు, లంతటం
గటకటలేక మెత్తఁబడు ♦ కండలనీయుడిదంబుచెందఁగా
నిటునటుఁ ద్రెళ్లుచుంబడెదు ♦ నిప్పడెనీయొడలింతలింతలై. 33

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

పంచమాంకము సంపూర్ణము.

—o—

మాలతీమాధవము

షష్ఠాంకము

ప్రథమరంగము — మాలతి లోఁగిటి ముంగిలి.

(తరువాతఁ గపాలకుండల ప్రవేశించుచున్నది.)

కపాల: - అరే! పాపా! దురాత్మా! మాలతి నిమిత్తము మాగురువు గారినిఁ జంపితివిగదరా! క్రోధముకొలఁదిఁ .బోరఁదొడఁగిన నన్నుఁగూడ నాఁడుదియని చంపక యవమాన పఱచితివిగదరా! (క్రోధముతో) అరే! మాధవపాతక! కపాలకుండల కోపమువలని ఫలమవశ్యముగా ననుభవింప గలవు.

ఆ. వె. వారకపగఁబట్టి ♦ వాఁడికోఱలవిసం
బుమిసిబుస్సుమనుచు ♦ నొడిసిభుజగి
దన్నుఁగఱవనుండఁ ♦ ద్రాఁచులదొరఁబట్టి
చంపినతనికెట్టు ♦ స్వస్థతయగు? ౧

(తెరలో)

చ. నరపతులారకృత్యములో ♦ నర్పుఁడిపెద్దలయాజ్ఞ చొప్పునన్
స్వరవిధి వేదమంత్రములు ♦ బ్రాహ్మణులింపలరంబఠింపుఁడీ
పరసకలాప్రసంగములె ♦ సంగఁగఁజేయుఁడిమంగళార్థమై,
వరుఁడువధూగృహంబునకు ♦ బంధులతోనిదెతర్లి వెళ్లెడున్. ౨

పెండ్లివారందఱు రాకముందే సౌభాగ్యవతియైన మాలతినిం దీసికొని నిర్విఘ్నమంగళార్థము నగరదేవత యాలయముఁ బ్రవేశింపవలసినదనియుఁ

బెండ్లికూఁతురునకుఁ బెట్టుటకై పెండ్లికొడుకు వారలంకారములు దెచ్చిరి గాన వారిని సగౌరవముగా నెదుర్కొనవలసినదనియు భగవతి కామందకి యాజ్ఞాపించుచున్నది.

కపాల:- కానిమ్ము ఇంకు మాలతీ కళ్యాణమునకయి తొందరతో నలంకరించుచుఁ దిరుగులాడు పరిజనులసందడి యెక్కువగానున్నది. కాఁబట్టి ప్రస్తుతమిందుండి మరలి పిమ్మట మాధవున కపకారముచేయు విషయమున శ్రద్ధవహించెదను.

[ఇది విష్కంభము.]

ద్వితీయరంగము—అమ్మవారిగర్భాలయము.

కల:-(ప్రవేశించి) అమ్మవారి గర్భాలయములో మకరందసమేతుఁడై ప్రవేశించి "మాలతి యిటువచ్చుచున్నదేమో చూచిరమ్మ"ని మాధవుఁడు నాకాజ్ఞాపించినాఁడు. కావున వీనికిప్పుడు శుభవార్తచెప్పి యానందముఁ గలిగించెదను.

[తరువాత మాధవమకరందులు ప్రవేశించుచున్నారు.]

మాధ:-చ. తనరఁగమాలతీప్రథమ ♦ దర్శనమైనదినంబుగో లేఁదా
ఘనమగుచుఁ మృగాక్షిచెలి ♦ కారపుఁజేష్టలఁబుట్టిఁగన్నయీ
మనసిజవేదనాభరము ♦ మానుమనాకిపుడంచు నెంతుశో
భనమయియొండెయోగినియు ♦ పాయమపాయముఁబొందియొండెనుఁ.

మక:-భగవతి మేధాశక్తి తిరిగిపోవుటకూడనా?

కల:-(సమీపించి) అదృష్టవంతుఁడవు! ఇదిగో మాలతి యీలాగే బయలుదేఱినది.

మాధ:-నిజముగానే?

మక:-పరధ్యానమా! యేమియట్లడుగుచున్నావు? బయలుదేఱుటే కాదు. చేరువకుఁగూడ వచ్చినది. చూడు

ఆ. వె. వాయువశతఁ జెదరి ♦ పటహమబ్బులగర్జ
ననుకరించి మొరయు ♦ ఘనమృదంగ
మంగళారవంబు ♦ మందమై మతియేమి
యును వినంగనీక ♦ యున్నదిపుడు. ౪

కనుకరమ్మా. కిటికీలోనుండి చూతము. (అట్లు చేయుచున్నారు).

కల:-అయ్యా! చూడుము! మింటికెగసిన రాయంచల సంచుఁ దలఁపించి మించు వింజామరములం బుట్టుసమీరంబులకు బిట్టుగదలు కదలి కావలులపేరి తరఁగలచాలుచే విరివిమిసులు గగనాంగణంబను సరోవరంబునఁ దెలిపిలేక నిలువుఁగాడలపయి నిట్టనిలిచిన తెల్లదామరలవడువునఁ బెడఁగడరు వెల్ల గొడుగులను, పుక్కిట విడెంబులిడి హాయలుమీఱ నమలుచు మక్కళించిన చెక్కుటద్దము లొక్కవింత సింగారంబు సవరించుచుండ మంగళగీతుల మధురరీతులఁ బాడుచు మేనమట్టు పఱచిన మానికంపుసొమ్ముల దీప్తిజాలంబులచే నంబరంబున నింద్రచాప విడంబనంబు సూపుచుఁ గోత్రవాలు వారసుందరులను వీఁపుల నెక్కించుకొని గణగణమని మ్రోయు పైఁడిగంటలతో ఝణఝణమని నడచివచ్చు నాఁడేనుఁగులను జూడుము.

మాధ:-మక:-(కౌతుకముతోఁ జూచుచున్నారు)

వక:-ఆహా! భూరివసువుయొక్క యైశ్వర్యము? పట్టినను ఇటువంటి యైశ్వర్యమే పట్టవలెను.

చ. పరపయి గాలికిం గదలి ♦ పాలపులుంగుల ఱెక్కరంగులం
బెరసిన నెమ్మికన్నులవి ♦ మించితటంబుల నావకించె నా
సురవరచాపమొప్పెనన ♦ సుందరచిత్రవితానకల్పితా
వరణమె సంగె నాఁగమణి ♦ భాసురకాంతులమీఱె దిక్కులన్. ౫

కల:-పైఁడిపూవులు చెక్కిన వెండిబెత్తములు చేతఁబట్టుకొని సందడి సేయుచు ముందునడచు ప్రతిహారబృందంబులు తొలఁగుఁడు తొలఁగుఁడని

తెలఁగించిన గీతికి నెడగలుగ నోసరిలుచుఁ బరిజనంబులు మేరమీఱక నడుచు చున్నారు. సిందూరనికరసంధ్యారాగంబుచే నెఱ్ఱవాఱిన ముఖంబునఁ దళ తళమను కాంచననక్షత్రమాలికం దాలిచిన కరేణురజని కలంకారమై, తన్నుఁ గన్నులకఱవుదీఱఁ జూచువారికిఁ దనదగు చిక్కిన చక్కని మేని పాండిమచే లోనిమదనవేదనం దెలియఁజేయుచుఁ బ్రతిపచ్చంద్రరేఖావిలా సంబుల కాస్పదంబయి యిదిగో మాలతి దాదాపునకు వచ్చినది.

మక:-వయస్యా! చూడు!

ఉ. స్రుక్కిన మేనిపాండిమను ♦ సొమ్ములకల్లనువన్నె వెట్టునీ
చక్కెరబొమ్మ, పెండిలిప్ర ♦ సక్తినలంకృతియుక్తినూని, లో
నుక్కఱుచుండియుంబువుల ♦ నొప్పెడి లేననదీఁగఁబోలుచున్,
బొక్కెబహిర్గతంబగుమ ♦ నోవ్యథఁదాఁ బ్రకటించుచుండెడున్. ౧

అదిగో నాఁడేమఁగు ప్రవేశించినది.

మాధ:-(ఆనందముతో) ఓహో! ప్రియురాలు దేవీలవంగికలతోఁ గూడ దిగినది.

[తరువాతఁ గామందకి, లవంగిక, మాలతి ప్రవేశించుచున్నారు.]

కామం:-(సంతోషముతోఁ బెడమొగముగా)

మ. అనుకూలుండయి బ్రహ్మ మాకొసఁగుఁగా ♦ కత్యంతమున్ భద్రమా
యనిమేషుల్ ఘటియింత్రు గాక రమణీ ♦ యంబౌ సమాప్తిం, గృతా
ర్థను నేనౌదును గాక మత్ప్రియమహా ♦ త్సంతానముం గూర్చి, యీ
ఘనయత్నంబు ఫలించుఁగాక మఱియుం ♦ గల్యాణదం బయ్యెడున్. ౨

మాల:-మరణమనెడి పరమసుఖము ననుభవించుటకు నాకెట్లు సందు దొరకునో పోనీ! మందభాగ్యురాలనైన నాకు మరణముకూడఁ బొందరాని కోరిక యగుచున్నయది.

లవం:- ఈయనుకూల విప్రయోగముచేఁ బ్రియసఖి మిక్కిలి యాయాసము నొందినది!

ప్రతిహారి:-(చేత నగలపళ్లెరముతోఁ బ్రవేశించి) ఇవిగో రాజాగారంపిన పెండ్లి యలంకారములు. మాలతికి దేవతాసన్నిధానమం దలంకరింపవలసినదని మంత్రిగారు దేవిగారితోఁ జెప్పుచున్నారు.

కామం:- కళ్యాణసమయములం దిట్లు జరుగవలసినదే. ఏవీ యిటు చూపు.

ప్రతి:- ఇవిగో రెండు తెల్ల పట్టుచీరలు. ఇది పలెవాటు రంగుచీర. ఈనగ లొడ్డలియంగు. ఈ ముత్యాలహారములు మెడసజ్జ. ఇది మంచిగంధము. ఇది ధవళ పుష్పమాలిక.

కామం:-(పెదమొగముగా) జనులీ నగలన్నియు రమణీయులైన మకరందుని యొంటనే చూడఁగలరు. (పుచ్చుకొని ప్రకాశముగా) సరే! మంత్రిగారితో నిట్లు చెప్పుము,

ప్రతి:-(నిష్క్రమించుచున్నది.)

కామం:- లవంగికా! నీవును అమ్మాయియు లోపలకుఁ బదుండి.

లవం:- మఱి భగవతి!

కామం:- నే నించుకసే పెవ్వరునులేకుండ నీనగలఁ దాఁపిన రత్నముల గుణదోషములను శాస్త్రమునుబట్టి పరీక్షింపవలెను. (నిష్క్రమించుచున్నది.)

మాల:-(తనలో) ఇప్పుడు లవంగికయు నేనునుదప్ప నెవ్వరులేరు. (ప్రకాశముగా) చెలీ! యిటురావే. యీ గుడిగుమ్మములోఁ గూరుచుందము. (ప్రవేశించుచున్నారు.)

మక:- మనమీ స్తంభముచాటుననుండి చూతము. (అట్లుచేయుచున్నారు.)

లవం:-చెలీ! యిది మైపూఁత. ఇవి పూలదండలు.

మాల:-సరే! యేమిచేయు మనెదవు?

లవం:-చెలీ! యీ పాణిగ్రహణ శుభసమయమందుఁ గళ్యాణసంపత్తినిమిత్త మమ్మవారినిఁ బూజింపవలసినదని నిన్నిక్కడ కమ్మగారు పంపినారు.

మాల:-(తనలో) ఇది యేమో! యిదివఱకే దైవము తాఁదలఁచుకొన్నంత దారుణమును జేసినాఁడుగదా యని తెగితెగని కత్తితో నాయువు పట్టు గోసినట్లు మఱణావేదన ననుభవించుచుఁ గడుపుచెఱువయి లోలోపలనే కుళ్లికుళ్లి యేడ్చుచున్న మందభాగ్యురాలిని నన్ను నీ విప్పుడు మఱింత యేడిపించెదవు?

లవం:-చెలీ! యేదో నీలో నీవే యాలోచించుకొనుచున్నావు?

మాల:-ఏమున్నది? అందని మ్రానిపండున కాసపడి ప్రయాసపడిన భాగ్యహీనురాలి యాలోచన.

మక:-మిత్రుఁడా! మాధవా! వింటివా?

మాధ:-హృదయమునకు సంతోషములేదు.

మాల:-(లవంగికను గౌఁగిలించుకొని) చెలీ! లవంగికా! నిజముగా నాకు నీవుతోఁబుట్టువువంటిదానవు. కాఁబట్టి యిదిగో నీ ప్రియసఖి యిప్పుడు దిక్కుమాలిన చావుచచ్చుచు నీయెడ దానికిఁ జిన్ననాటనుండియుఁగల ప్రేమతోలఁది నిన్నొక్కసారి కౌఁగిలించుకొని ప్రార్థించుచున్నది. నేను నీకుఁ గావలసినదాననైతినా నన్ను నీహృదయమందుంచుకొని సంపూర్ణ సౌభాగ్యలక్ష్మీపరిగ్రహైక మంగళమగు మాధవుని శ్రీముఖారవిందమును ఆనందపూర్ణముగాఁ జూడుము. (అని యేడ్చుచున్నది.)

మాధ:-వయస్యా! మకరందా!

చ. చెదరినసౌష్ఠవంబుగల ♦ జీవసుమంబును దేర్చునట్టివై
సదమలభూరినిర్వృతికి ♦ సాధనమై ఘనతృప్తిహేతువై
హృదయరసాయనంబులయి ♦ యింద్రియమోహనమంత్రజాలమై
యిదె వచనామృతంబులివు ♦ డేమియదృష్టమొగ్రెనాకునన్. ౮

మాల:- నాకుఁ బ్రాణప్రదుఁడైన నామనోహరుఁడు నేను గతించితి నని విని నాకొఱకు దుఃఖించి నిక్షేపమువంటి యాశరీరమును శుష్కింపఁ జేయకుండునట్లును నేను పరలోకమందున్నను నన్నును నాకెపలను దలఁచు కొని యామహానుభావుఁడు శేషించిన తనదేహయాత్రను నిలిపి వేయకుండు నట్లును చేయుము. ఇదియే యనాథయైన నీప్రియసఖి మాలతికిఁ దీఱవలసిన కడపటికోరిక.

మక:- అబ్బా! యీమాటలు విన్నఁ గడుపుదరికొని పోవుచున్నది.

మంధ:-

శా. ఆశాభంగముగాఁగ నీగొని మో ♦ హభ్రాంతినేణాక్షి యిం
తేశోకాతురవుగా మనోహరమునై ♦ యేపారఁగాఁ జేయు నా
క్రోశంబుల్ విననంతనే యకట! నా ♦ కుగ్ర గాఢచింతాభరా
వేశంబుంబ మోహసంబుయుగప ♦ ద్వ్యాప్తిన్విజృంభించెడున్. ౯

లవం:- నీయమంగళము కొట్టువడిపోయినది. ఇంక నేనేమియు వినను.

మాల:- చెలీ! మీకు మాలతి బ్రతుకుమీఁదనున్న ప్రీతి మాలతిమీఁద లేనేలేదు.

లవం:- చెలీ! ఏమి యిట్లనుచున్నావు?

మాల:- ఏవో కల్లబొల్లిమాటలచే లేనియాసలు పుట్టించి నన్నుఁ జావ నీకుండ నాకీ రోఁత తెచ్చిపెట్టుచున్నారు. స్వతంత్రురాలను గాకపోవుటచే నామహానుభావుని విషయమున నపరాధము చేసినదాననైతిని. కనుక నీ దేహమున విడిచి సుఖపడియెదను. ఇప్పుడిదియే నాకోరిక. ఈకార్యమందు

నాకుఁ బ్రియ సఖి యనుకూలురాలుకావలెను. [అని కాళ్ళమీఁదఁ బడుచున్నది.]

మక:-ఓహో! యేమి! దీనియెడల దీనిప్రేమ!

లవం:-[మాధవుని సైగచేసి పిలుచుచున్నది.]

మక:-వయస్యా! లవంగిక స్థానమందు వెళ్ళి కూర్చుండుము.

మాధ:-భయముచే నేను నేను గాకున్నాను.

మక:-శుభము చేకుఱనున్న తఱి నిట్లుగానేయుండును.

మాధ:-[స్వేచ్ఛగా లవంగిక స్థానమందుఁగూర్చున్నాఁడు.]

మాల:-చెలీ! యనుగ్రహించి యనుకూలింపుము.

మాధ:-

క. సుగుణములగని వితగునే
తెగువలు? చెలి! వేగపాటు ♦ దిగవిడు; విరసం
బగునీవియోగదుఃఖము
విఁగనాహృదయంబుదాస ♦ హింపఁగలదే? ౧౦

మాల:-చెలీ! మాలతీప్రణామము నీకుఁ ద్రోసివేయరానిది గదా!

మాధ:-

ఆ. వె. నన్నుడిగ్గవిడిచి ♦ నాకుఁదీవ్రాయాస
మీయఁదలఁచుకొంటి ♦ వేమియందు?
నీయభీష్టమెట్టు ♦ లోయట్లియొనరింతు
గానిముందునాకుఁ ♦ గౌఁగిలిమ్ము. ౧౧

మాల:-[సంతోషముతో] ప్రియసఖికి నామీఁద నెంత యనుగ్రహమువచ్చినది! [లేచి] ఇదిగో కౌఁగిలించుకొనుచున్నాను. కన్నీరుద్గమ్ముటచేఁ బ్రియసఖినిఁ గన్నులారఁజూచుభాగ్యము మాత్రములభింపకున్నది.

చెలీ! నీశరీరస్పర్శ ముదురు తామరపూవులోని దుద్దునంటియుండు చిన్ని రేకులవలె గరుపారి నా కిప్పు డేదో క్రొత్తసుఖముఁ గలిగించుచున్నది. [కంటఁదడిపెట్టి] ఇదిగో నీవు దోసిలిపట్టి ప్రొక్కి నా మాటలుగా ఆయనతో నిట్లు మనవిచేయుము. "నేను మందభాగ్యురాలను. కనుకనే యార విరిసిన తమ్మిపూవుల సిరుల నపహరింపఁజాలు నీముఖ చంద్రమండలమును గన్నులపండువుగఁ జిరకాలము చూడఁగలుగు భాగ్యము నా కొదవదయ్యెను. ఈడుగరలేక పొడవుమీఱి యడఁపరాని బెడిదంపు దుఃఖోద్వేగంబునకు నిలువలేకతోడిమె పట్టువిడిచిన డెందమునకు పట్టియుడియాసలు చుట్టఁ బెట్టితిని. నానిమిత్తము చెలికత్తెలు బెంగఁబెట్టుకొని యేడ్చునట్లుగాఁ బెక్కుమాఱులు సహింప శక్యముగాని వింతవింతల బాధలన్నియు ననుభవించితిని. మలయానిలచంద్రాతపప్రముఖములైన గండములన్నియుఁ గడచితిని. తుదకు నా యాశలన్నియు నిరాశలై పోయినవి" అని. నీవు ప్రియసఖి నెన్నఁడుగాని మఱచిపోకుము. ఇదిగో నింకొకటి. ఇది మాధవస్వామి తన శ్రీహస్తములతో నిర్మించియిచ్చిన మనోహరవకుళమాలిక. దీనిని నీవు మాలతినివలెనే చూచుకొని హృదయమందు ధరింపఁదగ్గది. [అని తనకంఠము నుండి తీసి మాధవుని హృదయమందు వకుళమాలిక నుంచుచుఁ జప్పునఁ దొలఁగి భయోత్కంపములను అభినయించుచున్నది.]

మాధ:_ఓహో! [పెదమొగముగా]

చ. కులుకుమిటారిగబ్బిచను ♦ గుబ్బనయుబ్బదరంగఁగ్రుచ్చియీ
కలుకులమిన్ననన్నుబిగి ♦ కౌఁగిటఁజేర్పఁగఁబోలు్నాయొడల్
చలువలాసంగుసారఘన ♦ సారపటీరహిమాంబుపూరశై
వలశశికాంతకాంతబిస ♦ వర్గరపైకనిషేకమబ్బెనా. ౧౨

మాల:_అహో! లవంగికచే మాలతి మోసపోయినదే! నాకు సంతాప మినుమడించుచున్నది.

మాధ:-ఓసీ! పరవ్యసనమును గుర్తెఱుఁగనిదానా! నీమట్టుకు నీవొక్కతెవే యిట్లు బాధనొందుచున్నా ననుకొని యితరులను తూలనాడెద వెందుకు?

చ. అలమినతీవ్రతాపమున ♦ హవ్యాగ్రమైతను వెల్లఁగాల్ప, నీ
చెలిమి నిబద్ధమన్నగతి ♦ జీవితము న్నెలకొల్ప, భావనా
కలితభవత్సమాగమము ♦ కల్మ్రని వేదనత్రాల్మ్ర నిల్పఁగాఁ
జలుపనెయేనువాసరని ♦ కల్ చెలి! యీగతిఁగష్టసంగతిన్. ౧౩

లవం:-చెలీ! నిన్నుఁ జక్కఁగానే యెత్తి పొడిచినాఁడు.

కల:-ఓహో! యీసంధాన మెంత సరసముగానున్నది! ఎంత చక్కఁగానున్నది!

మక:-

మ. కలికీ! నీదగుప్రేమనిక్కమని చి ♦ క్కంబట్టితా నిల్వకోఁ
గలిగన్ జీవితమెట్టులో యితఁడుని ♦ క్కంబింతవట్టిన్న నా;
శ్రీలరుంగాకనిబద్ధకంకణమునీ ♦ హస్తంబుఁ జేపట్టి యీ
చెలికాఁడింక ఫలించుఁగాక పుడునుం ♦ జేనూతిమీకోరికల్. ౧౪

లవం:-అయ్యో! ఈమెగారు తనకుఁదానే యదరుబెదరులేకుండ హృదయమిచ్చి కౌఁగిలించుకొన్న సాహసురాలుగదా! యింక నీమె కంకణాలంకృతమైన హస్తమును గ్రహించుటకు మీ కాలోచన యెందుకు?

మాల:-ఆఁ; ఆఁ; ఇది కన్యకాజన విరుద్ధముగా నుపన్యసించుచున్నది!

కామం:-[ప్రవేశించి] ఇదియేమే కూఁతురా! బెదరిబెదరి చూచుచున్నావు!

మాల:-[వడఁకుచుఁ గామందకిని గౌఁగిలించుకొనుచున్నది.]

కామం:-[ఆమె గడ్డమెత్తి పట్టుకొని] బిడ్డా!

చ. ఎవనికినిన్నుఁజూడ, మఱి ♦ యెవ్వనిఁజూడఁగనీకులోచనో
త్సవమయియంతమానసిక ♦ సంగముఁగార్శ్యమునోలిఁగూడె నా
యువజనుఁడిందునిందుముఖి ♦ యుండుఁగదమ్మ ప్రియుండుగ౯ జడ
ప్రపణతమానుమమ్మ!* విధి ♦ రంజిలుఁగాముఁడవా ప్రకాముఁడౌ. ౧౫

లవం:-దేవీ! యితఁడు భయము నొంటిలేక యమావాస్య చీఁకటిలో రుద్రభూమిలోఁ దిరుగుచుఁ బ్రచండ పాషండ దోర్దండ సాహసమును జెండివైచిన దండిమగఁడు గదా! కనుకనే వీనింజూచి ప్రియసఖి భయముచే వడఁకుచున్నది.

కామం:-లవంగికా! మేలుచేసిన ప్రియునిగూర్చి యిట్లు పలుకుట యోగ్యముగానే యున్నది.

మాల:—[తనలో] హా! తల్లీ! హా! తండ్రీ!

కామం:-నాయనా! మాధవా!

మాధ:-అమ్మా! యేమి సెలవు?

కామం:-ఇదిగో నశేషసామంతమస్తకోత్తంస పరాగరంజిత చరణాంగుళియగు మంత్రి భూరివసువు నేక పుత్రికారత్నము మాలతిసదృతి సంయోగరసికుఁడగు బ్రహ్మదేవుని చేతను, మన్మధుని చేతను, నాచేతను నీకీయఁబడుచున్నది.

మక:-భగవతియొక్క ప్రసాదమహిమచేఁ గోరికయీడేరినది.

మాధ:-ఎందుకో కాని భగవతి యిప్పుడు కంటఁ దడిపెట్టుచున్నది.

కామం:-[చీరకొంగుతోఁ గన్నులు తుడుచుకొని] వత్సా! నీకొక్క మేలు చెప్పఁ గోరుచున్నాను.

మాధ:-అది యేమయియుండును?

కామం:-ఇదిగో మనవిచేయుచున్నాను.

మాధ:-సెలవిమ్ము.

కామం:-

చ. పరిణతి రమ్యముల్గదభ ♦ వాదృశులైన జనాళిప్రేమముల్
మఱియును గొన్ని హేతువుల ♦ మాన్యనెయాదును నీకుగాన నన్
గుఱిచియొ లేకయొండొకరుఁ ♦ గూర్చియొ దీనెఁగనీకునై నయ
ప్పంచయ సత్కృపన్విడక ♦ పాలనసేయఁగదయ్య! దీనినిన్. ౧౭

[అని నమస్కరించుటకై యడుగులవ్రాలఁ గోరుచున్నది.]

మాధ:-ఓహో! ప్రసంగము వాత్సల్యము నతిక్రమించుచున్నది.

మక:-దేవీ!

చ. గొనముల మించెనంచుఁగడు ♦ గొప్పకొలాన జనించెనంచులో
చనములఁ దన్పునంచుఁబటు ♦ సౌహృదముం గలదంచుఁ గైవసం
బొనరుచు కోశలంతియొక ♦ టొక్కటనేని జనాథునిట్టులీ
వనితవిధంబు మీకునిటు ♦ వంటిదికాయని తెల్పనేటికిన్. ౧౮

కామం:-వత్సా! మాధవా!

మాధ:-సెలవిమ్ము.

కామం:-దీనిని స్వీకరింపుము.

మాధ:-స్వీకరించుచున్నాను.

కామం:-వత్సా! మాధవా! బిడ్డా! మాలతీ!

మాధ:-మాల:-అమ్మా! సెలవిమ్ము.

కామం:-

తే.గీ. చెలియునెల్ల చుట్టములును ♦ జీవితంబు
నెల్లకోర్కులు భాగ్యంబు ♦ లిన్నిటికిని
చెలువలకు భర్తయును బురు ♦ షులకుధర్మ
పత్నియునగుటఁ జెలియుఁడీ ♦ వత్సలార. ౧౯

మక:—కానేమి?

లవం:—తమరు సెలవిచ్చినట్టే.

కామం:-వత్సా! మకరంద! మాలతి కీయఁబడిన యీ పెండ్లినగలు దీసికొని చాటునకుఁబోయి పెండ్లిప్రయత్నముమీఁద నుండుము. [అని పళ్లెము నిచ్చుచున్నది.]

మక:—చిత్తము. ఇదిగో నీబొమ్మ తెరచాటునకుఁబోయి వేషమును ధరించుచున్నాను. [అట్లు చేయుచున్నాఁడు.]

మాధ:-దేవీ! ఇది చెలికానికి సులభమే కాని యిందువల్ల చిక్కు-చిక్కులు కలుగును.

కామం:-నీకెందుకోయి యీచింత?

మాధ:- ఎందుకు? భగవతికే తెలియఁగలదు.

మక:-[ప్రవేశించి నవ్వుచు] వయస్యా! ఇదిగో మాలతినైనాను. [అందఱు నాశ్చర్యముతోను సంతోషముతోను జూచుచున్నారు.]

మాధ:-[మకరందుని బిగ్గఁ గౌఁగిలించి] దేవీ! నందనుఁ డదృష్టవంతుఁడేసుమీ! యేమన్న ఈవేషముతోనున్న మన ప్రియవయస్యునిఁజూచి మనసా కించిద్భోగమయినను పొందఁగలఁడు.

కామం:-చిరంజీవులయిన మాలతీమాధవు లిద్వరును వివాహమంగళార్థ మిందుండి యీచెట్లతోఁపుగుండ నడువుఁడు. అక్కడ దిగ్గియవెనుక నుద్యానవాటమునం దవలోకిత, వైవాహికసామగ్రియంతయు సిద్ధముచేసి కొని యుండును. మఱియు,

మ. కలితోత్కంఠ కశోరకేరళవధూ ♦ గండాచ్ఛ పాండుచ్ఛదా
వలితాంబూలలతాపినద్ధ ఫలిత ♦ వ్యానమ్రపూగద్రుమం
బులు, తక్కోలకజగ్ధముగ్ధవికిర ♦ వ్యాహారవంబుల్ కడుం
బొలుచుం బ్రేంఖిత మాతులుంగతతులా ♦ భూభాగముల్ రమ్యమై.

మదయంతికా మకరందులు వచ్చువఱకును మీ రక్కడ నేయుండుఁడు,

మాధ:-[సంతోషముతో] పెండ్లిమీఁదఁ బెండ్లియు శుభముమీఁద శుభమును అగునుగాక!

కల:-ఏమియదృష్టము! నాకు నిదియొక వేడుకగూడనా?

కామం:-మీరు సందేహింపఁ బనిలేదు.

లవం:-చెలీ! వినుచున్నావా?

కామం:-వత్సా! మకరందా! భద్రా! లవంగికా! మనమిందుండి పోదము.

మాల:-చెలీ! నీవుకూడ రావలయును.

లవం:-[నవ్వి] ఇప్పుడు మేమెందుకు తొలఁగిపోక? [అని కామందకీ లవంగికా మకరందులు నిష్క్రమించుచున్నారు.]

మాధ:-ఇప్పుడు నేను

మ. ప్రకటానంగనిదాఘతాపముశమిం ♦ పన్ దీనియామూలకం
టకయుక్కోమలబాహునాళమునఁగాం ♦ తంబైనమూర్ధాంగుళీ
నికరంపుందళవాకరంబుసరసిన్ ♦ గెందామరన్ హస్తినా
యకుఁడుంబోలెఁగరంబుసాఁచి,కొనియే ♦ నామోదముంబొందదన్.

[అందఱు నిష్క్రమించుచున్నారు.]

షష్ఠాంకము-సంపూర్ణము.

—o—

మాలతీమాధవము

సప్తమాంకము

ప్రథమరంగము — నందనమంత్రిగృహము.

[తరువాత బుద్ధరక్షిత ప్రవేశించుచున్నది.]

బుద్ధ — ఆహా! కామందకి నేర్పు? చూచువారి కించుకంతయు నానవాలు దెలియకుండునట్లుగా మకరందునికి మాలతీవేషము వేయించి యాతనిని మంత్రిగారి లోఁగిటిలో నందనునకుఁ బెండ్లిచేసి రహస్యము బయలు పడకుండ మెలఁకువతోఁ గాపాడినది. ఇప్పుడు పెండ్లికూఁతురును వెంటఁ బెట్టుకొని నందనునియింటికి వచ్చినారము. పిమ్మట నందనుని సెలవడిగి కామందకి స్వగృహమునకు వెళ్ళినది. ఇది కౌముదీ మహోత్సవమునకు సమయముగాకపోయినను అత్తవారింటికిఁ గ్రొత్తకోడలు వచ్చినందునఁ బరిజనులందఱుఁ బండుగుచేసికొని త్రాగి యొడలెఱుఁగక పండుకొనియున్నారు. కనుక నీప్రదోషసమయము మాయుద్యమముల కనుకూలముగా నుండఁగలదు. ఇప్పుడే కామోద్రేకముచే నందనుఁడు నన్ననుగ్రహింపుమని మాలతీ వేషధారియైన మకరందుని కాళ్ళమీఁదఁబడి యప్పటికిని గార్యముఁ గానక బలాత్కారముగా మీఁదఁబడినాఁడు. అంతట మకరందునిచే నిష్ఠురముగా నిరాకరింపఁబడినవాఁడై నందనుఁడు రోషావేశముచే మాట తడఁబడఁ, గన్నుల నీరు గ్రమ్మ, మొగము జేవురింప 'ఛీ! చిన్నతనములోనే చెడిపోయిన యీ చెడిపెతో నాకేమి ప్రయోజనము?' అని తిట్టి యొట్టుఁబెట్టుకొని పడకిల్లు విడిచి యవలికి లేచిపోయినాఁడు. కాఁబట్టి యిప్పుడీ వృత్తాం

తమంతయుఁ దెలియఁజెప్పి మదయంతికం దోడుకొనివచ్చి మకరందునితోఁ గూర్చెదను. [అని నిష్క్రమించుచున్నది.]

[ఇది ప్రవేశకము.]

ద్వితీయరంగము—నందనుని పడకగది.

[తరువాత శయ్యాగతుఁడై మకరందుఁడును, లవంగికయుఁ ప్రవేశించుచున్నారు.]

మక:-లవంగికా! బుద్ధరక్షిత వచ్చెనా భగవతియొక్క తంత్రము విజయమునొందినట్టే!

లవం:-అయ్యా! సందేహమెందుకు? ఇదిగో నందెలచప్పుడువలె నున్నది. ఆమిద్దమీఁదవెళ్ళి బుద్ధరక్షిత మదయంతికను దీసికొని వచ్చుచున్న దని తలఁచెదను. కాబట్టి యుత్తరీయము మోమునఁ బెట్టుకొని నిద్రించుచున్నవానివలె నుండుము. [మకరందుఁడట్లుచేయుచున్నాడు.]

[తరువాత మదయంతికయు బుద్ధరక్షితయుఁ బ్రవేశించుచున్నారు]

మద:-చెలీ! నిజముగా మాయన్నగారికి మాలతిమీఁదఁ గోపము వచ్చినదా?

బుద్ధ:-నే నబద్ధముచెప్పుదునా?

మద:-అయ్యో! యేమికీడు మూఁడునోగదా! నాకు మిగులభయముగా నున్నది. కాఁబట్టి చెలీ! రమ్ము! పోయి వక్రచిత్తురాలైన యామాలతిని మందలింతము. [అని నడచుచున్నారు.]

బుద్ధ:-ఇదే పడకిల్లు [ఉభయులు ప్రవేశించుచున్నారు.]

మద:-చెలీ! లవంగికా! మీ ప్రియసఖి నిదురించుచున్నదా?, మెలఁకువగా నున్నదా?

లవ :-చెలీ! రమ్మ! రమ్మ! దీనిని లేపకుము. ఇది యింతవఱకు నేడ్చియేడ్చి యిప్పుడే కొంచెము కన్నుమూసిన దనుకొనుచున్నాను. నీవీ మంచముమీఁదఁ గూర్చుండుము.

మద:-[అట్లుచేసి] ఈగయ్యాళి యెందుకే దుఃఖించుచున్నది?

లవం:-ఏమో; అమ్మా! నాకును దెలియకున్నది. క్రొత్త పెండ్లికూఁతుల నెట్లు మచ్చిక చేసికోవలెనో చక్కగా నెఱిఁగినవాఁడు. సుందరుఁడు. నిపుణుఁడు. మధురభాషణుఁడు. అటువంటి మీయన్నగారిని బెండ్లాడఁ గలిగియు మాప్రియసఖి దుఃఖించుచున్నది.

మద:-బుద్ధరక్షితా! చూచినావే! చూచినావే! యిది యెదురుకెదురు మఱలనే యెత్తి పొడుచుచున్నది.

బుద్ధ:-ఇది యెత్తిపొడుపులాగున్నదే కాని యెత్తిపొడుపే కాదు.

మద:-ఎందుచేత?

బుద్ధ:-తన్ను బ్రతిమాలుచుఁ బెనిమిటి తనకాళ్ళమీఁదఁ బడినప్పుడతనిని గౌరవింపకపోవుట యనునది లజ్జాదోషముగాని మఱియొకటికాదు. ఆవిషయమున దీని ననవలసినపనిలేదు. సరేకాని ప్రియసఖీ! కోతికిఁ గొబ్బెరకాయ దొరికిన ట్లబ్బినదికదా! యని యెబ్బెత్తికములేకుండ దబ్బుదబ్బునఁ గ్రొత్తపెండ్లికూఁతురుమీఁద వెళ్ళిపడి, యది తన్నుఁ జేరనీక చెదరఁ గొట్టఁగాఁ దెల్లఁబోయి తెలివితక్కువవాఁ డనిపించుకొని నీయన్నగారు దానిని మీఁదు మిక్కిలి నోట వచింపరాని దుర్భాషలాడువాఁడఁటమ్మా! ఇంతతప్పు మనయొద్దనుండఁగా నెత్తిపొడిచినదన్న నెత్తిపొడుపదఁటమ్మా! "కుసుమసధర్మాణోహి యోషిత స్సుకుమారోపక్రమాస్తా స్త్వనధిగత విశ్వాసైః ప్రసభముపక్రమ్యమాణా స్సద్యస్సంప్రయోగ విద్వేషిణ్యో భవంతి" అని కామసూత్రకారులు చెప్పినట్లు క్రొత్తపెండ్లికూఁతులనఁగాఁ బుష్పములవంటివారు. వాండ్రను మృదువుదప్పకుండ సమీపింపఁదగ్గది. చనవుచిక్కించు

కొనః యే బలాత్కారముగాఁ గవయఁజూతురేని అట్టివారియెడల వారి కప్పుడే బలవత్తరమైన విద్వేషముకలుగును.

లవం:-[కన్నీళ్ళతో] లోకములోఁ బురుషులుంలేరా! కన్యకలను బెండ్లాడరా? యెక్కడనైనను నెవ్వరైనను లజ్జయే యలంకారముగాఁ గలిగి యేపాపము నెఱుఁగని ముద్దరాండ్రైన కులకన్యకల, నీప్రకారముగాఁదగుదు మని నోట వచింపరాని దుర్భాషలాడి పునస్సంగగులఁజేసిరా? యీపాప మిక్కడనే పండిపోయినది. ఇటువంటి పరాభవములే కాఁబట్టిగదా స్త్రీల మనస్సువిఱిచివేసి పండువంటి కాఁపురములు పాడుచేసి యావజ్జీవాంతము వారికి హృదయశల్యములై తీఱని దుఃఖము దెచ్చిపెట్టెడివి? అందుచేతనే యాఁడుపిల్లది పుట్టినదనఁగానే బంధువులందఱకు గుండెలోఁతగానుండును.

మద:-చెలీ! బుద్ధరక్షితా! మనప్రియసఖి లవంగికకు మనసు చాల నొచ్చినది. మాయన్నగారంత గొప్పయపరాధము చేసినాఁడా?

బుద్ధ:-చేయకేమి? మేమును విన్నాము. "ఛీ! చిన్నతనములోనే చెడిపోయిన యీ చెడిపెతో నాకేమి ప్రయోజనము? దీని మొగముఁజూచిన నాకుఁ బెద్దయొట్టు" అని యేమేమో పలికి తిట్టుమఁ దిమ్ముమఁ బడకిల్లు విడిచి యవలికి లేచిపోయినాఁడు.

మద:-[చెవులుమూసికొని] అన్నా! యెంత పరువుతక్కువమాటలు! ఎంత పొరఁబాటు! చెలీ! లవంగికా! యిప్పుడు నీమొగముఁజూచుటకు నాకుఁ జిన్నతనముగానున్నది. అయినను తగుదునమ్మా యని కొంచె మాలోచన చెప్పవచ్చినాను.

లవం:-చెప్పవచ్చును. ఈజనము నీకు స్వాధీనమే.

మద:-మాయన్నగారి దుశ్శీలతయు నప్రతిష్ఠయు నీపాటికిఁ జాలును గాని, పోనీ మీరైనను 'ఎటువంటివాఁడైననేమి? పెనిమిటిగదా!' యని యాతనిమనస్సునుబట్టి పెళ్ళఁదగినది. గొప్పయింటఁబుట్టినవారినోట వెడలఁ గూడనిమాట లతఁ డాడుటకుఁ గల మూలమేమో మీరు తెలియకున్నారు.

లవం:- లేనిమూలము మాకెట్లు తెలియును?

మద:- ఆ మహానుభావుఁడైన మాధవునియందు మాలతికేదో కొం చెము వాఙ్మాత్రముండెడిది. కానినే యిప్పుడు జనులు గుంపులుగూడి గొప్ప ప్రవాదముగాఁ జెప్పుకొనుచున్నారు. అందుచేతనే యిప్పు డింత మట్టుకు మునిఁగినది. కాబట్టి నే! భర్తయెడల ననుహృదయము కేవల ముపేక్షవహించినది. కూడదని చెప్పి వారించును. వారించనేను నీ కెందు వలనఁ జాలఁ బాతివ్రత్యమున్నదిసుమీ. స్త్రీలు తిరుగును దిగ్గ్రహణములేని గుండె నిబ్బరము గలవారు. ఎఱుఁగనేరరుగాని యిటువంటి సంకష్టముపట్టి పురు షులకు మనస్తాపము గలిగింతురు. సరేకాని మదయంతికి చెప్పినదని చెప్పు కుమీ!

లవం:- ఓసీ! యసంబద్ధలోకప్రవాదమోహితురాలా! పోవే! నీ మాటలు నాకు గిట్టవు.

మద:- చెలీ! కోపపడకు నీవు శ్యామాయను. మీరు చెప్పుటయైనది కదా. నామాట యొక్కించుక వినుడు. మీరిప్పుడును నెఱుఁగరు. మే మీవరకే యెఱుఁగుదుము. అట్లైననేమి? మాలతి మాధవానురక్తురాలు. కాదందువేని దాని యవయవములట్లు పసిపసివాడి లేఁత మొగిలిపొట్ట వలెఁ దెలుపువాఱియుండుట కేమికారణము? స్వహస్తములతో మాధవుఁడు కూర్చియిచ్చిన వకుళమాలికను అది ప్రాణపదముగాఁ గంఠమందేల ధరింప వలెను? మాధవుని శరీరము కూడఁ జిక్కియుఁ జక్కనయి పరిభాతచంద్రమం డలమువలె వెలవెలఁ బాఱియుండుట కేమినిమిత్తము? మఱియు ఆనాఁడు మనమందఱము కుసుమాకరోద్యానము చేరువవీథి మొగములోఁ గూడుకొన్న ప్పుడయ్యిరువురిచూపులు నెట్లు తారసిల్లెనో నేను కనిపెట్టలేదా? అట్టి హొయలుమీఱ బయలుదేఱి యుప్పతిల్లిన కుతూహలంబుచేఁ జప్పన నల్ల ములఁ గ్రొవ్విరిదాఁట నీటులుపచరించి నూటిగ సంచరించు చారుతారకలం

ప్రవేశించి యనంగాచార్యుండు శృంగార ప్రాచుర్యముగ నఖిలాగమముల నుపన్యసించుచుండ వారిచూపులు చూపిన నేరుపులు చూచి తీరవలెనే కాని దూరముగనుండి తెలుపనలవియగునా? మఱియు నింకొకటి. మాయన్నగారికి మాలతినిచ్చినారన్న మాట వినఁగానే యిప్పుడే యీమట్టుగనే లోతులు పెల్లగిల్లి గుట్టులు బట్టబయలయి కత్తివ్రేటుపయిచిన నెత్తురులేక గుండెలు కూలఁబడి వారుండుట కేమి హేతువు? ఇంకొకటి చెప్పమఱచినాను.

లవం:- చెలీ! యేమిటది?

మద:- మదయంతికను గాపాడిన యీ మహానుభావుఁడు తెలివి నొందినాఁడని ప్రియము చెప్పినందుకయి మాలతి కేమైన నీయవలసినదని భగవతి తనగడుసుదనపుమాటలచే మాధవునిఁ బురికొల్పఁగాఁ నతఁడును మంచిదని మాలతిని గౌఁగిలించుకొని దానికిఁ బారితోషికముగాఁ దన హృదయమును జీవితమును ఇచ్చివేసినాఁడు. అప్పుడు నీవే కాదఁటే లవంగికా! "మాప్రియసఖి కింతకంటెఁ గోరఁదగిన యనుగ్రహము లే"దని చెప్పితివి? జ్ఞాపకము లేదఁటే?

లవం:- ఎవఁడు చెపుమా ఆమహానుభావుఁడు?

మద:- చెలీ! నాఁడు నే నాఘోరరూపమైన క్రూరశార్దూలము బారింబడి దిక్కుమాలినదాననై విలపించుచుండఁగా నెక్కడనుండియో నిర్హేతుక బాంధవుఁడై సమయమునకువచ్చి తన దొడ్డభుజములతో సన్నద్ధుకొని సకలభువనైకసారరమణీయమగు తనకాయమును నానిమిత్తము బలిపెట్టుటకు నొప్పుకొని నాముప్పు దప్పించినాఁ డతఁడే కాఁడఁటమ్మా? అతఁడే కాఁడఁటమ్మా మెండుగ బలిసి కండపట్టి పిక్కటిల్లెడి వెడఁదఱొమ్మపై క్రొత్తగఁ గ్రమ్మిన నెత్తురుగాయములు చూచువారికి మంకెన పూలదండ వలె దోఁచుచుండ, గండుమీఱి వజ్రసఖములగు వాఁడి నఖములతోఁ దన్నుఁ జీఱుగడఁచినట్లు పడమొత్తవచ్చిన దుష్టశార్దూలమును నానిమిత్తము చంపిన కరుణాసముద్రుఁడు?

లవం:-ఊఁ; అతఁడా? మకరందుఁడు!

మద;-[ఆనందముతో] చెలీ! యేమన్నావు!

లవం:_చెలీ! మకరందుఁడని చెప్పుచున్నాను [చిఱునగవుతో మదయంతిక శరీరమును స్పృశించి]

ఉత్సాహ.

అగుదుమీవు చెప్పినట్టు ♦ లట్టివాగమే, నిజం
బగనువీధి మొగముఁ గనని ♦ ముద్దరాలవీవుగా!
సగముకథయుఁగాకమును పె ♦ జల్లుమనుచునీయొడల్
గగురుపొడిచె నేమికతమొ! ♦ కడిమిపూచినట్టుగన్. ౧

మద:-[సిగ్గుతో] చెలీ! యెందుకు నన్నెకసక్కెమాడెదవు? చెప్పెదను విను. అప్రికారముగా యముఁడుమ్రింగిన నాప్రాణమును బలాత్కారముగా మరలించుటకయి తనప్రాణము నడ్డువైచి పనివూని మహోపకారమొనర్చిన యా మహానుభావునికథను వినఁగానే నామమును స్మరించుకొనగనే నాకెంతో సుఖముకలుగుచున్నది. బెబ్బులిగొట్టిన గట్టిదెబ్బలకు దేహము సొమ్మసిలి చెమ్మటలుగ్రమ్మగా, నల్లగలువలఁగేరు కన్నులనుమూసికొని, నేలఁ బాదుకొల్పిన చేతిఖడ్గము నూఁతచేసికొని ధైర్యమూని నిలువఁబడియుండ, మదయంతికనిమిత్తము మహార్ఘ జీవితమును వెచ్చపెట్టిన మహాభాగుని నీవప్పుడు కన్నులారఁ జూచియుండలేదఁటే! [స్వేదాది వికారముల నభినయించుచున్నది.]

బుద్ధ:-[దానిశరీరము స్పృశించి] చెలీ! నీయొడలు బాగున్నదికాదే! మకరందునిఁ బొందుట కుబలాటపడుచున్నానని నీవుచెప్ప నక్కఱలేకయే నీశరీరమే చెప్పుచున్నది.

మద:-(సిగ్గుతో) చెలీ! పోవే! నేను నా జతకత్తెయఁ జెలికత్తెయు వగు మాలతిని జూచి నేర్చుకొన్నాను.

లవం:- సఖీ! మదయంతికా! ఇక్కడకు మాకును దెలియదగ్గది తెలిసినది. చల్లకువచ్చి ముంతదాఁచిన కార్యములేదు. కాఁబట్టి కోపపడక గుట్టుచేసి వారివీఁడను వీరివీఁడను బెట్టక యున్నది యున్నట్టు నీ వృత్తాంతమేమో చెప్పుము. సుఖముగాఁ గొంచెము పొద్దుపుత్తము.

బుద్ధ:- సఖీ! లవంగిక చెప్పినది శోభనప్రదము.

మద:- ప్రియసఖులడుగుచున్నప్పుడు చెప్పక తీఱునా?

లవం:- అటయిన నీవు పొద్దులెట్లు వెళ్ళఁబుచ్చుచున్నావో చెప్పుము.

మద:- సఖీ! వినుము. బుద్ధరక్షిత చెప్పినమాటల మొగ్గలమునుబట్టి నమ్మికపుట్టి నాఁటమొదటనే నాహృదయము మాతనిఁజూడవలెనని తహతహపడుచుండెను. పిదపవాత దైవయోగముచేఁ జిరకాలమున కాతనిఁ జూడఁగలిగి యప్పటినుండియును సహింప శక్యముగాని దుఃఖసంతాపముచే మనస్సు దహించుకొనిపోవ, మున్నెన్నఁడుఁ బడియెఱుంగని మదనజ్వరంబు తలమొదలు కాలిపెఱుకుంగల యవయవాంగములనెల్ల నలమి సెగపొగలెగయించి పీల్చి పిప్పిఁజేసి జీవితాశలు తగ్గించుచుండ, నాతెఱఁగుఁజూచి పరిజనులు బెంగఁగొని యంగలార్చుచుండ, అడియాసలుడుగుటె తడవుగ సులభముగఁ బొందఁదగిన మరణసుఖమును బొందనీక యీ బుద్ధరక్షిత యాడు ప్రతికూలవచనములచే హృదయంబుచెదరి చీకాకుపడుచుండ నిట్లు మొండి బ్రతుకు బ్రతుకుచున్నాను. వెడఁగుకోరికల త్రిప్పులకులోనయి బ్రమసి వెఱ్ఱినై తలఁచిన తలఁపులందును గాంచిన కలలయందును ఆ సుందరాంగునే చూచుచుందును. అంతట నతఁడును నన్నుగూర్చి యుద్భవించిన యద్భుతాశ్చర్యములతోఁ, జెఱకుగల్లుగొనిన మనుజునివలెఁ గయిపెక్కి తిరుగుడుపడి కనుదలిదమ్ములు జేవురింపఁజేటి పాటి యొగదిగఁ జూచుచుందును. పిమ్మటఁ బద్మకేసరంబులు మేసి గుబాళించు రాయంచ రొలుంగు తెఱంగున గురగురమని గొంతుకలోనినుండి గంభీరముగవెడలి శబ్దంబును నుడి

కారంబుతోరమై వీనుగ్రంతల జానుమీఱ "హలీ! మదయంతికా!" యని నన్నుఁ బలుకరించును. అంతట నిక్కంపుప్రల్లభుండునుబలె నాచెంతఁజేరి యొక పైకిఁబోదలుఁ పర్యోదకొంగును దిట్టతనంబునఁబట్టి తిగిచి గుట్టుచెఱిచి అట్టుపఱిచి గదిరిన భయంబున నాహృదయంబు దడదడమని కొట్టుకొనుచుండ నన్ను పఱియింత వెఱపించును. వెఱపించి యప్పుడే పైఁటకొంగుమీఁది తన చేయి చప్పునఁదీసివైచి యప్పటి నాసొంపు దిలకింపఁగోరి చూచుచుండును. అప్పుడు నే నగ్గలంబగు సిగ్గుపెంపున దిగ్గునఁ జన్నుమొగ్గలకుఁ బ్రౌఢ కమల నాళములంబోని బాహునాళములం జాటుచేసికొని యావలకుఁబోదమని లేవఁజూడ, నితంబబింబముల విజృంభణంబునకు నిలువలేక సడలిపడిన యొడ్డాణంబు నాతోడల కడ్డమయ్యెను. ఇట్లు సంకిలియయి యంకిలిసేసిన యవయవంబుల నడవడికి మిగుల విసుగుఁజెందినట్లు కసరుకొని మఱి వ్యసన పరంపరచే హృదయంబు విసిగి వేసారి కాయగాచినట్లు కఠినత్వము వహింం చితిని. కాని యప్పుడే చిత్తంబు మెత్తఁబడి నే నా రసికోత్తమునివంక వలపుదెలుపు నిడ్డంపు నిడువాలుఁజూపుల నేఁకటఁదీఱఁ జూచితిని. ఈసన్న రెఱిఁగి యా వన్నెకాఁడు నన్నుజూచి చిఱునవ్వునవ్వి యదిరిపాటునఁ దన బాహుదండములచేఁ గదలమెదలకుండ నన్నుఁబొదివి, బెబ్బులిగోటిదబ్బల యాకార మచ్చుపడునట్లు మెచ్చుగులుకఁ బ్రియసఖులు లిఖించిన వికట పత్రవైఖరులచేఁ జెలువుమీఱు నా యెదురురొమ్ము నదిమి కౌఁగిలించి, తొట్రు పాటుచే నే నిట్టట్టు గొట్టుకొన్నప్పుడు చెదరి వీడిన నా కేశపాశంబును జేతఁబట్టుకొని తీఱికగ నాముఖావయవంబుల సౌరుదేఱిచూచి నేనుపు మెఱయఁ జెక్కిలి మొగదలను మెత్తమెత్తఁగ గుత్తంపుఁ జిగురుమోవి యొత్తి యొత్తి ముద్దాడునప్పు డేమిచెప్పుదును. ప్రియసఖీ! నాశరీరంబునకు వింత పోయగంబు ఘటిల్లె. ముప్పిరిగొన్న సాధ్వసానందములచే నా యవయవం బులు నావిగాకపోయెను. నాప్రాణంబు లెందుఁబోయెనో నేనెఱుఁగనైతిని. అప్పుడా దుండగీఁడు తన ధూర్తవ్యాపారమున కనుగుణముగా నన్నేమేమొ

బ్రతిమాలుట మొదలుపెట్టినాఁడు. ఇట్లు చెలికత్తెలు చూచుచుండఁగా వన్నియు ననుభవించి యట్టె మేలుకనునప్పటికిఁ దిరిగి యెప్పటి పాడు ప్రపంచము సిద్ధమైనది.

లవం:- చెలీ! మదయంతికా! అంతయు బాగుగానే యున్నదికాని అప్పుడు బుద్ధరక్షిత నీ ప్రక్కదప్పటిమీఁదిమన్మథకేళిచిహ్నములనుజూచి యొకసొగసుగాఁ బరిజనులకుఁ దెలియకుండఁ జెలునవ్వునవ్వినది. చెప్పినావు కావు.

మద:- ఓసి పోవె యీలాటి కోడిగములాడక!

బుద్ధ:- ఓసీ! లవంగికా! మనసులో మగఁడుండఁగా మంచముమీఁద నేమియుండునే? (అనునయముగా) చెలీ! మదయంతికా! యిటువంటి వన్నియు మాలతి చెలికత్తెగనుక దీనికి బాగుగాఁ దెలియునే.

మద:- తప్పు తప్పు మాలతిన బ్లగతాళిచేయకు.

బుద్ధ:- చెలీ! మదయంతికా! చెప్పెదనంటేని నిన్నొక్కటి యడుగుచున్నానే.

మద:- ఏమీ! యిప్పటికిఁగూడ నేను చెప్పనిదాననేనా! నాకు నీవును ప్రియసఖి లవంగికయు గుండెకాయగారఁటే!

బుద్ధ:- అటయినఁ జెప్పుము. నీవు తిరిగి మకరందునిఁ జూడఁగలిగిన మొదల అప్పుడు నీవేమిచేయుదువే?

మద:- వాని యొక్కొక యవయవముమీఁదనే వ్రాలి తగులుకొని కదలిరాక నిలిచియుండు నాకన్నదోయికిఁ దడవు పండుగు చేసికొనియెదను.

బుద్ధ:- అప్పు దతఁడుమన్మథ బలాత్కారముచేఁగందర్పజననివగు నిన్నుఁ బురుషోత్తముఁడు రుక్మిణినివలెనే సందిట నెగనెత్తుకొనిపోయి సహధర్మచారిణింగాఁ జేసికొన్న నీవేమి చేసెదవే?

మద:-(నిట్టూర్పుపుచ్చి) ఏమిప్రయోజనము! నన్ను మొదటనుండియు నీవే యిట్లాడించుచున్నావు.

బుద్ధ:-చెలీ! చెప్పుము.

లవం:-చెలీ! చెప్పనక్కఱలేదు. గుండె దుడుకును సూచించు దీని నిట్టూర్పే చెప్పుచున్నది.

మద:-చెలీ! నేనెవతెను? ఈశరీర మెవరిది? అతఁ డెప్పుడు నన్ను మృత్యువునోటనుండి బైటికిఁ దీసినాఁడో యప్పుడే యతనిసొత్తైతిని.

లవం:-చెలీ! నీయౌదార్యమునకుఁ దగినట్లు పలికితివి.

బుద్ధ:-చెలీ! యిది మఱచిపోయెదవుసుమీ!

మద:-అదిగో రాత్రి రెండుయామములయినదని సూచించుటకయి తప్పెట వాయించుచున్నారు. ఇప్పుడువెళ్లి నందనుని మందలించియో కాలు సేతులుపట్టి బ్రతిమాలియో మాలతిమీఁద నాతనికి మక్కువపుట్టించెదను. (అని లేవఁబోవుచున్నది.)

మక:-(మొగముమీఁది ముసుఁగుదీసికొని దానిని చేతితోఁ బట్టుకొనుచున్నాఁడు.)

మద:-చెలీ! మాలతీ! మేలుకొన్నావా? (చూచి సంతోషముతోను భయముతోను) ఓహో! వేఱువిధముగానున్నదే! ఏమియిది?

మక-చ. వనజదళాయతాక్షి! యిటు ♦ పట్టిభయంబునుబొందనేల? నీ
చనుఁగవతోఁ త్రుటిపాటునకు ♦ సైకపుఁగౌనసియాడుచుండఁగా;
ననుభవదీయదాసునిమ ♦ నంబుననన్యుఁగనెంచనేలనీ
యనివవిభావనారతము ♦ లందుబహూకృతుఁడైనవానినిక్.

బుద్ధ:-(మదయంతిక మొగమెత్తి)

ఉ. * పెల్లుగఁ గోర్కెనివ్వనికిఁ • బెంచితొ యీప్రియుఁ డీతఁడేను మీ,
యెల్లరు నింట నిద్రగొని • యేమఱుపాటున నున్నవారు, అం
పిల్లెనిరుల్, కృతజ్ఞవయ్యు • మేలొదఁగూర్పఁగ రమ్ము పోదమీ
పల్లవపాణి! యందియలు • పైకిడి సందడి సేయకుండఁగన్. 3

మద:-చెలీ! బుద్ధరక్షితా! యెక్కడకు మనమిప్పుడు పోఁదగినది?

బుద్ధ:-మాలతియున్నకడకు.

మద:-మాలతి యంత సాహసము చేసినదా?

బుద్ధ:-చేయకేమి! నీవిట్లనుచున్నావేమి? "నేనెవ్వతెను? ఈ శరీరమెవ్వరిది?" అవియన్నియు వెళ్లిపోయినవా?

మద:-(కన్నీరు రాల్చుచున్నది.)

బుద్ధ:-మహాభాగ! ఇదిగో మా ప్రియసఖి తనకుఁదానుగానే మీ యధీనమగుచున్నది. స్వీకరింపుము.

మక-తే. గీ. ధన్యుఁడను నేఁడు; నాకేల • యన్యమొకటి?
జవ్వనము ఫండెఁబండువు • నివ్వటిల్లెఁ
గామదేవుఁడు నామీఁదఁ • గరుణఁ జేసి
బంధుకృత్యంబు నెరవేర్చె • వాఁడు గాఁగ. ౪

కాఁబట్టి యీ ప్రక్క గుమ్మమునఁ బోదము. (మెల్లగా నడుచుచున్నారు.)

---

* ఆ. వె. "నీప్రియుండితండు • నిద్రాణము గృహంబు,
తమము గాఢతమము • దగఁ గృతజ్ఞ,
వయిశుభంబు నడపు • మందియల్ పయికెత్తి
మొరయకుండ రమ్మ • పోదమిపుడు." పాఠాంతరము.

మక:- ఓహో! యీ యర్ధరాత్రివేళ జనసంచారములేక, యీ రాజమార్గ మెంత రమణీయముగనున్నది! ఇప్పుడు.

మ. వలభీతుంగగవాక్షమార్గములచేఁ ♦ ప్రాసాదముల్ సొచ్చియి
మ్ములనందుండి సురాపరీమళములం ♦ బూదండ నెత్తావులన్
బలితంపుంగపురంపుఁగొమ్మ వలపుం ♦ ప్రాపించి వీతెంచు నీ
తలవాత్రం బెటిఁగించెదున్ యువజనో ♦ ద్యత్కేళిదాంపత్యముల్. ౫

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

సప్తమాంకము సంపూర్ణము.

మాలతీమాధవము

అష్టమాంకము

ప్రథమరంగము - కామందకీ గృహము.

[తరువాత అవలోకిత ప్రవేశించుచున్నది.]

నందనమంత్రిమందిరమునుండి ప్రతినివృత్తురాలైన కామందకీదేవికిఁ బాదాభివందన మాచరించితిని గదా. కాఁబట్టి యిప్పుడు మాలతీమాధవు లున్నయెడకుం బోయెదను. (ఇటునటు నడచి) వీరిగో! మాలతీమాధవులు, హాయిగా నీగ్రీష్మఋతువులో సంజవేళ జలకమాడి యీ దిగ్గియదగ్గఱ నరుగు మీఁదఁ గూరుచున్నారు. చేరఁబోయెదను. (అని నిష్క్రమించుచున్నది.)

ఇది ప్రవేశకము.

ద్వితీయరంగము—తోఁట.

[తరువాత మాలతీమాధవులు ప్రవేశించుచున్నారు.

అవలోకితయుఁ గూర్చున్నది.]

మాధ—(ఆనందములో) మన్మథునికిఁ బ్రాణమిత్రమగు నిశీథము యొక్క యౌవనలక్ష్మి వర్ధిల్లుచున్నది. అట్లేకదా!

తే. గీ. వాయువేగంబుచే రేఁగి ♦ పఱచి మింటఁ
గ్రమ్మ కమ్మ గేదఁగిదుమా ♦ రమ్మనంగఁ
బూపవెన్నెల రొండిన ♦ ముదురుతాళి
దళము తెలివూని చీల్చెడు ♦ ధ్వాంతమెల్ల.

(తనలో) వామశీలురాలైన యీమాలతిని నేనెట్లు లోఁబఱచుకొందును? కానీ యిట్లు పలికెదను. (ప్రకాశముగా) చెలీ! మాలతీ! ఇప్పుడే సాయంతనస్నానము చేసి చల్లఁగఁ గూరుచుంటివి గనుక నీకిప్పుడు తాపశాంతియగ్యోడి సదుపాయ మొకటి మనవిచేసికొనుచున్నాను. అది యేమో యని మఱియొకలాగునఁ దలఁచెదవుసుమీ.

ఆ. వె. జాఱుచుండఁ గుచుల ♦ జలబిందువుల్, కుచ
యుగము నడుమఁ జలువ ♦ లూరుచుండ,
మొలక లెత్తి మేనఁ ♦ బులక లొప్పుచుండఁ
గరుణఁజూచి నన్నుఁ ♦ గౌఁగిలింపు.

ఓసీ! మాలతీ! జాలిలేనిదానా!

ఉ. ముప్పిరిగొన్న భీతిమెయిఁ ♦ బుట్టిన చెమ్మటబొట్లు గ్రమ్మఁగా
నొప్పగు నీదుబాహుయుగ ♦ మొయ్యన నామెడఁ జుట్టఁబెట్టి, నన్
దప్పిరిలంగఁ జేయఁగఁ గ ♦ దే! చెలి! రేచెలి వెల్గుసోఁకులం
జప్పన జాఱువాఱు నల ♦ చంద్రమణిస్ఫుటహారవైఖరిన్. 3

పోనీ యిప్పు డంతదూరమెందుకు? ఈజనుఁడు నీయాలాపసౌఖ్యము ననుభవించుటకును అర్హుఁడు గాకపోయెనా?

చ. మలయసమీరచంద్రికల ♦ మాఁడిన పోఁడిమిఁ జూపు మేనికిం
జెలి! నినుఁ గౌఁగిలించుకొని ♦ చెందుసుఖం బది లేదె లేదుగా
గొలగొల గండుఁగోయిలలు ♦ గూయఁగఁ జీఁదఱఁగొన్న నాకు నీ
వలఁగలకంఠి! పల్కుయిన ♦ నూల్కొనఁ జేయవె ముద్దుగుల్కఁగన్.

అవ—ఓసి మనసునిబ్బరము లేనిదానా! యింతకుముందే కాదఁటే మాధవుఁడు క్షణము కనిపింపక పోఁగా విలవిలలాడి నీవు నాతో "ఆర్యపుత్త్రుఁడువెళ్లి చాలఁ దడవయినది. ఎంతసేపటికి వచ్చునోకదా! ఎప్పుడు

చూతునో కదా! యీసారి వానివంక జంకుగొంకులేక ఱెప్ప వేయక చూచి యిట్లుపలికెదను. రెండుచేతులతోఁ బొదివిబిగికౌఁగిలిచ్చి గారవించెదను." అనిచెప్పితివి. ఆమాట రెండుఁబోయినవే?

మాల—(అసూయపడినట్లు దానిం జూచుచున్నది.)

మాధ—(పెడమొగముగా) ఓహో! భగవతి ప్రథమశిష్యురాలు సామాన్యురాలు కాదు! ఈమెపాండిత్యము సర్వతోముఖముగాఁ బ్రవహించుచున్నది. ఈమె చూడఁగా అక్షయమైనసుభాషిత రత్నకోశమువలె నున్నది. (ప్రకాశముగా) చెలీ! అవలోకిత చెప్పినది నిజమా? లేక కల్పించినదా?

మాల—(తల త్రిప్పుచున్నది.)

మాధ—చెప్పవేని లవంగికావలోకితల తోడేసరి.

మాల—నాకేమియు - (అని సగము చెప్పి సిగ్గు నభినయించుచున్నది.)

మాధ—ఓహో! ముగింపఁబడకపోయినను మెల్లగా నీమెపలు కెంత మనోహరముగా నున్నది! (చటుకునఁ గనిపెట్టి) అవలోకితా! యిదియేమి?

చ. పుడిసిటఁ బట్టి కాంత్యమృత ♦ పూరముఁ గ్రోలఁగఁ గోరియో యనన్
విడివడి యెందుఁ జంద్రుఁడు ని ♦ వేశితరశ్మిమృణాళదండుఁడై
యదరుచు నున్నవాఁ డల మృ ♦ గాక్షి నిగారపుఁజెక్కుటద్దముం
దడిపెడు నింతలోపలనె ♦ తద్దయుఁ గాఱెడి బాష్పపూరముల్. ౫౯

అవ—చెలీ! యెందుకే యిప్పుడు వలవల కన్నీరు వడుచుచున్నావు?

మాల—చెలీ! లవంగిక నన్ను విడిచిపెట్టివెళ్లి యెంతసేపో యైనది. దానిజాడ యైనను దెలియరాకున్నది.

మాధ—అవలోకితా! యేమనుచున్నది?

-ఏమియు లేదు. మీరిప్పుడు మాటధోరణిని లవంగిక పేరు చెప్పఁగా దానిం దలఁచుకొని సమాచారము తెలియక పరితపించుచున్నది.

మాధ—"నీవు ప్రచ్ఛన్నముగా నందనమంత్రి యింటికింజని యక్కడి వృత్తాంతమరసిర"మ్మని యిప్పుడే కదా కలహంసునిఁ బంపితిని. [సాశంకముగా] అవలోకితా! మదయంతిక విషయమున బుద్ధరక్షితచేయు ప్రయత్నమేమయినఁ గొనసాఁగునట్లున్నదా?

అవ—మహాభాగ! నాఁడు బెబ్బులి గొట్టిన గట్టిదెబ్బలకు సొమ్మసిలి కూలిపోయిన మకరందుఁడు తిరిగి తేఱుకొన్నాఁడని నీకు మాలతి ప్రియము చెప్పినందుకు దానికేమైన నీయవలసినదని భగవతి యాజ్ఞాపింపఁగా అప్పుడు దానికి నీహృదయమును జీవితమును బారితోషిక మిచ్చితివిగదా? యిప్పుడు మదయంతికాలాభమును జెప్పినవారి కేమి బహుమాన మిచ్చెదవో చెప్పుము.

మాధ—అడుగఁదగినదే యడిగితివి. [హృదయమును జూచుకొని] ఇదిగో కామకాననమున కలంకారశోభఁగూర్చిన పొగడచెట్టొసంగిన పూలదండ. ఇదియే కదా నేను సాభిలాషముగా మాలతీ ప్రథమదర్శనము చేసినందుకు సాక్షిణి. దీనిని

మ. చెలి నే గ్రుచ్చినదౌటనో సకియచేఁ • జేకొన్నదై యుంటనో
బలుప్రేమం గుచకుంభపత్త్రలధర • వ్యాసక్తముం జేసి, యా
వలఁ బాణిగ్రహమం చొకండు గనిపిం • పండించి నామీఁదియా
సలు, ధాత్రేయిగ నెంచి, నాకొసఁగెన్ • సర్వస్వదాయంబుగన్.

అవ—చెలీ! మాలతీ! నీ కీవకుళమాలికమీఁద నెంతో ప్రీతిగదా! అందుచేతనే యింత మనసుపడి చూచుచున్నావు. మఱియెవ్వరికిని జిక్కకుండ నీవే దక్కించుకొనుమా.

మాల—ప్రియసఖి ప్రియమును జెప్పుచున్నది.

అవ—ఏదో కాలిచప్పుడువలె నున్నది.

మాధ—[తెరవంకఁ జూచి] వాఁడిగో! కలహంసుఁడు!

మాల—[డాయవచ్చి] హా హా! అదృష్టవంతులరు! మదయంతిక లభించినది.

మాధ—[సంతోషముతో మాలతిని గాఁగిలించుకొని] ఇదిమాకు సంతోషము. [అని కంఠమందు వకుళమాలిక నుంచుచున్నాఁడు.]

అవ—భగవతి పైవేసికొన్న కార్యభారము బుద్ధరక్షిత చక్కఁగానే నిర్వహించినది.

మాల—[సంతోషముతో] ఇదిగో ప్రియసఖి లవంగికకూడ వచ్చుచున్నది. [అని లేచుచున్నది.]

[తరువాతఁ దత్తఱపాటుతోఁ గలహంసుఁడును, బుద్ధరక్షితా
లవంగికా మదయంతికలును బ్రవేశించుచున్నారు.]

అందఱు—మహాభాగ! రక్షింపుము! రక్షింపుము. మార్గమధ్యమందు మకరందుని నగరరక్షకు లడ్డగించినారు. సమయమునకుఁ గలహంసుఁ డక్కడ నుండఁగా వీనినిచ్చి మమ్మిక్కడకుఁ బంపినాఁడు.

కల—మే మిటు వచ్చుచుండఁగా మాకుఁ గలకలము వినఁబడ్డది. అందుచేతఁ బౌరకక్ష్య బల మింకొకటికూడఁ బోరవచ్చిన దని యూహించుచున్నాను.

మాల—అవ-ఛీ! ఇప్పుడే సంతోషమును ఇప్పుడే విచారమునా?

మాధ—సఖీ! మదయంతికా! నీరాక మాకు సంతోషకరముగా నున్నది. మాగృహము నలంకరించితివి. మీరందఱు స్వస్థముగా నుండుఁడు. ఒక్కఁడైన నేమి? పెక్కండ్రు చుట్టిన నేమి? వయస్యునకు వచ్చినచిక్కేమియు లేదు.

చ. కడిఁదిమగంటిమి న్నెఱపఁ ♦ గల్గుటె వేడ్కఁగఁ బొంగుసింగమే
యొదలను దోడు వేఁడెదునె ♦ యొక్కటిఁ బోరుచు, గండపాళిపై
జడిగొను సామువైఁ బొదలు ♦ సామజనాథు శిరస్థిరాస్థులం
బొడిపొడి సేయ మోపయిన ♦ భూరిరణన్నఖహస్త మొప్పఁగన్.

కాఁబట్టి విక్రమస్ఫూర్తుఁడై విలసిల్లుచున్న ప్రియమిత్రునికిఁ దరువాతి వాఁడ నయ్యెదను [వికటముగా నడచి కలహంసునితోఁ గూడి నిష్క్రమించుచున్నాఁడు.]

అవలోకితాదులు—మహానుభావు లిరువురును ఎదురులేని భుజబలములతో నిప్పుడే తిరిగి రాఁగలరు.

మాల—చెలీ! బుద్ధరక్షితా! సఖీ! అవలోకితా! మీరు చప్పునఁ బోయి భగవతి కీవృత్తాంతమును నివేదింపుఁడు. చెలీ! లవంగికా నీవును వెళ్ళి యార్యపుత్రునితో "మీరు మమ్ము దయఁజూచువారైతిరా జాగరూకులరై మఱి పౌరుషములు చూపుఁడు" అని విన్నవింపుము. [మాలతీమదయంతికలు తక్కఁ దక్కినవా రందఱు నట్లేయని నిష్క్రమించుచున్నారు.]

మాల—హా! నాకిప్పుడు ప్రొద్దెట్లు జరగునో తెలియకున్నది. కానీ ప్రియసఖి లవంగిక తిరిగివచ్చెడివఱకు దానిపోయిన త్రోవవంకనే చూచుచుండెదను. [ఇటునటు నడచి శంకతో] నాకేదియో చెడుగు సూచించుచుఁ గుడికన్ను దరుచున్నది. [కూర్చుండి చూచి భయముతో] ఆర్యపుత్రా! [అని మాటాడలేమి నభినయించుచున్నది.]

[తరువాతఁ గపాలకుండల ప్రవేశించుచున్నది.]

కపాల—ఆఁ, పాపాత్మురాలా! కూర్చుండుము. కూర్చుండుము. [వెఱపించుచు క్రోధహాసములతో] ఏడువు మేడువుము.

తే. గీ. ఏడ నున్నాఁడె యోసి! నీ యిష్టుఁడిపుడు?
కన్నె పడుచుల మఱిగిన ♦ కాముకుండు
బ్రహ్మనిష్ఠులఁ గడపిన పాపకర్ముఁ
డేడ నున్నాఁడె పతి యగు ♦ నేని వేగ
వచ్చి కాపాడుకొనుఁగాక ♦ వనిత! నిన్ను
నెఱుఁగనో కాక యిపుడేను ♦ దొరకఁబట్టి
డేగపాటునఁ గలఁగు టి ♦ ట్టిభిని బోలె
మ్రింగివైచితి నింకేమి ♦ మిడిక దీవు.

దీని నిప్పుడు శ్రీశైలమునకుఁ గొనిపోయి శరీరమును నువ్వుగింజలంత ముక్కలుగాఁ గోసివేసి కుళ్ళిచచ్చునట్లు చేసెదను. [మాలతిని దీసికొని నిష్క్రమించుచున్నది]

మద—నేనును మాలతివెనుకనే పోయెదను. [ఇటునటు నడచి] చెలీ! మాలతీ!

లవం—[ప్రవేశించి] చెలీ! మదయంతికా! నేను లవంగికనే.

మద—చెలీ! మహానుభావునిఁ జూచితివే?

లవం—లేదు. అతఁడీ తోఁటపాలి మేర దాఁటఁగానే కలకలధ్వని విని శౌర్యమువచ్చి వైరివీరుల లెక్కగొననట్లు తొడలు చఱచుకొనుచుఁ జెంగునఁ బరువువాఱి యొక్కనిమిషములో శత్రుసేనలలో వెళ్ళిపడెను. అంతట మందభాగ్యురాలనగు నేను "హా! మాధవ! హా! మహాభాగ! హా! మకరంద! హా సాహసిక!" యని గుణానురాగులై యింటింటను పౌరజనులు చేసెడి విలాపముల నాలకించుచు వెనుక మరలితిని. మహారాజును వధూవరుల విప్రలంభవృత్తాంతమును విని యాగ్రహగ్రస్తుఁడై తత్క్షణమే తన కాల్బలము నంతయు యుద్ధరంగమునకుఁ బంపి మేడ మీఁదియంతస్తుపై వెన్నెలబైటను కూరుచుండి చూచుచున్నాఁడఁట.

మద.—అయ్యో! మందభాగ్యురాలను! చచ్చితిఁగదే!

లవం.—చెలీ! మఱి మాలతి యెక్కడనున్నది?

మద.—అది నీవుపోయిన తెరువువంకఁజూచుచు కప్పడే బయలు దేఱినది. ఆ వెనుక నేను దానిం జూడలేదు. ఈద్యానగహనము లోనికిఁ బోయియుండ వచ్చును.

లవం.—[కొందరతో నిటునటు దిరుగుచు] చెలీ! జాగు సేయక వెదకుదము. నా ప్రియసఖి పట్టి పిఱికిగుండె. ఇటువంటి సమయములో వన విహారమునకుఁ బోవునని నేఁదలఁపను చెలీ! మాలతీ! చెలీ! మాలతీ! యెందున్నావు? [అని యిటునటు దిరుగుచున్నారు]

కల.—[సంతోషముతోఁ బ్రవేశించి] అమ్మయ్యా! దేవుని పుణ్యమాయని దెబ్బలులేకుండఁ దప్పించుకొని బైటఁబడినాను. ఏమి శత్రుసైన్యము! ఎంత భయంకరము! ఇప్పటికిని నా మొగమున ప్రేలుచున్నట్లే యున్నది. ఎడతెఱపి లేక నెఱపోటుబంట్లు జరీనఁదూసి ఝళిపించిన విచ్చుకత్తుల వాతులు ధళధళమను పండువెన్నెలం దళదళమని మెఱసి యెంత భయంకరముగ నుండెను! చెడఁద్రాగి మత్తుగొని సత్తువకొలఁది నువ్వెత్తుగఁ బట్టత్రోయు బలరాముని చేతి మేటినాగేటిత్రోపునకుఁ దెరలి తిరుగుడువడి కొట్టుకొని బొబ్బరించు యమునానదీ ప్రవాహమువలె నేమి రణగుణధ్వని! మకరందుఁడు మాఱులేక మలసి చెంగునఁ గుప్పించి కుడియెడమలులేని చెలఁగాటగా సేనలనెల్లఁ జీకాకు పఱుపఁగా నప్పుడు వాండ్రు పట్టుఁడు! కొట్టుఁడు! నఱుకుఁడు! పొడువుఁడు! అని బొబ్బరించుచుఁ జేసిన కోలాహలము దిక్కులఁ బిక్కటిల్లిపోయినది. మఱి మా యజమానుఁడు మాధవుఁడు గారి పరాక్రమమో! వజ్రపంజరమువలె దారుణమైన భుజయుగళము నప్పళించుకొనుచు, బెట్టిదుండయి పయిఁబడి కొట్టు తనదెబ్బలకు నోదలు తూంట్లువడి బొబ్బలిడుచు నేలవ్రాల వైరివీరుల చేతుల కత్తికటారుల వెలు

శిక పట్టికిపుచ్చుకొని విచ్చలవిడి కాలరుల నణఁకి నురుమాడి తఱిమివైచి ఇట్లు పలుతెఱంగుల విక్రమించిమించినిర్వర్తితసర్వారి నిర్మథనవిషమసాహసుండయి స్వైరముగ విహరించినాఁడు. ఓహో! ఆమహారాజుగారి గుణానురాగ మేమని చెప్పవచ్చును? సౌధశిఖరము మీఁదఁ గూర్చుండి చూచుచుఁ బ్రతిహారులు మనవిచేసికొన్న వినయవాక్యములచేఁ గ్రోధము శాంతినొందఁగా బ్రసన్నముఖుఁడయి, యప్పుడే మాధవునిఁ బిలిపించి యాతని ముఖారవిందముఁ జూచి, సందర్శిసేయనుఁడని తనచుట్టునున్న వారిని సారెసారెకు వారించుచు, నాతని యూరును పేరును నడిగి తెలిసికొని, యుద్ధ మాత్రమునఁ బరిసమాప్తినొందినందు కిష్టపడనట్టు కోపవృష్టిసోఁ గొఱకొఱలాడుచున్న భూరివసుసంపనులవంకఁ బ్రసాదమేదురముగాఁ జూపు నిగిడించి మధురగంభీరభాషణములతో "మీరిప్పు డేమును విచారించెదరు? త్రిభువనాలంకారులును నవయౌవన సుకాభిరాములును మహానుభావులును నగు నిటువంటి యల్లురను బడయఁగంటిమని యానందమును బొందుఁడు." అని చెప్పి రాజుగారు లోనికిఁ బోయినారు. వీరుగో! మాధవమకరందులు వచ్చుచున్నారు. నేనుపోయి భగవతికీవృత్తాంతమును నివేదించెదను. [అని నిష్క్రమించుచున్నాడు.]

లవం—చెలీ! మదయంతికా! ఇది నీకు సంతోషకరమైన వార్త. మాలతికిని అటువంటిదే. రమ్ము. దానిని వెదకుదము. [అని నిష్క్రమించుచున్నారు.]

[తరువాత మాధవమకరందులు ప్రవేశించుచున్నారు.]

మాధ—ఓహో! చెలికానియొక్క ప్రబలమైన సహజవిక్రమమునన్యసామాన్యముగదా!

ఉ. చేతులఁ బట్టి కొట్టి పొడి ♦ సేయఁగఁ గూలెడి యొంపగూండ్లుగా
వే తునుమాడి ముందరిపు ♦ వీరుల, వెన్కఁ ద దాయుధంబులన్

ఖ్యాతినటించు నీదు సము ♦ ద్యగ్రలసద్ఘనరుండఖండచం
డాతతభండవాంబుధికి ♦ నావల నీవల రాతిగట్లునాఁ
జేఁతలు దక్కి నిల్చి రెడ ♦ సేయక శత్రుపదాతివర్గముల్. ౯

వయస్యా! ఇది తలఁచుకొనఁగానే పశ్చాత్తాపము కలుగుచున్నది సుమీ! చూడు.

మ. పౌలఁతుల్ పుక్కిటఁగ్రోలి శేషము లిడం ♦ బొందౌనిసీధోత్సవం
బుఁయం దిందుమయూఖఖండనిచితం ♦ పున్ సీధువుం గ్రోలి వా
రల కౌఁగిళ్ళ సుఖించుచిప్పడెయుద ♦ గ్రత్వద్భుజా ఘాతని
ర్దళితాంగాస్థికులౌచు దూలెడ రసా ♦ రంబంచు సంసారముల్. ౧౦

ఈ మహారాజు సౌజన్యము మఱవఁదగ్గదికాదుసుమీ! మనము సాపరాధుల మయ్యును నిరపరాధులనువలెనే యాదరించి మనమీఁద నెంతో ప్రీతిఁ గనఁబఱచినాఁడు. కాఁబట్టి యిప్పుడు మాలతీసమక్షమందు మదయంతికాపహరణ వృత్తాంత మంతయుఁ జెప్పకొని సంతసింతము. [ముందు వైపుచూచి] ఏమిది? యిక్కడ నెవ్వరు లేకున్నది!

మక — మరేమి లేదు. మనము యుద్ధమునకుఁ బోతి మని కళవళపడి యేమియుఁ దోఁచక వారిందఱుఁ దిరుగాడుచు నీతోఁటలోనే యెక్కడనో ప్రొద్దు పుచ్చుచుందురు.

మాధ—

చ. పెనఁకువసుద్దు లీవు విని ♦ పింపఁగఁ జిర్నగవూను మాలతీ
కనకనిభాంగి దన్నుఁ గడ ♦ గంట నదల్చి కనన్ జుగుప్సనొం
దిన దయి విప్పకన్బొమల ♦ త్రిప్పల నొప్పెడి యాననాంబుజం
బును జెలి పంచుకోఁ గలుగుఁ ♦ బో! సఖ! చూపు చలింపకుండఁగన్.

ఇదే యుద్యాన ప్రదేశము. [ప్రవేశము నభినయించుచున్నారు.]

లవం—మద—చెలీ! మాలతీ! [చప్పున జూచి సంతోషముతో] మీరుగో మహానుభావులు పూర్ణమనోరథులై వచ్చినారు.

మాధ—మక—చెలులారా! మాలతి యెక్కడ నున్నది?

లవం—మద—మీ కాలిచప్పుడు విని మాలతి యనుకొని యీ మందభాగినులు వంచింపఁ బడినారు.

మాధ - అయ్యో! మీ రిరువురు నా హృదయమును వేయి వ్రక్కలు చేయుచున్నారు. అదియేమో స్పష్టముగాఁ జెప్పఁగదరే!

తే. గీ. చెలియ కెపు డేమియొగ్గు వా టిలునో యనుచు
నడలుచుండుదు నెపుడు నా యంతరాత్మ
నయ్యయో యిప్పు డేమ క న్పడదఁ జొచ్చెఁ
బయిగ మీ పల్కు విని యింకఁ బ్రతుకఁ గలనె? ౧౨

మద - అప్పుడు మీ రట్లు బయలుదేఱి వెళ్ళఁగానే మాలతి యవలోకితాబుద్ధరక్షితలను భగవతియొద్దకుఁ బంపి "అప్రమత్తులరైయుండఁ గోరుచున్నానని యార్యపుత్త్రునితో మనవిచేయఁడే" యని మీ కడకు లవంగికను బంపినది, పిమ్మట నేమియుఁదోఁచక, లవంగిక పోయిన తెరువు వంకఁ జూచుటకు వెడలినది. అటుపయిని నేను దానిం జూడలేదు. అంతట మేమిరువురము నిందలి చెట్లతోఁపు లన్నియుఁ గలయ వెదకితిమి. అయితే మీకును గనఁబడలేదు?

మాధ — హా! ప్రియురాలా! మాలతీ!

ఉ. ఏదొ యమంగళంబు ఘటి యిల్లెఁగదే! చెలి! కోడిగాల కిం
దాదరువైన వేళయఁటె? యాదట దర్శన మీయరాదఁటే?
వాదఁటె? లేదఁటే దయల వంబునుఁ? బల్కులు కూడరాదఁటే?
వేదనపాలు సేయుదఁటె? వెన్కటి శోధన కూడిరాదఁటే? ౧౩

మద - లవం - హా! ప్రియసఖీ? యెందుఁ బోతివే?

మక - చెలికాఁడా? ఏమి యిట్లు వెఱ్ఱిపడి విలవిల లాడెదవు?

మాధ - వయస్యా! మాధవునితోఁ జెలిమి చేసి యది పడ్డ బాములను ఆశలెల్ల సరిచేసికొని యది నడచిన నడవడియు నప్పుడే మఱచితివా?

మక - ఇది యొక్కటి యున్నది మఱి. భగవతిపాదపీఠమును దర్శింప వెడలినదేమో! కనుక రమ్ము అక్కడకే పోదము.

మద - లవం - అవును. ఇదియును సంభావ్యమే.

మాధ - సరే. అట్లే కానిండు. [అని నడచుచున్నాఁడు.]

మక - [తనలో]

మ. చెలి కామందకియింటికై వెడలుచో ♦ సిద్ధంబుగాఁ దోఁచెడుం;
దెలియన్ రా దటుపైని బ్రాణములతో ♦ దేవీగృహంబుం గనన్
గనదో లేదో నిజంబు; ప్రాయికము గన్ ♦ సౌదామినీస్ఫూర్తిసం
చలమాఁ గాదెనుహృత్ప్రియాప్తజనతా ♦ సంగాదిసౌఖ్యంబిలన్.

[అందఱు నిష్క్రమించుచున్నారు]

అష్టమాంకము - సంపూర్ణము.

మాలతీమాధవము

నవమాంకము

రంగము : బృహద్ద్రోణీపర్వతారణ్యము.

[తరువాత సౌదామిని ప్రవేశించుచున్నది.]

సౌదా:- నేను కామందకీ శిష్యురాలనగు సౌదామినినిగదా! కనుకనే యామెకుఁ బ్రేమభూమియగు మాధవుని నన్వేషించుటకై యిప్పుడు పూజ్యమైన శ్రీశైలమునుండి యీపద్మావతికి వచ్చితిని. ఇక్కడ, మాధవుఁడు మాలతి నెడఁబాసినవాఁడై పరిచితప్రదేశములం దిరుగ నోడి యిల్లువిడిచి సుహృద్గర్వముతోఁ గూడి బృహద్ద్రోణీపర్వతారణ్యమందుఁ బ్రవేశించినాఁడఁట. నేనును అక్కడకే బోయెదను. ఆహా! నే నిప్పుడాకాశమార్గమున నెగిరి వచ్చుచుండఁగాఁ గుప్పవోసినట్లు కొండలు కోన లేళ్ళు కోళ్ళు పల్లెలు పట్టణములు కన్నులఁ గప్పివేసినవి. [వెనుకవైపుచూచి] ఆహా!

శా. మేడల్ మిద్దెలు గుళ్లు గోపురములున్ ♦ మిన్నెత్తులై నిక్కఁగా
పాదన్ బీఁటలువాఱి కూలి పడిన ♦ ట్లైయభ్రమేపారెడున్
జోడై నీటగు తేటనీటిపసమైఁ ♦ జూపట్టె పద్మావతిన్
గూడంబాఱెడి సింధుపాలర పయిం ♦ దోతెంచి బింబక్రియన్. ౧

మఱియు,

మత్తకోకిల. చూఁడియావులు లేఁతపచ్చి ♦ జొంపముల్ దరిదాపు లా
బీడులం దిరుగాడి తొల్కరి ♦ వేళ నాదట మేయఁగా
వేడుకల్గని కాపు లెల్లరుఁ ♦ బేర్మిదేని నుతింతురో
చూడనా లవణానదీమణి ♦ చుట్టివచ్చు కరుళ్ళతో. ౨

[మతియొకవైపు చూచి] అదిగో! భగవతి సింధునది. పర్వతశిఖరమునుండి క్రింది భూమియందరి బ్రద్దలగునట్లు ధారాపాతముగాఁ బడుచున్నది.

ఉ. ఈరొదపేర్మి యారవుర! ♦ యేమనవచ్చు? నవాంబుగర్భగం
భీరఘనాఘనస్తనిత ♦ భీషణమై, సవిధావనీధరో
దారలతావితానముల ♦ యందు సముందగతిం జెలంగుచుం
దారణవక్త్రభూరిగళ ♦ నాదముతోఁ సరిసేయ నయ్యెడుం. 3

ఇవిగో చందనాశ్వకర్ణసరళపాటలాది వృక్షములచే దట్టములయి, మారేడుపండుల పరిమళంబుల వెదఁజల్లుచు నీయరణ్యగిరిభూములు, ఓహో! తరుణకదంబజంబూవనంబులు నిబిడంబుగ నలమికొన నిరులుగవియు గురుతరగిరినికుంజపుంజంబుల, గుంజద్గంభీరగద్గదోద్గారఘోర ఘోషణంబుగఁ జెలఁగి పాఱు గోదావరి రవంబులకు మాఱుపలుకు నితంబదేశములతోడి దక్షిణదేశ పర్వతారణ్యములం దలఁపించుచున్నవి. ఇందే యీమధుమతీ సింధుసంగమును బావనము సేయుచు భగవంతుఁడైన భవానీపతి స్వయముగ వెలసి సువర్ణబిందుఁడన వెలుఁగొందుచున్న వాఁడు. [ప్రణమిల్లి]

క. జయదేవ! భువనభావన!
జయభగవ! న్నఖిల వరద! ♦ జయనిగమనిధీ!
జయరుచిర చంద్రశేఖర!
జయమదనాంతక! వృషధ్వ ♦ జ! జయాదిగురో!

[నడచుట నభినయించి]

కవిరాజ.

తోలుకరిమబ్బుల నిల్కడ నల్లగఁ ♦ దోఁచెడియుత్తగుసెత్తములం
జెలఁగి ముదంబున నాఁడునెమళ్ళొగిఁ ♦ జేసెడి కేయనునాదములం
బులుఁగులుఁగట్టిన చిత్రపుగూఁడుల ♦ భూజములన్నునుపై నరొయిడల్
గలిగి యిదే బృహదశ్మమహీధ్రము ♦ కన్నులపండువు సేసెడుగా. ౫

చ. ఇందలి లోయలందు వని ♦ యించెడి కోడెయేనుంగు లుంట్లాగిం
గ్రంపుగ నోటికుంభములు ♦ గప్పెదు మాటికిఁ దుప్పటుప్పనన్
మందటఁ జెంపుఁగొందెదను ♦ మత్తగజప్రవిభిన్న సల్లకీ
గ్రంథులఁ గాఱుక్షీరికల ♦ రెన్నట తిక్తకషాయగంధముల్.

[పయికిఁజూచి] ఓహో! మధ్యాహ్నమైనదే! ఇప్పుడు.

సీ. విడిచి ప్రోవయినను ♦ మ్యూఁకుమ్రాను దట్టంపుఁ
జిగురాకుగొంపముల్ ♦ చెంతఁ బుయిలు
లోలచెట్టునకుఁ బా ♦ ఱునుగ్రుడ్డికోక్కరా
పూర్ణికల్ తటభూమిఁ ♦ బొలుచునూనె
యగిసె ప్రాఁకులప్రాలి ♦ యచ్చె యగ్రములంటి
దగగొన్న పసుటచే ♦ మగిడినీటి
కందువల్ నెమకంగఁ ♦ గడఁగి పాఱెడు నెమ్మి
తొట్టుమఱుంగుల ♦ దూరికాల

తే. గీ. కంటకములుండెఁ; గ్రిందను ♦ గంపపులుగు
లంగలార్చెడు గోంద్రుగోం ♦ ద్రనుచుఁ జెంతఁ
బూవుఁ బొదరింటి గూఁడులఁ ♦ బావురమ్మ
లదరఁజేసెడి హుంకార ♦ మనుసరించి. 2

సరే. ఇప్పుడు మాధవమకరందులను వెదకి వచ్చినకార్యమును జూచు
కొనియెదను. [అని నిష్క్రమించుచున్నది]

[వి ష్క ం భ ము]

—O—

[తరువాత మాధవమకరందులు ప్రవేశించుచున్నారు.]

మక - [సకరుణముగా నిట్టూర్పు పుచ్చి]

ఉ. చూపిన యాసపైఁ దగులు ♦ సూపకయున్ విడనాడలేక యుం
ద్రోపడి మోహపుం దమము ♦ లోఁదిరుగాడుచు నుండు డెందమే
యాపద చేత, నంకుఁ బసు ♦ లట్టులు సేయున దేమి లేక యో
ప్రాపటియుంటి మిందఱము ♦ వక్రపుదైవము చెయ్దికక్కటా. ౮

మాధ:-హా! ప్రియమురాలా! మాలతీ! యెందుఁ బోతివే? అడపాడగాననాక యట్టె మాయమైతివే! ఓ నిష్కారుణురాలా! నన్ను దయఁజూచి సంభావింపఁగదే!

చ. ప్రియునిఁగ మాధవున్ వలపుఁ ♦ జేరిమి నేలినదాన నేల నా
పయిదయలేదు నీకు? విను ♦ వాఁడని కేటొకఁ డున్నవాఁడకో?
స్వయముగ, మూర్తిమంతమగు ♦ పండుగువోలెను రమ్యకంకణో
దయము భవచ్ఛయంబొసగి ♦ హర్షము సేసిన నాకునన్యుఁడై. ౯

వయస్యా! మకరంద! లోకములో నంతటి యనురాగము కనుపట దుర్లభము సుమీ!

చ. వెలఁది యతుత్క్షణంబు నతి ♦ భీకరమై మదన జ్వరంబు బె
ట్టలమటఁబెట్టఁ బుష్ప మృదు ♦ లావయవంబులతో సహించెగా
తలఁగఁగ నెంచెగాచెలి ప ♦ దంపడి ప్రాణములం దృణంబుగాఁ
బలుకులు వేయునేల? తెగు ♦ వం దగుదానె ననున్ వరించెగా. ౧౦

మఱియు, చెలికాఁడా! నీకు జ్ఞాపకము లేదా?

శా. నాయాసల్ విడనాడి నందనుని పెం ♦ డ్లామాటకున్ ముందుగా
నాయంబుల్ దిగినట్టు లేపటియొడల్ ♦ స్వాధీనముం దప్పఁగా
నాయాసంబున నేడ్చుచుం బయికి నె ♦ య్యం బెట్టు తాఁజూపెనో
యాయింతింగని చింతపొంగి పొరలన్ ♦ హా! యేను నెట్లుంటినో. ౧౧

[ఆవేగముతో] అయ్యయ్యో!

*త. ప్రిదులు నెకాని యూరటము ♦ పెల్లున డెందము రెండుగాదు; మైఁ
బొదవు నెకాని మబ్బుచెడి ♦ పోవద తెల్వి యొకింతయేని, లోఁ
బొదలి దహించుఁగాని తను ♦ వున్ మసిఁజేయదు తాప; మాయముల్
గుదగొని కొట్టుఁగాని తెగఁ ♦ గోయఁడు జీవము దైవమే మనన్. ౧౩

మక:-దైవము వలెనే సూర్యుఁడుగూడఁ దీవ్రత వహించి దహించి చేయుచున్నాఁడు. నీ శరీరావస్థ యిట్లున్నది. కాఁబట్టి యించుకసేపీతా మరకొలనిదాపునఁ గూర్చుందము. ఇందు

మ. కలికిం దోఁచు మృణాళదండములపై ♦ విప్పారు క్రొత్తమ్మిపూ
వుల పూఁదేనియ సోనలం బొదలు తా ♦ వుల్ గ్రోలియంతన్ విని
ర్మలకల్లోల విలోలశీకరతుషా ♦ రప్రాప్తిచే మెల్లనై
పొలయుం జల్లనిగాలి తెప్పిరిలుచుం ♦ బోల్పొంద నీప్రాణముల్. ౧౪

[ఇటునటునడచి కూర్చున్నారు.]

మక:-[తనలో] కానీ యిప్పుడు వీనిమనస్సు మరలించెదను. [ప్రకాశముగా] వయస్యా! మాధవా!

మ. కనులం గ్రమ్మతి నీరు గ్రమ్మకయ మున్ ♦ కాంచందగున్ నీకు నిం
దనయంబున్ సిరి కాటపట్టులగు నీ ♦ యబ్జాకరోద్దేశముల్
ఘనహర్షస్వన మల్లికాక్షచలప ♦ క్షవ్యాహతిందూలి ని
గ్గనయుంబొల్చు మృణాళదండములతో ♦ నీపుండరీకావళిన్.

---

* ద్విపద.

ప్రిదులు నెకానియు ♦ ద్వేగంబుగలుగ। హృదయంబు విడిపోదు ♦ రెండు వ్రక్కలుగ
వికలమై దేహంబు ♦ పెనుమూర్ఛఁదగులు। సకియఁగూర్చిన తెల్వి ♦ సావకేమిగులు
కాదకెల్లఁగాల్చులో ♦ నడుకుప్పతిల్లి। మడిసిపోదేమి భ ♦ స్మంబుగాఁ జెల్లి
యాయముల్ దగఁగొట్టు ♦ నారజీవంబుఁ। గోయఁజేయదు మను ♦ కొందు దైవంబు.

పాఠాంతరము.

మాధః-[ఆరాటముతో లేచుచున్నాఁడు.]

మక.-ఏమి యిది? నాగొడవ వినిపించుకొనకయే యెక్కడకో లేచి పోవుచున్నాఁడు! (నిట్టూర్పుపుచ్చిలేచి) మిత్రుఁడా! నామాట విని నిలువుము. చూడుము.

మ. నదిపైఁ బ్రబ్బలి పూలురాలి జలమున్ ♦ వాసింపఁగాఁ జేసెడుం;
బొదలుం బూఁబొదలందుఁ గట్టులపయిన్ ♦ మొల్లల్ ప్రఫుల్లంబులై;
యిదె యుత్ఫుల్లకదంబహాసి గురుభూ ♦ భృత్సీమలన్ నెమ్మి న
మ్మద మొప్పన్ నటియింప సానువులపై ♦ మబ్బుల్వితానంబులౌ.

మఱియు,

ఉ. శైలసమీపభూములను ♦ జల్లునఁబూచెఁ గదంబముల్, దిశల్
చాలమొయిళ్ళ చాలులను ♦ శ్యామముఖంబులయ్యె, నెసంగెఁ బల్లపు
న్నేలలఁ గ్రొత్తమొల్కలును ♦ నీటగు గేదఁగి పూవులున్, వనీ
పాళి శిలింధ్రలోధ్ర సుమ ♦ వాసనలన్ వికసించి మించెడున్. ౧౨

మాధ:-వయస్యా! చూచుచునే యున్నాఁడ నోయి. ఈ యరణ్యగిరి భూముల రామణీయకము చూడ శక్యముగాకున్నది. ఇది యేమిటి? [కన్నీళ్లతో] తెలిసినది.

ఉ. పూచిన మద్దికేగిసలఁ బొల్చెడితావులు దాల్చి తూగ్పుగన్
వీచెడి యూరుగాలికద ♦ నిద్దపు నీలపుఁ దునుకలట్టుగాఁ
దోఁచుమొగుళ్ళ నల్గడలఁ ♦ దూలెడుఁ; గ్రొంజడివాన కుర్విపై
లేచెడుఁ గమ్మతావు; లాగి ♦ లేచెడుఁ జెమ్మట లద్దె చల్లనై
వేచెడు? వెండివచ్చినవి ♦ వెన్కటిప్రొద్దులె యిప్పుడక్కటా. ౧౩

హా! ప్రియురాలా! మాలతీ!

కవి. పరువపుఁ జీఁకటిక్రమ్ముఁకులపోలికఁ ♦ బైపయి నల్లనిమబ్బులునున్
బొరిఁబొరిఁ జల్లనిగాలికిఁ దూలెడు ♦ నూతనవారి కణంబులు, పం

బిగమునఁ గేఁక నటించు నెమళ్ళవి ♦ పావకల ప్రతినాదములన్
సురవర కార్ముకదీప్తులు నొప్పఁగఁ ♦ గాంచఁగ నావశ మౌనె విశాఖ.

[నిట్టూర్పు పుచ్చి శోకార్తి నభినయించుచున్నాఁడు.]

మక:- ఇప్పుడు చెలికాఁడేదో యతిదారుణమైన యవస్థలోనున్నాఁడు. (కన్నీళ్ళతో) అయ్యో! యెంతకఠినాత్ముఁడను! కనిపెట్టలేక వినోదము మొదలుపెట్టితిని. (నిట్టూర్పుపుచ్చి) నేఁ డిప్పుడు మాధవుని విషయమున మా యాసలన్నియు సరిచేసికోవచ్చును. (భయముతోఁ జూచి) స్పృహ దప్పినది! హా! సఖీ! మాలతీ! యింకేమున్నదే? అయ్యో! జాలిలేనిదానా!

ఆ. వె. తల్లి యెఱుఁగకుండఁ ♦ దండ్రి యెఱుఁగకుండఁ
దెగువసేసినాఁడు ♦ మగిడి నేఁడు
నిరపరాధియైన ♦ నీ వల్లభుని మీఁద
జాలిమాలియుండె ♦ దేల చెలియ! ౧౯

ఏమిది? యిప్పటికిని యూపిరి పుచ్చుకున్నాఁడు! అన్నా! మోసము చేసినాఁడు!

శా. వ్రయ్యెన్ డెందము, కీలుపట్లెడలెడుం ♦ బాడై జగంబౌపడున్
బయ్యన్ లోనదహించి మోహమును దా ♦ నుద్దామమై కప్పు; సా
హాయ్యాపేక్షఁ గృశించు నాత్మయును గా ♦ ఢాంధంబులో మున్గెనా
నయ్యయ్యో! యిపుడేమి సేయఁదగుఁ గ ♦ ట్టా! మందభాగ్యుండనే.

ఎంతకష్ట మెంతకష్టము!

ఆ. వె. ఎవఁడు బంధుజనుల ♦ కెల్ల వెన్నెలపండు;
నెవఁడు మాలతి కనుఁ ♦ గవకు ముద్దుఁ
జందురుం, డల మక ♦ రందమిత్రుఁడు జీవ
తర్గతిలకమకట ♦ ప్రళయమొందె. ౨౦

హా! చెలికాఁడా! మాధవా!

తే. గీ. నాదు మేని గంధపుఁ బూఁత ♦ నాదు కనుల
చందమామ నాదు హృదయా ♦ నంద మెవ్వఁ
డౌసొఁగసుకాని నిన్నుఁ నా ♦ ప్రాణమట్లు
కాలముననీడ్చు కాలుచేఁ ♦ గూలితిఁగద. ౨౨

[స్పృశించుచు]

ఆ. వె. కలంకవయ్య చిన్ని ♦ మొలకనవ్వేలయ! నన్
గన్నొకింతవిచ్చి ♦ కనఁగదయ్య!
యిట్టి యిఁగభావ ♦ మేలయ్య? మేలయ్య
పరమునిఁతు మఱవఁ ♦ బ్రాణసఖుఁడ! ౨౩

మాధ:- (తెలవినొందుచున్నాఁడు.)

మక:- (ఊరుపుపుచ్చి) ఇదిగో క్రొత్తగాఁ బులుఁగడిగిన రాజ పట్టుపగిది నిగనిగమని సొగసుమీఱు తొలిమొగులువలని శీకరాసారముచేఁ బ్రియవయస్యుఁడు తెప్పిఱిల్లుచున్నాఁడు. అమ్మయ్య! కొంచెమూపిరి పుచ్చుచున్నాఁడు!

మాధ:- ఇప్పుడీ యరణ్యమందుఁ బ్రియురాలి కెవ్వరిచేత వార్తఁ బంపుదును? (చూచి) మేలు! మేలు!

మ. కమియం బండిన పండ్ల నల్లనగుచుం ♦ గన్పట్టు జంబూనికుం
జములం దొట్రిలి సన్నగిల్లు నలలన్ ♦ జాల్వాఱు నేటావలన్
సుమహోత్తుంగ మహీధ్రశృంగగతమై ♦ నూత్నాంబుదం బొండిదే
యమరుం బ్రాకటిమాలచూల్యరమణీ ♦ యస్వచ్ఛనీలచ్ఛవిన్. ౨౪

(తొందరగాలేచి యున్ముఖుఁడై దోసిలిపట్టి)

మ. నినువిద్యుల్లలతాంగి పాయకెపుడున్ ♦ ప్రేమంబుమైఁ గౌఁగిలిం
చునుగా? విన్నుభజించుగా సుముఖతన్ ♦ శోభిల్లి సారంగముల్?

వినుఁగొంపోరయిదుగా సుఖంబుగను వి ♦ న్వీథిం బుణోవాయువుల్
ఘన లక్ష్మీయుతదేవతాధిపధనుః ♦ ఖండాంక! సౌమ్యాగ్రణీ! ౨౪

(ఆలకించి) మేలు! గిరిగహ్వరంబుల నాలకింపనైన ప్రతిధ్వనులకు సంతోషంబునఁ గంఠంబులెత్తి నీలకంఠంబులు సేయు కలకేకారవంబులతో ననుబంధింపఁజేసి యీ ఘనుండు తన మంద్రహుంకారంబుచే నాశనజ్ఞ యిచ్చుచున్నాఁడు. కాఁబట్టి యిప్పుడు ప్రార్థించెదను. భగవంతుఁడవైన జీమూతనాథా!

శా. ఎందే మత్ప్రతి మాలతీ జగతిఁ గం ♦ డేని యదృచ్ఛాగతిన్
మందారాతిచివెన్క మాధవుని బా ♦ ముల్ దెల్పుమోయయ్య! నా
చందంబున్ వినిపించునప్డు తగదా ♦ శాంతుఁడుం డెంచివే
యం; దానంజూమి యొట్టితోఁ నిలిచె న ♦ య్యబ్జాక్షికిం బ్రాణముల్. ౨౫

(సంతోషముతో) ఊఁ ఊఁ! బయలుదేఱినాఁడు! కనుక మఱొక్కెడకుంబోయి విచారించెదను. (అని నడచుచున్నాఁడు.)

మక: - (ఆరాటముతో) ఇప్పుడు మాధవ పూర్ణచంద్రుని నున్నదోపరాగ మెట్లుగాఁ గ్రమ్మినది! హా! తల్లీ! హా! తండ్రీ! హా! భగవతీ! మాధవుని యవస్థను జూడవమ్మా! నన్ను రక్షింపవమ్మా?

మాధ: - అన్నా! యెంత ప్రమాదము!

క. లావణ్యము లొద్దుగు గ్రాం
బూవులు, చూపులఁ గురంగ ♦ ములఁ 'నడలఁగరుల్',
తీవలు మెయిసొబగునుగా
నీవిధమున గ్రమింగివైచె ♦ నీయడవి చెలిన్. ౨౬

హా! ప్రియురాలా! మాలతీ!

మక: —

ఉ. ప్రాణసమానుఁడై సుహృదుఁ ♦ డై ప్రియుఁడై సహపాంసుకేళికా
మానవిబద్ధసఖ్యుఁడయి ♦ యొప్పెడి యీనుగుణుండరయా యిటుల్

చానను బాసి గాసిలి న ♦ లంగి కలంగి మహార్తిఖేదముం
బూనఁగ రెండు వ్రక్కలయి ♦ పోవిదిరెట్టులౌ నీవు డెందమా. ౨౮

మాధ: — బ్రహ్మదేవునియొక్క సృష్టినైపుణ్యము పెక్కుచోట్ల నొక్కరీతిగానే యుండును. సరే యిప్పుడిట్లు కానిమ్ము. (మోకరిలఁబడి పెద్దగొంతుతో) ఓహో! పర్వతారణ్యవాసులైన మృగములారా! నేను మనవిచేసికొనుచున్నాఁడను. మీ రించుకసేపు చెవియిచ్చి విని నన్ననుగ్రహింపవలెను.

శా. కన్నారే! సకలాంగసుందరి నిటం ♦ గాంతారదేశంబునన్
విన్నారే! సతికేమి సంఘటిలెనో? ♦ విన్నాణిరైయి ముగ్ధఁ గై
యన్నారీమణి డెందమందొదలఁ బు ♦ ష్పాస్త్రుండు రాగిల్లనో
యన్నల్! ప్రాయపుఁ జిన్నెలివ్వివనుఁడీ ♦ యబ్జాక్షి గుర్తింపఁగన్. ౨౯

అయ్యో! యెంతపాపము!

చ. పెసఁబురివిచ్చి కేరుచును ♦ పీనులఁ బెట్టదు నెమ్మి నా మొఱన్
గొసరుచుఁ జేరెదుం జిలుఁ జ ♦ కోరము దామదఘూర్ణితాగ్రమై
కుసుమరజంబు వూసెదును ♦ గోమలిచెక్కుటఁ గొండ్రముచ్చయో
యసమయ మయ్యెనిన్నిటికి ♦ నక్కట యెవ్వరి నింక వేడుదున్. ౩౦

ఇక్కడ నింకొకటి,

ఉ. వాతెరకెంజిగి దొరసి ♦ పల్వరుసల్ దగ, గోచనీనుమ
వ్రాతము వోలెఁ జెక్కుఁగవ ♦ రక్తిమ సూపఁగఁ, బండిరెఱ్ఱనై
మూతి పడల్చుదాడిమము ♦ పోల్కి వహించు సఖీముఖంబుఁ దా
నీతఱిఁ బండుకోఁతి పయి ♦ కెత్తి పొరింబొరి ముద్దులాడెనున్. ౩౧

ఇదిగో నీపైపున మఱ్ఱిచెట్టు మొదలను మదపుటేనుఁగొకటి కంతమానుకాని నిలిచి యున్నది. ఇక్కడను అసమయముగానే యున్నది.

చ. దురదనుఁ గన్నుమూసికొను ♦ తొయ్యలిఁ గోకుచు దంతకోటిచే
వరుసఁగఁదల్చి వీనులను ♦ బాటిగఁ జల్లనిగాలి వీచుచుం,
గోటికి నఖంబులందుగుచి ♦ గుళ్ళను నోరికి నందియిచ్చుచుం
బరిచయ మిట్లు సేసికొనఁ ♦ బాటుపడున్ వనహస్తి కొత్తగన్. 32

(మఱియొక వైపుచూచి) ఇంకనిదియో,

చ. ఉఱుము మొయిళ్ళమాలుకొని ♦ యుగ్మదు మంద్రఘోరసంస్కృతిన్,
సరసఁగొలంకునుండి మృదు ♦ శైవలముం జెఱలించి మ్రింగ, దే
హలుటమదంబు, నోళ్ళఁదఁగి ♦ నట్టియుఘ్రుల్లవాల్మ్యగంబుతోఁ
గరి కరిణీవియోగమునఁ ♦ గ్రాఁగి తపించెను విహ్వలించుచున్. 33

కాఁబట్టి యాయాసపడుచున్నదానిని మఱింత యాయాసపెట్టుట గాని దీనినడిగిన ప్రయోజనములేదు. (ఆనందముతో) ఇక్కడనే మఱియొక్క మత్తమాతంగ యూథనాథుఁడు తన మధుర గంభీర కంఠగర్జిత ధ్వనులచే వేడుకసేయుచుఁ బ్రియురాలితోఁ గూడిమాడి జలక్రీడలాడుచున్నవాఁడు. ఓహో! క్రొత్తగ వికసించిన కడిమిపూవుల తావులకుం జావలంబయి చల్లగ గండస్థలంబులనుండి సంతతధారగఁ బ్రవహించు మదోదకంబుచే గట్టుతెల్ల నడుసుగట్ట, దొండమునఁబట్టి పెకలించి వైచిన పద్మషండములతూఁడులు, కాడలు, కేసరంబులు, కింజల్కములు, వలుగడలఁ దూలుచుండ, నెడతెగక తపతపఁగొట్టుకొను తోరంపు వీచుల తాఁకులకుఁ జెదరి చిదురుపలగు తరఁగలచాలువలన బడిబడిఁ బయికిలేచు తుంపురుల గుంపులకు నిలువలేక కురరసారసంబులు వెరచి పఱచుచుండ నీతని జలకేళి చాల రమణీయముగానున్నది. కానిమ్ము. ఇతనిం బలుకరించెదను. మహాభాగ! నాగవల్లభా! నీయావనము కొనియాడఁ దగినదికదా! ఊఁహూ! ప్రియురాలి యనుగ్రహము సంపాదించుకొనుటకూడ నెఱుఁగుదువు!
(సదూషణముగా)

ఉ. లీలఁ దెమల్చి తూండ్లు గబ ♦ ళింపఁగ మున్నెడ యంతఁబుక్కిటం
గ్రోలిచె పద్మసౌరభము ♦ గుమ్మనుకమ్మనినీళు, లాపయిన్
దేలిచె తుంపురుంజడిని ♦ నీటఁగఁ, దిన్నని కాడకామతో
నేలాగొ తామరాకుగొను ♦ గైత్తదు హత్తినకూరిమిం దుదిన్. 38

ఏమి! నాకుఁ బ్రత్యక్షమైన మాయక నన్ను నిరసనచేయుచున్నది? అన్నా! యెంతటివాఁడను! ఈ వనచరునితో మకరందునితో సంభాషించి నట్లు సంభాషించుట నాదేతప్పు, హా! మిత్రుఁడా! మకరందా!

తే. గీ. ఎందుకీ దిక్కుమాలిన ♦ యేడ్పు బదుకు?
ఎందుకు ఫలానుభవము లే ♦ నంద? యెందు
కదియు నీవునులేని గొ ♦ డ్డునైన? యెందు
కవరొ ఘటియించు ముదమిసీ ♦ యొందమావు. 39

మక:- వింతగా నున్నది. ఇతఁడు మోహాంధకారములో మునిఁగి యుండియు నడుమనడుమ నన్నుఁదలఁచుకొనుచు నేయున్నాఁడు! ఇది చూడఁగా నితనికి నాయెడఁగల సహజస్నేహముయొక్క సంస్కారము దనికి మరల నే హేతువుచేతనో తల యెత్తుచున్నది. కనుక నేను చెంత నున్నట్టే భావించుచున్నాఁడు. [ఎదుట నిలిచి] ఆ మందభాగ్యుఁడు మకరందుఁడు వీఁడె నీప్రక్కనే యున్నాఁడు.

మాధ:- హా! ప్రియవయస్య! నన్నుఁ గౌఁగిలించుకొని యాదరింపుము. ఇంక మాలతివిషయమున నిరాశుఁడ నైనాఁడను.

మక:- ఇదిగో ప్రాణేశ్వరుని సంభావించుచున్నాను. [చూచిజాలిగా] అయ్యో! నన్నుఁ గౌఁగిలించుకొనవలెనని యభిలషించుచునే స్మృతి దప్పినాఁడు! చాలు నింకమీఁద జీవితాశ యేడిపింప నక్కఱలేదు. ఏ విధమునఁ జూచినను నాకుఁ బ్రియవయస్యుఁడు లేఁడని సరిచేసికొనుటయే యుక్తముగా నున్నది. హా! వయస్యా!

తే. గీ. వేఁడి పొంగుగ నయ్యంబు ♦ పెంపుమీఱ
వనిత మనిమిత్తముగ నుండ ♦ నుదరి నీకు
నాపదలు వచ్చెననియే భ ♦ యంబుగ నెనొ
నష్ట మయ్యెనదల్ల క్షు ♦ ణంబులోన. ౩౬

నాకుఁ జూడఁగాఁ గడచిపోయిన గడియలే మెఱుఁగుగాఁ గనఁబడుచున్నవి. ఏబాధలొందుచున్నను బ్రియమిత్రుఁడు జీవించి యుండుటను గన్నులతోఁ జూచుకొనుచుండెడివాఁడను. మఱియిప్పుడో నాకు,

శా. భారంబయ్యె శరీర మయ్యొ! బ్రదుకున్ ♦ వజ్రంపు మేకయ్యె, ది
గ్వారంబయ్యెమనీష, యింద్రియములున్ ♦ వ్యర్థంబులయ్యెన్, సుదు
ర్వ్యాగంబై తమమావరించె నఖిల ♦ ప్రాణి ప్రపంచంబునన్
ఘోరంబయ్యెను గాలమీవగిది న ♦ న్నుంగూర్చి నీ వేగుటన్. ౩౭

[ఆలోచించి] మాధవునిమరణముఁ గన్నులారఁజూచి యిప్పుడేమి చేయుదునని బ్రదుకుదును? కనుక నీగిరిశిఖరమునుండి పాటలావతిలోఁబడి యతనికన్న ముందుగానే పరలోకగతుఁడ నయ్యెదను [జాలిగా నిటునటు వరచిచూచి] హా! యెంతకష్టము!

మ. సరసస్నేహవిలాస భాసురములై ♦ జానొందు నాలేమ వి
స్తరపుంజూపులు దేఁకఁ గ్రొత్తగమునన్ ♦ ద్రావం దటస్థించెనా
స్ఫురదిందీవరపత్రకాంతి యగుచున్ ♦ శోభిల్లు నీ మేను ను
స్థిరతన్ బిగ్గఁగవుంగిలించియును ద్ర ♦ స్తింగాంచ నిష్ఠింతయున్. ౩౮

అహా! సమస్తగుణములకు గనియైనిల్చిన మహానుభావుని కిటువంటి యవస్థపట్టినది! మిత్రుఁడా! మాధవా!

మ. గ్రసియింపంబడె రాహుచే విమలరా ♦ కాచంద్రబింబంబు దా
వినుతుంబై తొలివానమబ్బు విడిపో ♦ యెన్ వాయువేగంబుచేఁ
బొనఁగంబండిన తీయమామిడియునున్ ♦ బ్రామోదయ్యె దావాగ్నిచే
వసమానప్రసుణాభిరాముఁడవు నీ ♦ వయ్యో! మృతుండైతివే. ౩౯

ఇట్లు గతించినవాఁడయినను ప్రియవయస్యునిఁ గౌఁగిలించుకొందును. నన్నిప్పుడతఁడు కోరినకోరిక యిదియేకదా! [కౌఁగిలించి] హా! వయస్య! హా! విమలకళానిధీ! హా! గుణగరిమ! హా! మాలతీ స్వయంగ్రాహజీవితేశ్వర! హా! కామందకీమకరందానందముగ్ధచంద్ర! హా! మాధవ! ఇదిగో నీవు జీవించియుండఁగా నీకు లభింపని మకరంద బాహుపరిష్వంగము నీయవసానదశయందుఁగలుగుచున్నది! మిత్రుఁడా! యిటుపయిని మకరందుఁడు క్షణమాత్రమైనను జీవించునని తలఁపవద్దు. ఏమంటేని,

గీ. జనన మాదిగ నాదు పా ♦ త్తునను పెరిఁగి
తల్లి చనుఁబాలు సమముగాఁ ♦ ద్రావి యిప్వ
డొకఁడవును బంధులిచ్చు తి ♦ లోదకంబు
నాకు లేకుండఁద్రావుట ♦ న్యాయమగునె. ౪౦

[జాలిగా విడిచిపెట్టి యిటునటు నడచి] ఇదిగో నీదిగువను పాటలావతి ప్రవహించుచున్నది. దేవీ! పాటలావతీ!

క. ప్రియమిత్రుఁడెందు ♦ దేహముఁ
గయికొనునో యందె నేను ♦ గయిగొంటయు వెం
డియు నతఁడెందేగునో యను
నయముగ నందేగుటయును ♦ నాకివికోర్కుల్. ౪౧

[అని పడఁబోవుచున్నాఁడు.]

సౌదా:_[తొందరగాఁ బ్రవేశించి నివారించి] వత్సా! సాహసము చేయకుము.

మక:-[చూచి] అమ్మా! నీ వెవ్వతవు? ఎందునిమిత్తము నన్ను వారించుచున్నావు?

సౌదా:-నీవు మకరందుఁడవేనా?

మక:-విడిచిపెట్టుము. ఆ మందభాగ్యుఁడను నేనే.

సౌదా:-వత్సా! నేను యోగినిని. మాలతి యంగమచ్ఛమును దెచ్చితిని. [వకుళమాలికను జూపుచున్నది.]

మక:-[తెప్పిరిల్లి జాలిగా] మాలతి బ్రతికియున్నదా?

సౌదా:-ఉండకేమి? వత్సా! మాధవుఁడేదేని బ్రతుకుగోరని పనిచేసినవాఁడు కాఁడుగదా? శరీరత్యాగమునకుఁ బూనుకొన్నవాఁడవురే! నా యొడలు కంపించుచున్నది.

మక:-దేవీ! అతఁడు మూర్ఛనొంది పడియుండఁగా శిరక్కినొంది విడిచివచ్చినాఁడను.

సౌదా:-అటయిన శీఘ్రముగాఁ బోదమురమ్ము. సంభావింతము. [త్వరితముగా నిటు నటు దిరుగుచున్నారు.]

మక:-[చూచి] అదృష్టవశమున వయస్యుఁడు తెలివినొందియున్నాఁడు.

సౌదా:-వీరి యిరువురి శరీరాకారమును మాలతిచెప్పినట్లుగానే యున్నవి.

మాధ:-[ఊర్పుపుచ్చి] ఎవరుచెపుమా నన్ను మేలుకొలిపినారు? (ఆలోచించి) నిశ్చయముగా నీపని నాయవస్థ విచారింపకచేసిన యీ నవజలధరపవనునిది. భగవంతుఁడవైన యో పౌరస్త్యవాయూ!

శా. మోదంబుం గననిమ్ము చాతకములం ♦ భోదంబులంద్రిప్పుమీ
నాదం బిమ్ముగఁజేయ నిమ్ము శిఖులన్ ♦ జల్పింపు గేదంగులన్
ఖేదంబెట్టిటు మూర్ఛలో మఱచుచున్ ♦ నేనుండఁ జైతన్యమున్
వ్యాధిన్ వెండియుఁ దెచ్చిపెట్టి విరహిన్ ♦ బాధించెదేలాననున్!

మక:-జగత్ప్రాణుఁడైన యీ వాయుదేవుఁ డిప్పుడు లెస్సయినపని చేసినాఁడు.

మ. అలరుం గేదఁగితావులూని నగరీ ♦ ప్రౌఢాంగనాస్యంబు లి
మ్ముల లోలాలకవల్లిచాలనమిషన్ ♦ ముద్దాడి యుత్ఫుల్లనీ
పలసత్కోశపుటీరజోలుఠదళి ♦ వ్యాహారరమ్యంబులై
లలిఁగ్షానిలముల్ వియోగుల నిటుల్ ♦ రారాపులం బెట్టెడున్. ౪౩

మాధ:- భగవంతుఁడైన దేవవాయువూ! మేలుకొల్పితివిగనుక నిన్నే ప్రార్థించుచున్నాఁడను.

చ. దళితకదంబ కుట్మలక ♦ దంబ పరాగముతోడిపాటుగాఁ
జెలియొటనున్నదో యటకుఁ ♦ జేకొని చేర్పుమి నాదుప్రాణముల్
పలుకఁగఁజాలనేని యటు ♦ చానయొడల్ స్పృశియించి చల్లనై
యలరెడి వస్తువేదయిన ♦ నంపుము నాకెట దిక్కునీవెగా. ౪౪

(అని దోసిలిబట్టి ప్రణమిల్లుచున్నాఁడు.)

సౌదా:- ఆసవాలాసంగుటకిదే మంచిసమయము. (దోసిటవకుళమాలిక నుంచుచున్నది.)

మాధ:- (సాకూతముగాను సహర్షముగాను సవిస్మయముగాను) ఇది యెట్లు? కామోద్యానమందు నేను రచియించి పంపఁగా ప్రియురాలు తన గుబ్బచన్నులమీఁదఁ దాల్చి ముద్దుసేసిన పొగడపూదండయిది. (చక్కఁగాఁ బరిశీలించి చూచి) సందేహమేల? అదేయిది.

చ. కలికి నవేందు సుందర ము ♦ ఖంబున గాంచఁగ హేలమై నిర
ర్గళముగఁ బుట్టినట్టి కుతు ♦ కంబును లోన నడంచు కొంటకై
యలరులు హెచ్చుదగ్గులుగ ♦ నట్టిటుపెట్టి రచించినట్టిదిన్
బొలుపుగ నాలవంగికకు ♦ మోదము వెంచె మహాప్రసాదమై. ౪౫.

(వెట్టిసంతోషముతో లేచి) ఓకోపశీలురాలా! మాలతీ! ఇదియంతయుఁ జూచుచు నూరకున్నావా? (కోపపడినట్లు) ఓసి నాయవస్థయెఱుఁగనిదానా?

చ. మదిలెడిరీతిఁ బ్రాణములు ♦ ప్రేలెడి పోలిక డెందమట్టెమం
డెదుగతి నంగకంబులును ♦ నిండఁగఁ గ్రమ్మినమాడ్కి మోహమీ
వదువుననుండ మేలమఁటె ♦ వైళమ పోవఁగఁ జెల్లఁగాక, నా
యెద దయమాలి యుండఁదగు ♦ నే? కనుఁబండువు సేయఁగాఁగదే.

(అంతటఁ జూచి విసుగుతో) ఏదీ యిక్కడ మాలతి? (వకుళమాలను గూర్చి) ఆహా! ప్రియురాలికి నచ్చిన నెచ్చెలివయి పరమోపకారము చేసితివిగదే?

ఉత్సాహ. ఎదురులేక బెట్టిదముగ ♦ నించువిలుతుఁ డేచి పె
ల్లిదపు వలపుఁదలఁపునిలిపి ♦ లీల మరులుకొలుపఁగాఁ
గదిసి నీవు సుదతి కపుడు ♦ కౌఁగిలిచ్చి తదియె నా
పొదువుఁ గౌఁగిలయ్యెఁజెలియ! ♦ ముదితఁబ్రోవఁగలుగుటన్.

(జాలిగా నిట్టూర్పు పుచ్చి)

మ. బలితంపుం జెలికారపు స్నెలవులై ♦ గాఢానురాగంబులై
యలరుం గైదువు జోదువేఁడిమికి నా ♦ హాయ్యానుకూలంబులై
కలితానందము లౌచు నాగళమునం ♦ గళ్యాణి కంఠంబునం
బలుమాఱైన భవద్గతాగతములన్ ♦ భావించి దుఃఖించెదన్. ౪౭

(హృదయమందుంచుకొని మూర్ఛ కొందుచున్నాఁడు.)

మక:-(చేరవచ్చి) చెలికాఁడా! ఊఱడిల్లుము.

మాధ:-(ఊఱడిల్లి) వయస్యా! మకరంద! నీవు చూడలేదా యేమి? ఎందుండియో మాలతి చటుక్కునఁ దనహస్తమును నాకొసంగినది. ఇది యేమని భావించెదవు?

మక:-ఈ పూజ్యురాలు యోగీశ్వరి. ఈ మాలతీప్రత్యభిజ్ఞానమును గొనివచ్చినది.

మాధ:-(దోసిలిపట్టి) అమ్మా! అనుగ్రహించి నా ప్రియురాలు జీవించియున్నదేమో చెప్పుము.

సౌదా:-వత్సా! ఊఱడిల్లుము. ఆ కల్యాణి జీవించియున్నది.

మాధ:-మక:-(ఊర్పుపుచ్చి) అమ్మా! అటయిన నీవృత్తాంతమేమో తెలవిమ్ము.

సౌదా:-వెఱకఁగరాళశక్తిగుడిలో నఘోరఘంటుఁడను ఖడ్గపాణి యొకఁడు హింసింపఁబడినాఁడు.

మాధ:-(ఆవేగముతో) అమ్మా! చాలు నామీఁదఁ దెలిసినది.

మక: - మిత్రుఁడా! ఏమిటది?

మాధ: - వయస్యా! మఱేమున్నది? కపాలకుండల కోరిక యీడేరినది.

మక: - అమ్మా! ఇది యిట్లేనా?

సౌదా: - వత్సా! అట్లే. ఇతఁడు చెప్పినట్లే.

మక: - అన్నా! యెంతకష్టము!

తే. గీ. అలఘు తిరశ్శోభఁ గనుపొంటెఁ ♦ గలువకొలనఁ
గలయ శరదిందుచంద్రిక ♦ గాసె నేని
మేలుగనె యుండి యుండు న ♦ కాలమేఘ
వితతి యెడఁబాపె నేమి దు ♦ ర్విధియొకాని. ౪౯

మాధ: - హా! ప్రియురాలా! మాలతి! అతిభీభత్సమగు కష్టమనుభవించితివి!

తే. గీ. అల కపాలకుండల చేత ♦ నవ్వ డీవు
చిక్కియెట్లుంటివో కదా ♦ చిగురుబోఁడి
రెచ్చిగిడొనర్చెడి ధూమ ♦ రేఖచేత
నలమికొనఁబడ్డ జాబిల్లి ♦ కలయపోలె. ౫౦

భగవతి! కపాలకుండలా!

తే. గీ. లాలనీయమ దాని పె ◆ ల్వంబు నీకుఁ;
బూతనవుగాక మఱి శివ ◆ తాతివైతి;
సురభి కుసుమంబుఁ దలఁదాల్పఁ ◆ జూచుఁ గాక
నలిపి వైచునె వఁడు చర ◆ ణములఁ ద్రొక్కి? ౫౦

సౌదా: - చాలు నీకళవళపాటు విను,

క. ఆయెడఁ దత్పరిపంథని
నై యే నద్ధపడకున్న ◆ నది పాపంబుం
జేయుటకు వెనుకఁదీయదు
పో! యతిదుష్కరుణురాలు ◆ బుద్ధిఁదలంపఁగ. ౫౧

ఉభయులు: - (ప్రణమిల్లి) మహానుభావురాలికి మాయెడఁ బరిపూర్ణానుగ్రహమున్నది. నీవు మాకు నిష్కారణ బంధువురాలవనియే కాని నీవెవ్వరో మేమెఱుఁగకున్నారము.

సౌదా: - ఇదిగో తెలిసికొందురుగాని. (లేచి) ఇప్పుడు నేను,

తే. గీ. గురులసేవించి కావించి ◆ ఘోరతపము
మంత్రతంత్రసమాధుల ◆ మహిమలభ్య
సించిపడసినయాకర్ష ◆ సిద్ధిమీకు
ఫలంబుసకుఁగాను వినియోగ ◆ పఱచుదాన.

(మాధవునితోఁగూడి నిష్క్రమించుచున్నది.)

మక: - ఏమి మాయగానున్నది?

తే. గీ. అంతలో మెఱుపంతలో ◆ నంధకార
మగుచు మిఱుమిట్లుగొని కన్ను ◆ లట్టె మొగిడె
వెలుపుగఁగెరడు (చూచి భయముతో) లేఁడేమి ◆ ప్రియవయస్యుఁ
(ఆలోచించి) డౌను దలిసిన దదసిద్ధు ◆ రాలి మహిమ. ౫౨

(సవితర్కముగా) ఇది యేమో యనర్థహేతువని యెఱుఁగక పొరఁబడుచున్నానేమి?

ఉ. అచ్చెరు వయ్యెడున్ మిగుల ♦ నప్పటి యాకథ లెల్ల జ్ఞప్తికిన్
వచ్చెడు; భీజ్వరం బెగుర ♦ వైచెదుఁ గ్రొత్తగఁ బుట్టి; యంతలో
నచ్చపడుం గడుం దెలివి ♦ యాక్షణమే నశియించి మబ్బుగాఁ
జొచ్చెడుఁ; జిత్రమై మదిని ♦ శోకము మోదము రెండుఁ గూడెడున్.

కావున నీ యరణ్యావసానమున సుహృద్వర్గముతోఁ బ్రవేశించి యుండు భగవతికడకుం బోయి యామె కీవృత్తాంతమును నివేదించెదను.

(అందఱు నిష్క్రమించుచున్నారు.)

నవమాంకము—సంపూర్ణము.

-0-

మాలతీమాధవము

దశమాంకము

రంగము:— పూర్వోక్తారణ్యమందు మఱియొకవైపు.

[తరువాతఁ గామందకీ మదయంతికా లవంగికలు ప్రవేశించుచున్నారు.]

కామం: - (జాలిగా, కన్నీళ్ళతో) హా! బిడ్డా! మాలతీ! నా యొడిలో నలంకారముగాఁ గూర్చుండువు గదే! యిప్పుడెందుఁబోతివే? మాఱుపలుకవేమె?

ఆ. వె. జనన మైనదాదిఁ ♦ గనుల పండువు సేసి
గడియ కొక్కసుద్దు ♦ నడపి యింపుఁ
బెంచు నీదు చిన్నె ♦ లెంచంగ నవి యొడల్
దగులఁబెట్టు గుండె ♦ పగులఁ గొట్టు. ౧

మఱియు నోసి కూతుఁరా!

తే. గీ. వ్యవధిలే కేడ్పునవ్వులు ♦ వరుసఁ బొలయ
మొలక పలు మొగ్గ లొకకొన్ని ♦ ముద్దుగులుక
వచ్చియును రాని తొక్కుడుల్ ♦ ప్రమద మొసఁగ
నమరు చిననాఁటి నీముఖ ♦ కమల మెంతు. ౨

ఇతరులు: - [కన్నీళ్ళతో] హా! ప్రియసఖి! సుప్రసన్నముఖ చంద్రసుందరి! ఎందుఁబోతివే? ఆ క్రూరదైవము దిక్కుమాలినదాన వైన నీశరీరమున కేమి యసిఘాతముఁ దెచ్చిపెట్టినాఁడో గదే! హా! మహాభాగ! మాధవ! నీవలనఁ బ్రాణిలోకమునకు గలిగినయుత్సవ మస్తమించుట కుదయించి వంత నీపైనను బట్టకపోయెనే!

కామం: - (సవిశేషఖేదముతో) హా! బిడ్డలారా!

క. నవరాగరసము సుభగము
నవుమీబిగి కవుఁగిలింత ♦ యలవిధినియతిక్
లవలీలవంగముల పెనఁ
కువ మడిగాలికిన్నిబోలెఁ ♦ గూర్పెడలి చెడెక్. ౩

లవం: - (ఆరాటముతో) హా! క్రూరహృదయమా! వజ్రముతోఁ జేయఁబడితివి కాఁబోలును. నీయాస లుడిగినను వ్రక్కలుగాకున్నావు. (అని రొమ్ము మోదుకొని మూర్ఛిల్లుచున్నది.)

మద: - చెలీ? లవంగికా! కొంచెము సే పూఱడిల్లియుండవే!

లవం: - చెలీ! మదయంతికా! ఏమిచేయుదునే? వజ్రలేపముపెట్టి యతికినట్లు ప్రాణము నన్నువదలి పోకున్నదే!

కామం: - వత్సా! మాలతి! పుట్టినదిమొదలు నీకు లవంగికమీఁదఁ బంచప్రాణములుగదా! అది నీకొఱకుఁ బ్రాణములు విడుచుచున్నదే! ఏల జాలినొందవే అమ్మా?

తే. గీ. దీపశిఖ స్నేహపూర్ణవ ♦ ర్తికను బోలె
నుజ్వలాలోక వైన నీ ♦ వొకట దీని
నుజ్జగింపంగ రాజిల్ల ♦ కున్నదిపుడు
మొగము మసిబాఱినట్టులు ♦ పొలుపఱంగ. ౪

హా! కల్యాణీ! నీవు కామందకి నెట్లు వదలిపెట్టుచున్నావే? ఓ దయావిహీనురాలా! నీవు వెచ్చగా నాయొడిలోనే కాఁడే పెరిఁగి పెద్దదానవైతివి?

ఉ. కొంచక నిన్నుఁ బాల్విడుపు ♦ గోలెను దంతపుబొమ్మఁ బోలె నా
డించితిఁ; బెంచి పెద్దగ ఘ ♦ టించితి బుద్ధులు నేర్పి; పెండ్లి గా
వించితి మంచియోగ్యుఁడగు ♦ పెండ్లికొమారునిఁజూచి తెచ్చి; యి
వ్వెంచఁగ నీకుఁ బ్రేముడిని ♦ నెక్కుడుగానఁటె యమ్మకంటెఁ జేక్. ౫

(విలవిలలాడుచు) హా! చంద్రముఖి! యిప్పుడు నిరాశురాలనైతిని గదే!

ఉత్సాహ.

మొలకనవ్వు నిర్నిమిత్త ♦ ముగుచు ముద్దుమొగమునం
దొలఁక, నుదురసికయు గార ♦ ధూప ధూపితములు గాఁ
గులికి ముడిని నీడుచున్న ♦ గుడుచుకొడుకుఁ జూడఁగాఁ
గలుగు భాగ్య మొదవదయ్యె ♦ నాయభాగ్య మేమనన్. ౧

లవం: - అమ్మా! భగవతి! అనుగ్రహింపుము. ఇంకఁ బ్రాణములను నిలుపఁజాలను. ఈ గిరి శిఖరమునుండి క్రిందఁబడి చచ్చి సుఖపడియెదను. ముందు జన్మమునందయినను నేను బ్రియసఖిని జూడఁగలుగులాగున నాకు దేవి యాశీర్వచన మిచ్చుఁగాక! (అని గిరి శిఖరమునుండి పడఁబోవుచున్నది.)

కామం: - ఓసీ! లవంగికా! బిడ్డనుబాసి కామందకిమాత్రమిఁక మీఁద బ్రదుకఁగలదఁటే? ఈ వియోగదుఃఖము మన యిరువురకును సమానమే. మఱియు,

తే. గీ. కర్మలకు భిన్నఫలములు ♦ గలుగుకతనఁ
గలుగుఁ గలుగక పోవు సం ♦ గమము మనకు;
నైనఁ బ్రాణపరిత్యాగ ♦ మందు మాత్ర
మలఘు సంతాప శాంతియన్ ♦ ఫలము గలదు. ౨

లవం: - భగవతి సెలవిచ్చినట్లే. (అని లేచుచున్నది.)

కామం: - (దయతోఁ జూచి) వత్సా! మదయంతికా!

మద: - అమ్మా! యేమి సెలవు? ముందు నడువుమనెదవా? అందుకు సిద్ధముగానేయున్నాను.

లవం: - చెలీ! నాబుద్ధివిని యీ యాత్మనాశ ప్రయత్నమును గట్టిపెట్టుము, నన్ను మఱచిపోకుము.

మద: - (కోపమువచ్చినదానివలె) పోవే! నేను నీవు చెప్పినట్లు వినుదాననుగాను!

కామం: - అయ్యో! యీబిడ్డ దారుణము తలపెట్టినది.

మద: - (తనలో) నాథా! మకరందా! నీకు నమస్కారము.

లవం. - దేవీ! యిదియే మధుమతీ ప్రవాహముచేఁ బవిత్రపాదమైన పర్వతవిటంకము.

కామం: - ఇంక వాలస్యమెందుకు? (అందఱును బడఁబోవుచున్నారు.)

[తెరలో]

ఆశ్చర్యము!

తే. గీ. అంతలో మెఱుపంతలో నంధకార
మగుచు మిఱుమిట్లుగొని కన్ను లట్టెమూగిడి
వెఱపుగొలిపెడు;
కామం: - (చూచి హర్ష విస్మయములతో) ఏమి నా బిడ్డవీఁడె!
మక: - (ప్రవేశించి) అగుడు నిదియెల్ల నలసిద్ధు రాలిమహిమ.

[తెరలో]

ఏమి జనసమ్మర్దము! అతిదారుణముగా నున్నది!

తే. గీ. మాలతి యవస్థఁదెలిసి సం సారమందు
జీవితమునందును విరక్తిఁ జెంది భూరి
వసువు కృతనిశ్చయుండయి వహ్నిసార, సు
వర్ణబిందుఁ జేరెనిఁకేటి బ్రతుకు మాకు.

మద: - లవం: - ఇప్పుడే మాలతీమాధవులఁ జూడఁగలుగుదుమన్న సంతోషమును ఇప్పుడే భూరివసువును గుఱించి దుఃఖముగా?

కామం:- మక:- అన్నా! అదృష్టమును కష్టమును! వింతగా నున్నది!

తే. గీ. అంపపుంగోఁత, మంచిగం ♦ దంపుఁబూఁత
యేమియిది యేకకాలమం ♦ దే ఘటిల్లె!
మబ్బుగనఁబడ దిదియేమి ♦ మాయొఁకొదియు
నగ్నికణములు నమృతంబు ♦ నవిరళమ్ముగ. ౧౦

తే. గీ. విసము సంజీవనిఁ గలయఁ ♦ జొసికినట్లు
చీఁకటిని వెల్గు నేకంబు ♦ సేసినట్లు
కులిశ శశికరముల జత ♦ గూర్చినట్టు
లయ్యెఁబో! యిష్టమనభాగ్య ♦ మరసిచూడ. ౧౧

[తెరలో] హా! తండ్రీ! ఊడుగుము. నీ ముఖపద్మమును జూడవలెనని మనసు పడుచున్నాను. దయఁజూచి నన్నాదరింపుము. ఆహా! నానిమిత్త మాచక్రవాళభూచక్రమునకెల్ల మంగళైక నిర్మలప్రదీపమగు నీ దివ్యదేహమును బరిత్యజించుచున్నావు! నే నెంత నిర్దయురాలనో కాని మిమ్మ్రునందఱను విడిచి సిగ్గునొందకున్నాను?

కామం:-హా! బిడ్డా! మాలతి!

తే. గీ. చచ్చి బ్రతికినయట్లుగా ♦ వచ్చినీవు
కంటఁబడితివో లేదో యీ ♦ వెంటనిపుడె
చంద్రకళ మ్రింగ రాహువు ♦ చందమునను
సిద్ధమైయున్నది మఱొక్క ♦ చెడుగు నీకు. ౧౨

మద:-లవం:-హా! ప్రియసఖీ!

[అప్పుడు మూర్ఛనొందిన మాలతినిదీసికొని మాధవుఁడు ప్రవేశించుచున్నాఁడు.]

మాధ:-ఎంతకష్ట మెంతకష్టము!

తే. గీ. వెలఁదుక ప్రవాస మెట్లొకో ◆ వెళ్ళఁబుచ్చి
వెండి సంశయించెదు నొందు ◆ విధముగానె;
పండియుండఁగఁ బ్రాణుల ◆ భాగ్యఫలము
వెసఁ గుదువకుండ నెవఁడు త ◆ ప్పింపఁగలఁడు? ౧౩

మక:-చెలికాఁడా! మఱి యా యోగిని యెక్కడ నున్నది?

మాధ:-

ఆ. వె. ఇరువురమును గలిసి ◆ యే వేగమొప్ప శ్రీ
పర్వతంబునుండి ◆ వచ్చినార;
మింతలోన నడవి ◆ నెవ్వరో మొఱవెట్ట
వినియె మాయుమగుమఁ ◆ జనియె సఖుఁడ ౧౪

కామం:-మక:-ఓ మహాత్మురాలా! మరల మమ్ముఁ గాపాడుము. మాకుఁ బొడసూప కున్నా వేమి?

మద:-లవం:-చెలీ! మాలతీ! ఇదిగో నీ చెలికత్తెలము మేము [వడఁకు నొందుచు] అమ్మా! భగవతీ! రక్షింపుము! రక్షింపుము! దీని హృదయ మిప్పటికిని ఊపిరిపుచ్చక నిశ్చలముగా నున్నది! హా! భూరివసూ! హా! ప్రియసఖీ! మీరిరువురు నొకరినిమిత్త మొకరు ప్రాణములు విడుచుచున్నారు!

కామం:-హా! బిడ్డా! మాలతీ!

మాధ:-హా! ప్రియురాలా! మాలతీ!

మక:-హా! ప్రియసఖీ! [అందఱు మూర్ఛిల్లి మరలఁ దెలివి నొందుచున్నారు.]

కామం:-ఏమిది? యింతలోనే పట్టపగలు మబ్బుపట్టి మీఁద నీటిచినుకులు పడుచున్నవి! ప్రాణమెంతహాయిగా నున్నది!

మాధ:-[ఊర్పుపుచ్చి] చూడుఁడు! చూడుఁడు! మాలతికిఁ దెలివి వచ్చినది! ఈమె కిప్పుడు,

మ. నెగయుం జన్నులు తొమ్మునన్ నిబిడమై ♦ నిట్టూర్పు బిట్టాడఁగా,
సొగసుం గన్నులు తొంటి క్రొన్నిగనిగల్ ♦ సూపించి దీపించెడున్,
మొగముం జక్కఁ గళంకదేఱెడును స ♦ మ్మోహంబు వాయంగ లేఁ
బగటం గ్రొంజిగిఁ దాల్చి పొల్చి కనదా ♦ పద్మంబు, చందంబునన్. ౧౫

[తెరలో]

తే. గీ. నందనసమేతుఁడై చర ♦ ణములఁ బ్రాలు
నుర్వీపతిఁ గయికొనక గ్ని ♦ నుఱుక నున్న
భూరివసు వట్టి నామాట ♦ గారవించి
మరలుచున్నాఁడు హర్షవి ♦ స్మయములడర. ౧౬

మాధ:-మక:-దేవీ! యదృష్టము వర్ధిల్లుచున్నది!

తే. గీ. అలరు నేయమ్మ వాగమృ ♦ తాంబుధార
లంబుదము వారిధారల ♦ నతిశయించి,
చేరవచ్చెడు మనల నా ♦ వృద్ధురాలు
వడిగఁ దొలఁగఁద్రోచికొనుచు ♦ వారిదముల. ౧౭

కామం:-ప్రియముగదా మనకు?

మాల:-అదృష్టవశమున నిప్పటికిఁ దప్పిరిల్లినాను!

కామం:-[సంతోషబాష్పములతో] పుత్త్రి! రమ్ము! రమ్ము!

మాల:-హా! భగవతియా? [అడుగులఁ బడుచున్నది.]

కామం:-[లేవనెత్తి కౌఁగిలించి శిరస్సు మూర్కొని.]

ఆ. వె. బ్రదుకవమ్మ నీవు ♦ బ్రదికించవమ్మ నీ
ప్రాణసముని మఱియుఁ ♦ బ్రాణసఖుల;

హిమ సుశీతలాంగ ♦ కములఁ గౌఁగిటఁజేర్చి
సేద దేర్పవమ్మ ♦ చెలిని, నన్ను. ౧౭

మాధః-వయస్యా! మకరందా! మాధవున కిప్పుడీ జీవలోకముపా దేయమైనది.

మక:-[సహర్షముగా] ఇది యిట్టిదే.

మద్య:-లవం:-ప్రియసఖీ! నిన్నుఁ తిరిగిచూడ మఱకొంటిమి గదే? మమ్ముఁ గౌఁగిలించి యాదరింపవే!

మాల:-హా! ప్రియసఖులారా! [అని యిరువురను గౌఁగిలించుకొనుచున్నది.]

కామం:-వత్సలారా! యేమిటిది?

మాధ:-మక:-దేవీ!

పంచ. కపాలకుండ లాగ్రహంబు ♦ గల్గఁ జేసినట్టి యీ
యపారపు న్విపత్తునుండి ♦ యీమహాత్మురాలు మే
మపాయ మొందకుండఁగా ను ♦ పాయమెంప్ప సత్కృపా
ప్రపూర్ణబుద్ధిపూని మమ్ముఁ ♦ బట్టి యుద్ధరించెగా. ౧౮

కామం:-అఘోరఘంటునిఁ జంపుటచేతనే గాయింతపుట్టినది?

లవం:-మద:-ఓహో! యేమి యాశ్చర్యము! దైవయోగముతో నంత సెంత దారుణమై చివర కెంతరమణీయమైనదో!

సౌదా.-[ప్రవేశించి] భగవతీ! ఇదిగో నీపూర్వ శిష్యురాలు మ్రొక్కుచున్నది.

కామం:-ఓహో! సౌదామినీ! కళ్యాణము!

మాధ:-మక:-ప్రథమ శిష్యురాలైన యీ సౌదామినియెడ భగవతి కెంత పక్షపాతమో! అందుచేతనే యీమె యింతటి మహాకార్యము చేయుట తటసించినది.

* కామం:-

సుగంధి. రావెయమ్మ! రావెతల్లి ♦ రావె మ్రొక్కులేటికే
రావె నన్నుఁ గౌఁగిలించి ♦ రంజిలంగఁ జేయవే
యీవు నేనుఁజూచుకొంట ♦ యెన్నినాళ్ళకబ్బెనే
జీవమిచ్చి మంత్రికిం బ్ర ♦ సిద్ధపుణ్యవైతివే. ౨౦

మఱియు,

మ. అలనాఁడైన ప్రియమాణబీజము భ ♦ ద్వ్యాపార పారీణతన్
ఫలియించెం గదు; ముచ్చటయ్యెడును నీ ♦ ప్రజ్ఞల్ గనుంగొన్న; లో
కులకు న్నీయతిబోధ సత్త్వమహిమల్ ♦ కొండంతలై యీగతిన్
దెలియంగాఁ బడియెన్ గుమారి! జగతిన్ ♦ నీవేసుమీ వంద్యవున్.

మద: - లవం: - ఆ మహానుభావురాలు సౌదామిని యీమెయేనా?

మాల: - ఈమెయే. ఇన్నిమె భగవతి కామందకి యాదరించినట్లే యాదరించి కపాలకుండల నదలించి నన్ను విడిపించితెచ్చి తన యింటిలోఁ బెట్టుకొని యోదార్చినది. ఇంతేకాక నే నానవాలిచ్చిన పొగడ పూదండను జేతఁబట్టుకొని యిందులకు వచ్చి మిమ్ము నందఱ నుద్ధరించినది.

మద: - లవం: - మాచిన్న భగవతికి మామీఁదఁ బూర్ణానుగ్రహ మున్నది.

మాధ: - మక: - ఆహా!

* ఉత్సాహ. రమ్మ! రమ్మ! భూరివసువు ♦ ప్రాణమిచ్చి పుణ్యభా
రమ్మ! మూట గట్టుకొన్న ♦ ప్రణయభావసేవధీ!
అమ్మ! నిన్నుఁ గంట నేటి ♦ కబ్బె; నేఁజెలంగ మో
దమ్మనం గవుంగిలింపు ♦ తక్కుమేలమ్రొక్కఁగన్.

మూలము నెక్కువగా ననుసరించిన పాఠము.

క. చింతింపం బడకుండం, జింతామణిరైన మేలు ♦ సేకూర్పదు దా
వింతగద యింతమేలు న, చింతితముగ మనకు నీమె ♦ సేయుటచూడఁగ!

సౌదా:- (తనలో) అయ్యో! వీరి యత్యంత సౌజన్యముఁ జూచి నాకు బిడియమగుచున్నది. (ప్రకాశముగా) దేవీ! ఇదిగో నందనుఁ డపరిమితానందముతో రాజుగారిని ప్రార్థింపగాఁ పద్మావతీశ్వరుఁడు భూరివసువు సమక్షమందు చిరంజీవియగు మాధవునిపేర లిఖించిపంపిన యుత్తరము. (అని యుత్తరమిచ్చుచున్నది.)

కామం:-[పుచ్చుకొని చదువుచున్నది]"స్వస్త్యస్తు"!

చ. "ఘనగుణసంపదం బ్రథమ ♦ గణ్యుఁగులీను, విరస్త దుస్తమున్
ఘను నిను నల్లునిం బడయఁ ♦ గంటిని; గంటి ముదంబు; గావునం
దనరఁగఁ బూర్వరాగ ఘటి ♦ తన్ మదయంతిని సైత మిప్డు ని
న్నెగసినయిష్టమిత్రునకు ♦ నిత్తుము వెండియు నీకుఁ బ్రీతిగన్." ౨౩

[మాధవు నుద్దేశించి సహర్షముగా] వత్సా! వినుము.

మాధ:-విన్నాఁడను, సర్వవిధములఁ గృతార్థుడనైనాఁడను.

మాల:-అదృష్టవశమున హృదయమును బాధించుచున్న యీ శంకాశల్యముగూడ నిప్పుడు లాగివేయఁబడినది.

లవం:-ఇప్పుడు మాధవునికోరికలు సంపూర్ణముగా నీడేరినవి.

మక:-[ముందువైపుచూచి] ఓహో! అవలోకితా బుద్ధరక్షితలలాగున్నారు. కలహంసుఁడుగూడఁ గనఁబడుచున్నాఁడు. వీరు దూరమునుండియే మనమందఱ మిందుండుటఁ జూచి సంతోషముతో నెట్లు గంతులు వేయుచు వచ్చుచున్నారో!

[తరువాత అవలోకితా బుద్ధరక్షితలును గలహంసుఁడును
ప్రవేశించుచున్నారు.]

[అందఱు వేఱువేఱుగా నృత్యముచేసి సమీపించి ప్రణమిల్లి కామందకి నుద్దేశించి] జయభగవతి! కార్యనిధానే! [మాధవు నుద్దేశించి] జయ మకరందనందన! మాధవపూర్ణచంద్ర! భాగ్యశాలివై వర్ధిల్లుచున్నావు! [అందఱును జిఱునగవుతోఁ జూచుచున్నారు.]

లవం:-ఈమహోత్సవ సమయమందు సంతోషముచే గంతులు వేయనివా రెవరు?

కామం:-నిజమే. ఈవిధము - మహాద్భుతమై విచిత్రమై రమణీయమై యుజ్జ్వలమైన ప్రకరణ మెందైనను గలదా?

సౌదా:-ఇందులో నెక్కువ రమణీయమిది. మంత్రి భూరివసుదేవరాతులకుఁ దామిరువురు వియ్యమందవలెనని చిరకాలమునుండి యున్న కోరిక సంపూర్ణముగా నెరవేరుట.

మాల:-[తనలో] ఇది యెట్లు?

మక:-మాధ:-[కౌతుకముతో] దేవీ! జరిగినది యొకటియు దేవి సెలవిచ్చినది యొకటియును.

లవం:-[జనాంతికముగా] ఇప్పుడేమి సదుత్తరము చెప్పఁదగినది?

కామం:-(తనలోఁ బెడమొగముగా] ఇప్పుడు మదయంతికతోడి సంబంధము స్థిరపడినందున నందనునకుఁ గోపము వచ్చునేమోయను శంక మనకు వదలిపోయినదిగదా? [ప్రకాశముగా] వత్సలారా! జరగిన దొకటియు నీబిడ చెప్పిన దొకటియుఁగాదు. ఏమన వారిరువురును జిన్నప్పుడు విద్యార్థి యవస్థలో నీసౌదామిని యెదుటనే "మనమపత్యము వియ్యమందవలయు"నని ప్రతిజ్ఞ చేసికొనిరి. ఇంక రాజాయొక్కయుఁ రాజపురుషుని యొక్కయుఁ గోపమీవిధముగాఁ బరిహరింపఁబడ్డదిగదా?

మాల:-ఓహో! ఇదియంతయు నాకారగోపనమా?

C14211H.7
N.46

మాధ:- మక:- ఓహో! ముందొడఁబాటును వెనుకఁ దడఁబాటును! ఎట్లైననేమి మహాత్ములు కృతార్థులైనారు. ప్రత్యయవంతు లిప్పుడును కళ్యాణవంతులు.

కామం:- వత్సా!

మానిని కోరిక దీఱ ఘటిల్లినదివేళ ♦ కుంజరజీవుల పెండ్లియొగిన్
పారలౌపుణ్యము మఱి నాజత ♦ సంబున శిష్యుల క్లేశములన్
నేరుపుమై మదయంతిక యిప్పుడు ♦ నీసఖుతో డను గూర్పబడెన్
భూరిముదంబున నందఁగఁగల్గిరి ♦ భూరమణుండ

ఇంకను గోరఁదగినది కోరవచ్చును.

మాధ:- [సంతోషముతో] నాకింత.
అయినను భరతవాక్య మిట్లుండుఁగాక!

మంగళమహా

మంగళముగావలెస ♦ మస్తభువనంబులకు ♦ మా
పంగులయిమ్ము కకలి ♦ సంగులయిసందభి ♦ పంగులయి
ల్భంగరహితంపుఁ బ్రతి ♦ భంగరముధర్మ పరి ♦ పాలనము సేయవలె రాజుల్!
పొంగఁ బ్రజలుల్లమునఁ ♦ బుష్కలసువృష్టికల ♦ వుల్ దఱిమియీవలె
సుఖంబుల్.

మ. మగనిం గ్రొత్తగ జేర్పనెంచిమగువల్ ♦ మానొప్పఁగా సేసి యా
సాగనుం జిన్నెలుపన్నె లడ్గుడుగన్ ♦ సాంపెక్కఁగా దిద్దు ప్రా
భగతింబూని పునః పరిష్కృతము నా ♦ ట్యంపుం బ్రబంధంబు దీ
వింగడున్ మచ్చికనాదరింప బుధులన్ ♦ జేయొగ్గి ప్రార్థించెదన్.

గద్యము. ఇది శ్రీజనమంచి వంశపావన బ్రహ్మావధాని తనూభవవిబుధ విధేయ వేంకటరామ నామధేయాంధ్రీకృతంబైన మాలతీమాధవంబను మహారణ్యాప్రకరణంబునందు సర్వంబును దశమాంకము — సంపూర్ణము.

శ్రీపరమేశ్వరార్పణమస్తు.

Printed at Lodhra Press, Madras, Q. H. M. S. 158 and Published by J. Ramakrishna, Madras. T. P. No. E-146—250 copies 6/46.

కైలాసవాసి

జనమంచి వేంకటరామయ్యగారి

గ్రంథములు

శ్రీ వేంకటరామయ్యగారు తెలుగులో కవి, పండితుడు, కావడమే కాక ఆంగ్లములో మంచి కావ్యపరిచయము, వారి సంస్కృతికిగాను పెద్ద సంపత్తి.

వారి కావ్యరచన, సరళము, ధారాళము, ప్రసన్నము; సౌమ్య సుందరమైన భావములతో అలరారుత[illegible]ంటుంది.

తరుమాలలో అది స్వతంత్రరచనయేమో అనిపించే సామగ్రి, వీరియొద్ద [illegible]ట్టిది, తరుచుగా దొరకదు.

...............భారతి.

నవకుసుమాంజలి

[ఖండకావ్యము లు] మద్రాసు విశ్వకళాపరిషత్తువారి విద్వాన్ పరీక్ష 1938 పాఠ్యగ్రంథము 1 0

ఆంధ్రీకరణములు

భవభూతి — మాలతీ మాధవము	2	8	0

(మద్రాసు విశ్వకళాపరిషత్తువారి బి యే. II 1946 పరీక్ష పాఠ్యగ్రంథము)

భవభూతి — ఉత్తరరామచరితము	——		
రాజశేఖరుని — విద్ధసాలభంజిక	1	0	0
కాళిదాసు — మేఘసందేశము	——		

జనమంచి రామకృష్ణ
1-డి, లలితాపురం వీధి
రాయపేట. మద్రాసు.

LODHRA
PRESS
MADRAS

15140